

visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

సంపుటి 18 | సంచిక 262

ఆదివారం | 13 జూలై 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం శుక్ల పక్షం బహుళ తదియ రా.1.02 వరకు, శ్రవణం ఉ.7.48 వరకు వర్జ్యం ఉ.11.47 నుంచి 1.22
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.49 నుంచి 5.41 వరకు

## మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్

# వేగంగా అడుగులు

**గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి**

- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పనపై దృష్టి
- తయారీ రంగానికి పెద్ద పీట
- ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్స్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో ముందంజ
- రోజ్‌గార్ మేళ 16వ ఎడిషన్‌లో ప్రధాని మోడీ






6లో

*ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు. రోజ్గార్ మేళ 16వ ఎడిషన్లో మాట్లాడిన ప్రధాని మోదీ, భారతదేశానికి ఉన్న గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటని అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో ఉపాధి పెంచడానికి చర్యలు చేపడుతోందని వెల్లడించారు. భారత ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం ఇటీవలే 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం' (పీఎల్ఐ) ను ఆమోదించింది. ఈ పథకం కింద, ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగాన్ని పొందినవారికి ప్రభుత్వం మొదటి నెల రూ.15,000 అందిస్తుంది.*

## న్యాయవాద వృత్తి సవాళ్లతో

# కూడుకున్నది

- న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలి
- కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలి
- ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోంది
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్పాల్




2లో

## ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్



- ఈ ఏడాది చివరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు
- నీతీశ్ సర్కార్ శుభవార్త
- 100 యూనిట్ల వరకు ఉచితం

వివరాలు-6లో

## ఆపరేషన్ బామ్‌తో పాకిస్తాన్‌కి దడ



6లో

- పోరాటం ప్రారంభించిన బలూచ్ వీరులు
- పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐపై ఏక కాలం దాడులు
- బలూచిస్తాన్ స్వాతంత్ర్య కోసం పోరాటం

## భూమికి తిరిగొచ్చాక శుభాంశు శుక్లాకు క్వారంటైన్

*యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములు భూమికి తిరిగి రానున్నారు. జులై 15న ఐఎస్ఎస్‌ను వీడి కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ అయిన వెంటనే వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.*



6లో

## రష్యాకు 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియవే

**సరఫరా అవుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపణలు**

ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యాకు ఉత్తరకొరియా మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమతో జరుగుతున్న యుద్ధంలో వాడే 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది.



6లో

## రవాణా శాఖలో

# పెను మార్పులు

- త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు
- ఈ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం
- ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి రూ.8 కోట్ల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటు
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

*తెలంగాణలో ఎక్కడైనా పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.*



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సాగునీటి ప్రాజెక్టులకు భూసేకరణన

# వేగవంతం చెయ్యండి



3లో

- పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చెయ్యండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

## ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలకు సీపీఐ జై




- ప్రధాని మోడీ కూడా రిటైర్మెంట్ తీసుకుంటే దేశానికి మేలు
- సిపిఐ రామకృష్ణ వ్యాఖ్యలు

## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను వివరించాలి
- 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలను కలిసి వివరించాలి
- కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలి
- ఆందోల్ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



3లో

## అంతా ఇంతే!




అయితే తెలంగాణ కష్టాలు తీరినట్టేనా...

## బీసీల వందేళ్ల కల నెరవేర్చింది

# రాహుల్, ఖర్గేలే

- బీసీ రిజర్వేషన్లు గొప్ప కార్యక్రమం
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్‌కు హాట్సాఫ్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ధన్యవాదాలు
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
- కార్యక్రమంలో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి



2లో

*బీసీ రిజర్వేషన్ల అమలుతో వందేళ్ళ కల నెరవేరినట్లు అయిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 100 ఏళ్ల బీసీ ల ఆకాంక్ష ను రాహుల్ గాంధీ,ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించింది.*

## కుల సర్వే బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్లు




7లో

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు
- కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

## యునెస్కో జాబితాలో మరాఠా మిలిటరీ ల్యాండ్ స్కేప్స్



6లో

**ప్రతి భారతీయుడు హర్షం వ్యక్తం చేస్తారన్న మోడీ**

మరాఠా పాలకులు నిర్మించిన 12 కోటలను 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్' పేరుతో యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ గుర్తింపు పట్ల ప్రతి భారతీయుడు హర్షం వ్యక్తం చేస్తారన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.



# బీసీల వందేళ్ల కల నెరవేర్చింది రాహుల్, ఖర్గేలే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీసీ రిజర్వేషన్ల అమలుతో వందేళ్ళ కల నెరవేరినట్లు అయిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 100 ఏళ్ల బీసీ ల ఆకాంక్ష ను రాహుల్ గాంధీ,ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నెరవేర్చింది ఆనాడు దళితులు,వెనుకబడిన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లు కల్పించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చింది..కులగణన చేస్తామని రాహుల్ గాంధీ తన భారత్ జోడో యాత్రలో స్పష్టం చేశారు.. రాహుల్ గాంధీ మాట మాకు శిలాశాసనం..నాయకుడు మాట ఇస్తే దాన్ని నేరవేర్చాల్సిన బాధ్యత నాది, మా పీసీసీ అధ్యక్షుడిది ..కులగణన పైన ఎన్నో అవాంతరాలు వచ్చినా వాటిని అధిగమించాం.. యేడాదిలో పూర్తి పారదర్శకంగా ,పక్కా గా కులగణన పూర్తి చేశాం.. ఫిబ్రవరి 4 ని సామాజిక న్యాయ దినోత్సవం గా ప్రకటించుకున్నాం.. అసెంబ్లీ తో పాటు అన్ని వర్గాలతో కులగణన పైన చర్చించాం.. అందరి అభిప్రా యాలను తీసుకున్నాం.. రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే తెలంగాణ మోడల్ లో కులగణన చేయాలని దేశమంతా చెబుతున్నారు.. కులగణన కు మేం వ్యతిరేకమని బీజేపీ గతంలో సుప్రీంకోర్టు లో అఫిడవిట్ దాఖలు చేసింది.. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్ లో చేర్చాలని జంతర్ మంతర్ లో నిర్వహించిన ధర్నాకు 16 పార్టీలు మద్దతు ఇచ్చాయి.. మనం తీసుకువచ్చిన ఒత్తిడికి లొంగే కేంద్రం 2026లో జరిగే జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించింది.తెలంగాణ నిర్ణయం దేశాన్ని ప్రభావితం చేసింది..బీసీ రిజర్వేషన్లపై మాకు చిత్తశుద్ధి లేదని కొందరు విమర్శిస్తున్నారు.చిత్తశుద్ధి లేనిది బీజేపీకి .. బీసీ రిజర్వేషన్లను 9 వ షెడ్యూ ల్ చేరి చట్టబద్ధత కల్పించాల్సింది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు లక్ష్మణ్, ఆర్ క్రిష్ణయ్య దిన్నీ సాధించాలి.మోదీ స్థానంలో రాహుల్ గాంధీ ఉంటే 48 గంటల్లో నేను రిజర్వేషన్లను సాధించుకు వచ్చే వాడిని.. ప్రధాని మోదీని తెలంగాణకు చెందిన బీజేపీ మంత్రులు ప్రశ్నించాలి.. బీజేపీ నాయకులు వాళ్ల నిబద్ధతను చూపించాలి.

# డ్రగ్స్ సంస్కృతిని ఉక్కు పాదంతో అణిచివేయాలి

● రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ● వికారాబాద్‌లో ఎక్సైజ్ పిఎస్‌ను ప్రారంభించిన మంత్రి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 12): డ్రగ్స్ సంస్కృతిని సహించకుండా ఉక్కు పాదంతో అణిచివేయాలనిరాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయితో పాటు ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్న వారిని గుర్తించి కేసుల నమోదుతో కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. మాదక ద్రవ్యాలు ఎక్కడి నుండి సరఫరా అవుతుందనే విషయాన్ని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి ఉమ్మడిగా కార్యాచరణ బద్ధంగా నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. అవసరం అనుకుంటే ఇతర రాష్ట్రాల సహకారం కూడా తీసుకోవాలని మంత్రి సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా నిధులను కేటాయించి చెరువు కట్టల మీద, గుట్టల పైన, కాలువల పక్కన ఈత, తాటి, ఖజురా వంటి చెట్లను పెంచేందుకు ప్రోత్సహించాలని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామంలో మీసం 5 ఎకరాల్లో చెట్లను నాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబాదుకు అతి సమీపంలో ఉన్న ఈ ప్రాంతం నుండి నీరా, కల్లును ఎగుమతి చేసే విధంగా ఎదగాలని మంత్రి తెలిపారు. కల్లు సేవించి మరణించిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు మూలంగా కూలి నాలి చేసుకుని పొట్ట నింపుకుంటున్న పేదలు బలి కాకూడదని మంత్రి తెలిపారు. కల్తీ కల్లు విక్రయానికి పాల్పడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి తెలిపారు. శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... గౌడ్ అన్నల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ భూముల్లో ఈత, తాటి వనాలను పెంచేందుకు ప్రభుత్వం యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు హాని కలిగించే సంఘటనపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహించకుండా ఉండేదుగాను ఎక్సైజ్ శాఖకు అది నూతన పోతున్న భవనాలను నిర్మించుకోవడం శుభ సూచికమని ఆయన అన్నారు. కల్తీ కల్లు, మాదకద్రవ్యాల నివారణకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... సమాజ నాశనానికి డ్రగ్స్ ఎంతో కీడును కలిగిస్తున్నాయన్నారు. పల్లెల్లో కూడా డ్రగ్స్ వ్యాపిస్తున్నాయన్నాయని వాటిని అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా రిసార్ట్ లపై ప్రత్యేక దృష్టి సారించి డ్రగ్స్ నివారణకు అధికారుల కృషి చేయాలి అన్నారు.ముందుగా కార్యాలయ ఆవరణలో మంత్రి, సభాపతి, అధికారులతో కలిసి ఈత మొక్కలను నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ దశరథ్, సూపరింటెండెంట్ విజయ భాస్కర్, అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ శాఖ సర్కిల్, సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్నది

● న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలి ● కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలి ● ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోంది ● హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్పాల్




తెలంగాణ బ్యూరో ప్రతినిధిః న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాలి. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలం. మెంటార్షిప్ను ఒక బాధ్యతగా భావించాలి. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు.

**సుప్రీం కోర్ట్ సి.జె. జస్టిస్ గవాయ్‌కు ఘన స్వాగతం**

రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు నేడు సాయంత్రం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తో పాటు సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పగిడిగంటం శ్రీ నర్సింహా లకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డా. జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఏ.జి. సుదర్శన్ రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు.

# శ్రమ దోపిడీని నియంత్రించాలి

● సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ● రోజు, రోజుకూ పెరుగుతున్న నిరుద్యోగాన్ని నిర్మూలించాలి ● సంపదను సృష్టించి..ఖాళీ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలి ● ఏజెన్సీలు మధ్యవర్తులుగా అన్యాయంగా లాభాలు పొందుతున్నాయి ● ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి ● ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎంపీ ఆర్.కృష్ణయ్య ● మద్దతు తెలిపిన ఎంపీ ఈటెల రాజేందర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధిః ప్రభుత్వమే శ్రమ దోపిడీ చేయడం అత్యంత దుర్మార్గమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటెల రాజేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, బీసీ నేతలు జిల్లపల్లి అంజి, నందగోపాల్, సుధాకర్ తదితర నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ భారతదేశంలో 1990ల ఆర్థిక మాంద్యానికి స్పందనగా, ప్రభుత్వ ఖర్చులను తగ్గించడానికి ఔట్సోర్సింగ్ విధానం ప్రారంభమైంది అన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో తాత్కాలిక పద్ధతిలో తక్కువ ఖర్చుతో ఉద్యోగులను నియమించడం ప్రారంభమైంది. ఈ విధానం ద్వారా తెలంగాణలో వేలాది మంది యువతి యువకులు జీవనోపాధిని కొనసాగిస్తున్నారు. కానీ వారికి ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనం, పింఛన్, సెలవులు, వైద్య భద్రత వంటి ప్రాథమిక హక్కులు అందుబాటులో లేవు. అదనంగా, శ్రమ దోపిడి, అధికారుల వేదింపులు, తోటి అధికారులు చిన్న చూపు చూడటం, ఆత్మగౌరవం లేకపోవడం, సమయ పాలన లేకపోవడం వంటి సమస్యలు వీరు ప్రతి రోజు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ విధానం వల్ల కేవలం ఏజెన్సీలు మధ్యవర్తులుగా అన్యాయ లాభాలు పొందుతున్నాయన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 39(డి) ప్రకారం, సమాన పనికి సమాన వేతనం కల్పించాల్సి ఉంది. కానీ, అదే పనిని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగికి తక్కువ వేతనం, రెగ్యులర్ ఉద్యోగికి అధిక వేతనం అనేది చట్ట విరుద్ధం. ప్రభుత్వం నియమించిన ఉద్యోగులే శ్రమ దోపిడికి గురవడం మన దేశంలో రాజ్యాంగ బలహీనతను సూచిస్తుంది. రాష్ట్రంలో సంపద సృష్టించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి బాటలు వేయాలని ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. అలాగే 2017కొత్త జిల్లాల్లో తహసిల్దార్ ఆఫీసులు మున్సిపల్ ఆఫీస్ లు పోలీస్ స్టేషన్ లు గ్రామా పంచాయతిలు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ వీటికి అవసరమైన అదనపు పోస్టులు సృష్టించలేదు కొనసాగుతున్న ఉద్యోగులతోనే ఇందార్థులుగా ఇచ్చి కొనసాగిస్తునారు వెంటనే కావాల్సిన అదనపు పోస్టులను తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ బ్యూరో ప్రతినిధి మంజూరు చేసి బర్తీ చేయాలనీ ఆర్.కృష్ణయ్య ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి లేక రాశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజనల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 డీఎస్పీ ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలీస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి. ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కిందాలి. వాటిలో గ్రూప్-1 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్ట్ రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లేక్కించి ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికి అన్ని శాఖలలో అడ్ హక్ ప్రమోషన్ల పేరుమీద భర్తీ చేశారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు.ఒకే దఫా గ్రూప్ 1-2-3-4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతారు. అన్ని రకాల 6-7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు.

మిగతా 5-6 రకాల పోస్టులు మిగిలిపోతాయి. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది.

పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ ఎస్టీ/బీసీ/ మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృథా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కృష్ణయ్య సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో

# మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే



తెలంగాణ బ్యూరో ప్రతినిధిః రంగారెడ్డి జిల్లాలోని కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలల్లో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలల్లో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. రేషన్ షాప్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు.



# రవాణా శాఖలో పెను మార్పులు

● త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్ల ఏర్పాటు ● ఈ రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం ● ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి రూ.8 కోట్ల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ఏర్పాటు ● ఇకపై వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లు తప్పనిసరి ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధిః తెలంగాణలో ఎక్కడైనా పొరపాటుగా ప్రమాదాలు చేస్తే అవసరమైతే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసేలా భవిష్యత్తులో చర్యలు చేపట్టనున్నమని రాష్ట్ర రవాణా, బీసీ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వాహనాల వెనకవైపు రిఫ్లెక్టర్ రేడియం స్టిక్కర్లను తప్పనిసరిగా వేసుకునే విధంగా జీవో తీసుకురానున్నమని ,అలాగే డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. శనివారం మంత్రి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని దండంపల్లి వద్ద 8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నిర్లక్ష్యంగా వాహనం నడపడం, వాహనం ఫిట్నెస్ లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని తగ్గించేందుకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఉపయోగపడుతుందని అన్నారు .మనిషికి జబ్బు చేసినప్పుడు సీటీ స్కాన్ తీసిన విధంగానే ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లో సాంకేతిక పరికరాల సహాయంతో సుమారు 15 అంశాలలో వాహనం రోడ్డుపై తిరిగేందుకు పనికి వస్తుందా లేదా అన్నది నిర్ధారిస్తుందని తెలిపారు. రవాణా రంగంలో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటి 8 కోట్ల రూపాయల వ్యయంతో 17 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు రవాణా శాఖ ద్వారా స్క్రాపింగ్ పాలసీని తీసుకువచ్చామని, ఏటీసీ వల్ల ప్రతి వాహనం వాహన సారధి పరిధిలోకి వచ్చే విధంగా తెలంగాణను వాహన సారధిలో భాగస్వామ్యం చేశామని, ట్రాఫిక్ అవేర్నెస్ లో భాగంగా ట్రాఫిక్ అవేర్నెస్ క్యాంపుల నిర్వహణ, పాఠశాలల్లో విద్యార్థులకు క్లబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ టెస్ట్ లను ఆటోమేటిక్ గా నిర్వహించి ఆ టెస్ట్ లో పాస్ అయితేనే డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని, పాశ్చాత్య దేశాల మాదిరిగానే తెలంగాణలో సైతం ఎవరైనా నిబంధనలు అతిక్రమించితే జరిమానా విధించడమే కాకుండా, పొరపాటున వాహన ప్రమాదం చేసినట్లయితే అవసరమైతే వారి లైసెన్స్ రద్దు చేసేలా చర్యలు చేపట్టనున్నామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వలన 20 నెలల్లో 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని ,నల్గొండ జిల్లాకు 70 ఈ బస్సులు ఇవ్వగా, 10 బస్సులు నార్కెట్ పల్లికి,తక్కినవి ఇతర ప్రాంతాలకు తిప్పనున్నట్లు వెల్లడించారు. నార్కెట్ పల్లికి 80 కొత్త బస్సులు కావాలని, అలాగే నార్కెట్పల్లి కి నూతన డిపో ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని రవాణా శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ వాహనాల ఫిట్నెస్ సరిగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రమాదాల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం సంతోషమని, జిల్లా యంత్రాంగం తరఫున ఏటీసికి అవసరమైన సహకారం ఇస్తామని తెలిపారు. జిల్లా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీవాణి మాట్లాడుతూ మాన్యువల్ గా కాకుండా మిషన్ ద్వారా వాహనాలను పరీక్షించే అవకాశం ఏ టి సి ద్వారా ఉందని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, రవాణా శాఖ కమిషన్ చంద్రశేఖర్, విశ్రాంత ఆర్టీవో మోహన్ రెడ్డి ,ఆర్టిఓ మెంబర్లు రాజిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# చర్చకు రాకుండా సీఎంను దూషించడమా..?



**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి డిమాండ్ చేశారు. గాంధీభవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎం రేవంతడ్డిని ఎందుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# ప్రభుత్వ విద్యా విధానం అభినందనీయం

● ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రజా ప్రభుత్వ సంకల్పం భేష్ ● ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వేలాది కోట్లతో ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను గ్రామీణ విద్యార్థుల చదువులకు ఎంతో లాభం చేకూర్చుతుందని ఉపాధ్యాయులకు 22 వేల మందికి ప్రమోషన్లు సునాయాసంగా ఇవ్వడం 15 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం పిల్లల పౌష్టికాహారం కోసం వారి మెనూ చార్జీలను రెట్టింపు చేయడం ఇవన్నీ విద్యావ్యవస్థకు బంగారు బాటలు ప్రజా ప్రభుత్వం వేస్తుందని అన్నారు.శనివారం న హైదరాబాద్ నగరంలో మింట్ కాంపౌండ్ దగ్గర ఎస్టిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అతి తక్కువ ఆర్థిక భారం కలిగిన కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అందులో ముఖ్యంగా గత ప్రభుత్వం పీడకలగా మిగిల్చిన 317 జీవో బాధితులు వేలాదిమంది తీవ్రంగా బాధలు పడుతున్నారని, ఈ ప్రభుత్వం వారికి వెంటనే ఉపశమనం కలిగించి వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయాలని, రాష్ట్రంలో సుమారు 700 ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని దానికంటే ముందుగా బదిలీలను చేసి ప్రమోషన్లు నిర్వహించాలని కోరారు.రాష్ట్రంలో 24 జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేయుచున్న కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకులకు క్వాలిఫికేషన్ నిర్ధారణ చేసి, పోస్టులను కూడా మంజూరు చేస్తూ టైం స్కేలు ఇవ్వాలని కోరారు. కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు సెలవులను 27 వరకు పెంచాలని ఉద్యోగ నియామకాలలో వారికి వెయిటేజ్ కల్పించాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

● జహీరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో 90% సీట్లు గెలుపు

● ఎంపీ పార్లమెంట్ సెగ్మెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరవున పోటీ చేసిన అభ్యర్థులు 90% విజయం సాధించాలని టిపిసిసి అధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ బండి రమేష్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటిస్తున్న సందర్భంగా జుక్కల్ నియోజకవర్గంలో రివ్యూ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడమే ముఖ్య ఉద్దేశమని టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు.జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పర్యటిస్తున్న సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఈ దేశానికి కాంగ్రెస్ స్వతంత్రం తీసుకు వచ్చిందని ఈ దేశం అభివృద్ధిలో కాంగ్రెస్ కీలక భూమిక పోషించిందన్నారు. ప్రాజెక్టులు కట్టింది, పరిశ్రమలు పెట్టింది, గరీబీ హటావో, బ్యాంకుల జాతీయకరణ, రాజభరణాల రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. ఈ దేశం కోసం మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు బలిదానం చేశారన్నారు. తెలంగాణ ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కి దక్కుతున్నన్నారు. బలహీన వర్గాలు, హరిజన, గిరిజన, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, సిక్కులు లతోపాటు అగ్రకుల పేదలను సైతం ఆదుకుందన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన 42 శాతం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చిన పరిస్థితుల్లో కామారెడ్డి డిక్లరేషన్ చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ ప్రభుత్వం పంపించిందన్నారు. ఆ బిల్లు పాస్ అయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి ధర్నా చేసిన విషయం ప్రజలు మరిచిపోరన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి, జెడ్పి చైర్ పర్సన్ లు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, మేయర్ లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. గెలువు ఓటములు సహజమని తమ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండడంతో పాటు ఈ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, హజ్ కమిటీ చైర్మన్ హస్మతుల్లా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాదయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 18 నుంచి మహిళల ఖాతాలలో నగదు జమ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని మహిళా స్వయం సంఘాలకు రేవంత్ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. వారు తీసుకున్న అప్పుల కోసం చెల్లించిన వడ్డీలు జమ చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేసింది. దీంతో అప్పులు తీసుకున్న మహిళా సంఘాల ఖాతాల్లో ఈ వడ్డీ నగదు జమ చేయనున్నారు. తెలంగాణలోని డ్వాక్రా సంఘాలకు వడ్డీల్లేని రుణాలు, ఇప్పటి వరకు చెల్లించిన వడ్డీలు ప్రభుత్వం విడుదల చేసింది. దీని కోసం 344 కోట్ల రూపాయల సెర్ప్ నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. ఇందులో 300 కోట్లు గ్రామీణ మహిళ సంఘాలకు కోసం కేటాయిస్తారు. మిగిలిన 44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు ఇవ్వబోతున్నారు. జులై 18నుంచి ఆయా మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నారు. దీనికి సంబంధించిన చెక్లను ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రులు అందజేస్తారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్ని నియోజకవర్గాల ప్రజాప్రతినిధులకు ఆదేశాలు వెళ్లాయి. నియోజకవర్గాల్లో వడ్డీ జమ చేసే చెక్కులతోపాటు ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు సైతం పంపిణీ చేయనున్నారు. వడ్డీలేని రుణాలను బీఆర్ఎస్ ఆపేసిందని మహిళా స్వయంసహాయక సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. కేసీఆర్ పెట్టిన రూ. 3000 కోట్లకుపైగా బకాయిలను తాము విడుదల చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. అంతే కాకుండా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సకాలంలో వడ్డీలేని రుణాల చెల్లిస్తున్నట్టు పేర్కొన్నారు. దీని వల్ల మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్య వృద్ధి కనిపిస్తోందని తెలిపారు. తాము మాత్రం ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రుణాలు ఇచ్చేందుకు బడ్జెట్లో నిధులు కేటాయించినట్టు పేర్కొంటోంది. అంతేకాకుండా వారిని కోటీశ్వరులను చేసేందుకు కూడా ప్రణాళికలు రచిస్తున్నట్టు వెల్లడించారు. మహిళా సంఘాల పరిధి మరింత పెంచేందుకు కూడా చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 18 ఏళ్లు దాటిన వాళ్లు మాత్రమే ఈ సంఘాల్లో చేరేందుకు అవకాశం ఉండేది. దాన్ని 17 ఏళ్లకు తగ్గించారు.

# ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను వివరించాలి
- 18 నెలల్లో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలను కలిసి వివరించాలి
- కార్యకర్తలు సమన్వయంతో కలిసి పని చేయాలి
- ప్రతి మండలానికి కోఆర్డినేషన్ కమిటీలను ఏర్పాటు చేసుకొని పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకోవాలి
- ఆందోల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం
- విద్య వైద్య రంగాల అభివృద్ధికి నియోజకవర్గంలో పెద్దపీట
- ఆందోల్ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో ఆందోల్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలా కార్యాచరణను రూపొందించుకోవాలని ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ప్రజా ప్రభుత్వం అధికారుల వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను దశలవారికి అమలు చేస్తున్నమన్నారు. ఇందిరమ్మ ఇండ్లు గృహ జ్యోతి రైతు భరోసా భూభారతి రైతుల రుణమాఫీ రైతు భీమాలను అమలు చేయడంతో పాటు పెన్షన్లు కొత్త రేషన్ కార్డుల జారీ సన్నబియ్యం, ధాన్యం కొనుగోల్లు, సన్నాలకు 500 రూపాయల బోనస్ లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నమన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకి వివరించాలని సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలను కోరారు.

ఆందోల్ నియోజకవర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో విద్య వైద్య రంగాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఇప్పటికే ఆందోల్ నియోజకవర్గం హెల్త్ ఎడ్యుకేషన్ ల హబ్ గా తీర్చిదిద్దామన్నారు. నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు.

ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను గుర్తించి ఇంటింటికి వెళ్లి ప్రజా ప్రభుత్వం గత 18 నెలల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వివరించాలని మంత్రి కోరారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లల కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో మండలాలలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలా కృషి చేయాలని కోరారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామన్నారు అందులో భాగంగా రోడ్ల మరమ్మత్తులు , కొత్త రోడ్ల నిర్మాణం, పాఠశాల లలో, ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నమన్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్స్, సంక్షేమ హాస్టల్లో, జూనియర్, డిగ్రీ కళాశాలలో, నర్సింగ్ కళాశాలలో, పాలిటెక్నిక్ కళాశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నమన్నారు. నియోజకవర్గంలో కొత్తగా అడ్వాన్స్ ట్రైనింగ్ ఇన్ ఇన్స్టిట్యూట్లు, డెవలప్మెంట్ సెంటర్లను స్కూల్లోనూ నియోజకవర్గంలో ఏర్పాటు



చేస్తున్నామని మంత్రి కార్యకర్తలకు వివరించారు.

ఆందోల్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిలారపు త్రిష దామోదర్ రాజనర్సింహ, పిసిసి ఉపాధ్యక్షులు సంగమేశ్వర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, పిసిసి సభ్యులు కిషన్, చైర్మన్లు సుధాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, కచూర్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు దిగంబర రావు, శేషారెడ్డి, రమేష్, నిమ్మ రమేష్ , బాలాజీ నర్సింహులు, పద్మనాభరెడ్డి, దశరథ్ , దుర్గారెడ్డి, పోలీసు కృష్ణ, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంతో పీఎం ఆర్థిక సలహా మండలి చైర్మన్ భేటీ

- రేవంత్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్.మహేంద్ర దేవ్
- రాష్ట్రాభివృద్ధిపై ఇరువురి మధ్య చర్చ
- రాష్ట్రాలు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి సాధిస్తుందన్న సీఎం
- పారిశ్రామిక రంగంతో పాటు సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా కూడా పాల్గొన్నారు.



# సాగునీటి ప్రాజెక్టులకు భూసేకరణన వేగవంతం చెయ్యండి

- పునరావాస పనులను త్వరితగతిన పూర్తి చెయ్యండి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన భూసేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వునరావాస పనులను త్వరితగతిన పూర్తి చేయలని ఆయన సూచించారు.శనివారం రోజున సచివాలయంలో ఆయన నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుని చట్టపరమైన, పాలనా పరమైన అంశాలను తక్షణమే పరిష్కరించే విదంగా నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇటు భూసేకరణ అటు వునరావాస పనులలో జాప్యం లేకుండా సమర్ధవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లాల వారిగా ప్రాజెక్టుల వురోగతిని సమీక్షించిన ఆయన నిర్మాణంలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించెందుకు అధికార యంత్రాంగం పని చేయాలన్నారు. భూసేకరణలో జరుగుతున్న జాప్యంతో అంచనాలపై ప్రభావం చూవుతూ రెట్టింవు అవుతుందన్నారు. భూసేకరణలో ఎదురౌతున్న ఆటంకాలను అధిగమించేందుకు భూములు కోల్పయో రైతులతో సహృద్భావ చర్చలు జరపలన్నారు.నష్టపరిహారం, వునరావాసం వంటి అంశాల పై పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

ఎక్కడ నిర్లక్ష్యం వహించినా ప్రజావ్యతిరేకతతో పాటు న్యాయపరమైన చిక్కులు ఏర్పడతాయని ,అటువంటి సునిశితమైన అంశాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు.అదేవిధంగా ప్రాజెక్టుల నిర్మాణాలను ఆయన ప్రస్తావిస్తూ ఏజెన్సీ లతో నిరంతరం సంప్రదింవులు జరువుతూ పనులను వేగవంతం చేయాలన్నారు. అదే సమయంలో పాలనా పరమైన అంశాలలో ఎటువంటి పోరాబాట్లకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు.పనులలో అలసత్వం వహిస్తే అంచనాలు పెరుగు తాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సీతారామ ప్రాజెక్టుల పూర్తికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.వర్షాకాలంలో సంభవిస్తున్న నీటి ప్రవహాలతో రాష్ట్రంలోని జలాశయాలలో పెరుగుతున్న నీటి మట్టాలపై ఆయన ఆరా తీశారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎప్పటికప్పుడు నీటి మట్టాలను గమనించాలన్నారు. రాష్ట్రంలోనీ ప్రధాన ప్రాజెక్టుల నిర్మాణాలలో టన్నెల్ నిర్మాణాలు కీలకంగా మరాయని,అటువంటి టన్నెల్ నిర్మాణాలలో అవసరమైన సాంకేతిక నైవుణ్యాలను పెంపొందించేందుకు గాను తెలంగాణా నీటిపారుదల శాఖలో భారత సైన్యంలో పని చేస్తున్న ఇద్దరు ఇంజినీరింగ్ నివుణుల ను చేర్చుకోబోతున్నట్లు ఆయన వెల్లడించారు. భారత సేన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హార్పాల్ సింగ్ నీటిపారుదల శాఖలో గౌరవ సలహాదారుగా,అంతర్జాతీయ స్థాయిలో టన్నెల్ ఇంజినీరింగ్ నివుణుడిగా ప్రసిద్ధి చెందిన కల్నల్ పరిక్షిత్ మెహ్రా లు నీటిపారుదల శాఖల్లో చేరుటున్నట్లు ఆయన తెలిపారు.

భారతదేశంలో అత్యంత క్లిష్టమైన రోహ్టాంగ్ ,జోజిలా టన్నెల్ నిర్మాణంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషించారని ఆయన తెలిపారు. రాజేందన్రగర్ లోని వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ను మరింత బలోపేతం చేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగునీటి నిర్వహణలో శిక్షణతో పాటు పరిశోధన కు కీలక కేంద్రంగా ఉందన్నారు.అటువంటి ఇనిస్టిట్యూట్ కు చెందిన భూమి కబ్జాకు గురైందని తక్షణమే సర్వే జరిపి అక్రమ కబ్జాలను తొలగించాలన్నారు.సకాలంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు ప్రజాధనాన్ని సమర్ధవంతంగా సద్వినియోగం చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు వెల్లువ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి:స్థానిక సంస్థలలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ బీసీ నేతలు.కార్యక్రమం లో పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కొండా సురేఖ,జూపల్లి కృష్ణా రావు.బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చాలా పకడ్బందీగా చేసిందని తెలిపారు. వ్యక్తులు స్వయం గా తమ వివరాలను డిక్లేర్ చేశారు. కులగణన డేటా 100 శాతం డిజిటలైజేషన్ చేశాం అని తెలిపారు. భవిషత్తు లో ఎవరూ ఛాలెంజ్ చేయడానికి వీలు లేకుండా డేటా భద్రపరిచాం అని అన్నారు. దేశం లో తెలంగాణ కులగణన బెస్ట్ మోడల్..దేశానికి తెలంగాణ కులగణన రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ కొనియాడారు..బీసీ రిజర్వేషన్ ఫలాలను ఆయా వర్గాలు సద్వినియోగం చేసుకోవాలి..ఇది కాంగ్రెస్ పార్టీ విజయం..బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎక్కడా బీసీ లకు రిజర్వేషన్లు కల్పించలేదు..

# మరోసారి బీసీలని మోసం చేస్తున్న రేవంత్ సర్కార్..

## రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ఫైర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:ఢిల్లీ: బీసీలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంతడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. ఇవాళ శనివారం ఢిల్లీ వేదికగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు లక్ష్మణ్. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంతడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లక్ష్మణ్. 2021లో వికాస్ కిషన్రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంతడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంతడ్డి బీసీలను దగా చేసి ఓట్లు దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు లక్ష్మణ్. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్లోవు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి



మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంతడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు పెండింగ్లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలువుతారని ప్రశ్నించారు. రేవంతడ్డి సర్కార్కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బస్సు నడిపిన మంత్రి కోమటిరెడ్డి




నల్గొండ, : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బస్సు డ్రైవ్ చేస్తూ అందరినీ ఆశ్చర్యపరిచారు. నేడు నల్గొండ జిల్లాలోని దండంపల్లిలో 8 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సైతం ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి డ్రైవర్ సీటులో కూర్చుకుని కొంతదూరం వరకు బస్సును నడిపారు. అదే బస్సులో పొన్నం ప్రభాకర్, వేముల వీరేశంతో పాటు కొందరు నాయకులు సైతం ఉన్నారు. మంత్రి బస్సు నడపటంతో దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. కోమటిరెడ్డి అభిమానులు వీడియోను సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.



# అమరావతి-హైదరాబాద్ మధ్య కొత్త రహదారికి గ్రీన్ సిగ్నల్!

అమరావతి: ఆంధ్రప్రదేశ్ తెలంగాణను కలువుతున్న 65 జాతీయ రహదారి మాదిరిగానే మరో రోడ్డు నిర్మాణానికి కేంద్రం అంగీకరించింది. అమరావతి

ఆంధ్రప్రదేశ్ తెలంగాణను అనుసంధానిస్తూ మరో రహదారి నిర్మాణానికి కనెక్టివిటీని మరింత సులభతరం చేసే పనిలో కేంద్రం ఉంది. కొత్తగా నిర్మిస్తున్న ఫోర్త్ సిటీ నుంచి అమరావతికి నేరుగా వెళ్లేలా జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్సిగ్నల్ వచ్చినట్టు సమాచారం. ఈ రహదారితోపాటు డ్రైపోర్టు పోర్టు కోసం ప్రత్యేకంగా రైలు మార్గానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి తెలంగాణ రాజధానికి మధ్య మరో జాతీయ రహదారి రానుంది. ఇప్పటికే ఉన్న విజయవాడ, హైదరాబాద్హైవేను విస్తరిస్తున్నారు. ఈ పనులు సాగుతున్న టైంలోనే కేంద్రం మరో గుడ్ న్యూస్ చెప్పింది. హైదరాబాద్లో కొత్త నిర్మించబోతున్న ఫోర్త్ సిటీకి, అమరావతికి అనుసంధానించేలా రహదారి నిర్మాణం జరగనుంది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో అపరిష్కృతంగా ఉన్న పనులపై ఈ మధ్య కాలంలో ఇరు రాష్ట్రాల సీఎస్లతో కేంద్రం చర్చలు జరిపింది. కేంద్ర హోంశాఖ జరిపిన చర్చల సందర్భంగా కీల విషయాలపై సుదీర్ఘంగా చర్చ జరిగి గ్రీన్సిగ్నల్ వచ్చింది. అందులో ఒకటి హైదరాబాద్, అమరావతి మధ్య జాతీయ రహదారి. హైదరాబాద్ను ఆంధ్రప్రదేశ్తో కలువుతు 65వ నెంబర్ జాతీయ రహదారి ఉంది. దీని విస్తరణ పనులు చాలా వేగంగా సాగుతున్నాయి. దానికి సమాంతరంగానే కాస్త దూరంలో అమరావతి, హైదరాబాద్ను కలువుతూ జాతీయ రహదారి నిర్మాణానికి అంగీకరించారు. డీపీఆర్ తయారికి కూడా కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. కొత్త నిర్మించబోయే జాతీయ రహదారి మాత్రం ఫోర్త్ సిటీని అమరావతిని కలిపితే ఎలా ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనచేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్ విజయవాడ మధ్య రహదారి ఉన్నందున కొత్తగా నిర్మితమవుతున్న రెండు సిటీల మధ్య నిర్మాణం చేపట్టాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెప్పింది. ఇంకా అక్కడి నుంచి రిప్లై రాలేదు. దాని కోసం తెలంగాణ ప్రభుత్వం ఎదురు చూస్తోంది.

### ఇదేమి ప్రజాస్వామ్యం?

# కుర్చీలు బీసీలవి - కబ్జాలు ఓసీలవి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మన లెక్కలు మనకే తెలియకపోతే, ఎదుటివారు మనల్ని లెక్కలోకి తీసుకోరు.అందుకే, 1951 నుంచే బీసీలు నిరంతరంగా కులగణన కోసం డిమాండ్ చేస్తున్నట్లు ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు ప్రకటించారు. నేటికీ పట్టించుకోవడం లేదు. ఎందుకంటే, నిజమైన లెక్కలు బయటకు వస్తే వారి పెత్తనం ,ఆధిపత్యం నిలవదన్న భయం వారిలో మొదటి నుంచే ఉంది. 2014లో తెలంగాణ ఏర్పడిన కొత్తలో అప్పటి ముఖ్యమంత్రి కులాల లెక్కలు సేకరించారు. కొన్ని పొరపాట్లు ఉన్నప్పటికీ, ఆ గణాంకాలను ఇప్పటికీ ఒక ప్రామాణికము గా పరిగణించవచ్చు. అయితే ఈ గణాంకాలను అధికారికంగా ప్రకటించలేదు. మతాల వారీగా, ఎస్సీ, ఎస్టీ, బీసీల లెక్కలను ఎన్టీఆర్ హెచ్ఆర్డి వెబ్సైట్లో ఉంచినా, ఇటీవల వాటిని తొలగించారు. అప్పటి ప్రభుత్వం ఈ లెక్కలు వేర్వేరు ప్రభుత్వ విభాగాలకు పంపించి, ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగించమని ఆదేశించారు. అలా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వ్యాసంలో వివరాలు ఇవ్వబడ్డాయి. అయితే, ఈ లెక్కలు న్యాయపరమైన అంశాల్లో ప్రామాణిక ఆధారాలు కావని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కులసర్వే చేసినప్పటికీ, కులాల వారీగా గణాంకాలను ఇప్పటివరకు ప్రకటించలేదు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీలు 61% కాగా, తాజాగా విడుదలైన గణాంకాల ప్రకారం హిందూ బీసీలు 46.26%, ముస్లిం బీసీలు 10% కలిపి 56.26% ఉన్నారు.

కాబట్టి ఈ విశ్లేషణలో 2014 సర్వే ఆధారంగా వివరాలు తీసుకోవడం జరిగింది.

**2014 సమగ్ర కుటుంబ సర్వే గణాంకాలు వివరాలు**

మొత్తం జనాభా =3,63,37,106

హిందూ జనాభా= 3,10,83,450,

ఎస్సీ= 63,60,158, ఎస్టీ= 36,02,288,

హిందూ బీసీ= 1,76,66,106,

హిందూ ఓసీ= 34,54,898,

ముస్లింలు= 46,25,062, క్రిస్టియన్లు = 4,48,128, సిక్కులు = 56,191.

బుద్ధులు= 18,430. జైనులు= 23,569.

ఇతరులు= 82,276.

తెలంగాణ శాసన సభ లోని శాసన సభ్యుల కులాల విశ్లేషణ (19522023)

మొత్తం ఎన్నికలు: 16

మొత్తం అసెంబ్లీ స్థానాలు:

1,741(టేబుల్ )

ఈ సీట్లలో జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీలకు రావాల్సిన వాటిని, నిజంగా గెలుచుకున్న వాటిని క్రింద పట్టికల ద్వారా విశ్లేషించవచ్చు.(టేబుల్ )

అగ్రకులాలకు లాభం బీసీలకు నష్టం

. రెడ్డి కులం: జనాభాలో 4.06% ఉన్నా, అసెంబ్లీలో 33% సీట్లు గెలుచుకున్నారు.

.వెలమ కులం: 0.28% జనాభా గెలిచిన సీట్లు 8.56%

.కమ్మ, బ్రాహ్మణ కులాలు: తక్కువ జనాభాతో కూడా అధిక స్థాయిలో ప్రాతినిధ్యం సాధించారు.

ముదిరాజు (6.68% జనాభా): కేవలం 1.66% సీట్లు మాత్రమే గెలిచారు.

వడ్డెర, కుమ్మరి, నాయి బ్రాహ్మణ, వంటి జనాభాలో అధికంగా ఉన్న బీసీ కులాలు, అయినప్పటికిని, ఒక్క సీటు కూడా గెలవలేకపోయారు. అలాగే ఈనాటికీ కూడా 14 బీసీ ఈ కులాలు కాకుండా ఉన్న మిగతా 120 కులాలలో 27 కులాలు తీసివేయగా ఉన్న 93 కులాలలో 75 కులాలు అసెంబ్లీ గడప తొక్క లేవు. బీసీ ల లో కేవలం 5 కులాలు మాత్రమే రెగ్యులర్ గా అసెంబ్లీ కి తమ అభ్యర్థులను పంవుతున్నారు.ఇది ఈ దేశంలో అమలవుతున్నటువంటి ప్రజాస్వామ్యం. బీసీ ఎ లో ఉన్నటువంటి కొన్ని కులాలు ఈరోజు కు కూడా అవి గ్రామపంచాయతీ పదవి కూడా దక్కించుకొని



కులాలు ఉన్నాయి .మరి ఈ దుస్థితి మారాలంటే మొట్టమొదట ఆ యా కులాల్లోని చదువుకొని కొంత ఆర్థికంగా బాగున్న వాళ్ళు కచ్చితంగా రాజకీయాల్లోకి రావాలి ,రాజకీయ కాంక్షలు పెంచుకోవాలి అప్పుడే మీరు మీ కమ్యూనిటీ భావుట ను ఎగరవేసినవారవుతారు,ఆత్మగౌరవాన్ని కాపాడిన వారవు తారు.

బీసీ ప్రజ లార కళ్ళు తెరవండి , ఇప్పటికైనా మేలుకోండి! న ష్ట పోయింది చాలు, ఇంకా మరింత నష్టపోకుండా నూతన చైతన్యము తొ ముందుకు దూసుకెళ్లండి. ఇది కేవలం గణాంకాల ఆట కాదు, రాజకీయ అన్యాయానికి నిదర్శనం. బీసీలుగా మనం సంఖ్యలో భారీగా ఉన్నా, అధికారంలో మాత్రం అగ్రకులాల ఆధిపత్యం కొనసాగుతోంది.రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేదు.ఇది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకోదు

ఈ పరిస్థితిని మార్చాలంటే ఒక్క మార్గమే ఉంది:

మీ ఓటు మీ వర్గానికే!, బీసీ అభ్యర్థులకే ఓటేయాలి

బీసీ నాయకత్వాన్నే నమ్మాలి, బీసీసమైక్యతనుప్రదర్శించాలి లేకపోతే ఈ బానిసత్వం ఇకపై తరాల తరబడి కొనసాగుతుంది.ఓట్లు మనమే సీట్లు మనవే!,మేమెంతో మాకంత అనే నినాదాలతో ముందుకు సాగాలి.రాజ్యాధికారం సాధించు కోవాలి,అప్పుడే మన సమస్యలకు పరిస్కారం,నూతన సమ సమాజం ఆవిష్కారం.

## గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాలు

### టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ స్వర్ణోత్సవాల సందర్భంగా గాంధీ భవన్ లో మహాత్మా గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు - స్వదేశీ మేళ లో భాగంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీ పీసీసీ చీఫ్ మాట్లాడుతూ..రేవు ఈ సదస్సు మరియు స్వదేశీ మేళాలో భాగంగా గాంధీ విగ్రహాల ప్రదర్శన, చరఖా అవార్డుల ప్రధానోత్సవం, చరఖాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. కొన్ని శక్తులు గాంధీ, నెహ్రూలను ప్రజల మనసుల నుంచి తుడిచిపెట్టాలనే ప్రయత్నాలు చేస్తున్నాయి.దేశ చరిత్రను మార్చే కుట్రలు జరుగుతున్నాయి.కానీ, మహాత్మా గాంధీ ఆశయాలు ప్రజల హృదయాల్లో నాటుకుపోయాయి. వాటిని చెరిపేయడం ఎవరికీ సాధ్యం కాదు .ప్రతి ఒక్కరికీ గాంధీ మార్గమే శరణ్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
13 జూలై 2025



సంపాదకీయం
editpage@suryaa.com

## భారత్ ని అమెరికా కాదనుకుంటే చైనాతో ముప్పు తప్పదా?

భారతదేశం ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక శక్తులలో ఒకటి. వేలాది సంవత్సరాల వైద్య సంప్రదాయాలు, విభిన్న భిన్న సంస్కృతులు కలిపి, దేశం ఎంతో వైవిధ్యభరితం. ఇందుకు తోడు, పెద్ద జనాభా, యువశక్తి, విస్తృత వనరులు భారత ఆర్థికాభివృద్ధికి ప్రధాన కారకాలు. అలాగే, భారతదేశం ప్రస్తుతం డిజిటల్ సాంకేతికత, స్టార్ట్-అప్ రంగంలో కూడా విశేష పురోగతులు సాధిస్తోంది. ఈ నేపథ్యంలో, ప్రపంచదేశాలతో కలిసి పనిచేయడం, మంచి వాణిజ్య ఒప్పందాలు కుదరించడం అత్యంత కీలకం.అమెరికా కూడా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో శక్తివంతమైన దేశం. అంతర్జాతీయ వాణిజ్యంలో గట్టి స్థానం కలిగి ఉంది. భారతదేశం వంటి దేశాలతో వ్యాపార సంబంధాలు మరింత పెంచుకోవడం ద్వారా, తమ మార్కెట్లను విస్తరించుకునే అవకాశాలు కలుగుతాయి. కానీ, ఈ సహకారం పరస్పర ప్రయోజనాలపై మేలుగా ఆధారపడి ఉండాలి.

భారతదేశం మరియు అమెరికా మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాలలో విపరీతమైన మార్పులు, అభివృద్ధులు చూశాయి. ఈ రెండు దేశాలు భౌగోళికంగా ఎంతో దూరంలో ఉన్నప్పటికీ, రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారం గొప్ప స్థాయికి చేరుకుంది. ప్రత్యేకించి, 1990ల తరువాత భారత ఆర్థిక మార్పులు ప్రారంభమైనప్పటి నుండి, భారత్-అమెరికా సంబంధాలు మరింత బలపడ్డాయి. వాణిజ్యం, విదేశీ పెట్టుబడులు, రక్షణ రంగంలో రెండు దేశాలు విస్తృత సహకారాన్ని అందిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో భారత్ అమెరికా ద్విపక్ష సంబంధాల ప్రాముఖ్యత పెరుగుతున్న నేపథ్యంలో, అమెరికా భారతదేశంతో స్నేహపూర్వక, వ్యూహాత్మక సంబంధాలను కొనసాగించడం అవసరం. ఈ సంబంధాలు నిలకడగా ఉండటం ద్వారా మాత్రమే, రెండు దేశాలూ అంతర్జాతీయ వాణిజ్య, భద్రతా రంగాల్లో తమ స్వంత ప్రయోజనాలను సాధించగలుగుతాయి.

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, జాతీయ భద్రతా వ్యూహాలు చాలా సున్నితంగా మారుతున్నాయి. చైనా పెరుగుతున్న సామర్థ్యం, ఇతర దేశాల మధ్య ఉన్న రాజకీయ ఒత్తిళ్లు, వాణిజ్య యుద్ధాలు ప్రపంచ వ్యాప్తంగా ఉండగా, భారతదేశం మరియు అమెరికా బలమైన మిత్ర దేశాలుగా కొనసాగడం అత్యంత అవసరం. భారతదేశం భారీ జనాభా, వేగంగా అభివృద్ధిపొందుతున్న ఆర్థిక వ్యవస్థతో ఒక విశేష శక్తిగా ఎదుగుతోంది. అందుకే, అమెరికా భారతదేశం వైపు జాగ్రత్తగా, గౌరవపూర్వకంగా వ్యవహరించాలి. భారతదేశం గ్లోబల్ పాలసీ, ఆర్థిక, సైనిక రంగాల్లో కీలక భాగస్వామిగా నిలవడంలో సహకారం అందించడం వల్ల అమెరికాకు దీర్ఘకాల లాభాలు అందతాయి.

ఇటువంటి సన్నివేశంలో, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం ఒక ప్రధానమైన స్థానాన్ని కలిగి ఉంది. దేశ జిడిపిలో సుమారు 14 శాతం వ్యవసాయం నుండి వస్తుంది. ఇది భారతదేశ గ్రామీణ ప్రాంతాల మెజారిటీ జనాభాకు ఉపాధి కల్పించే రంగం. అటు రైతులు తమ సంపూర్ణ జీవితం వ్యవసాయంపై ఆధారపడి ఉంటారు. వృద్ధి చెందుతున్న నగరాలు, ఆధునిక సాంకేతికతలు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం బలమైన మౌలిక స్థంభంగా నిలుస్తుంది. వ్యవసాయ రంగం బలంగా ఉండకపోతే, దేశ ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థిరత్వం తీవ్రంగా దెబ్బతింటుంది.ఇక అమెరికాలో వ్యవసాయ రంగం మొత్తం జిడిపిలో తక్కువ భాగం కలిగి ఉంది. అక్కడి ఆర్థిక వ్యవస్థ మరింత సాంకేతికంగా అభివృద్ధి చెందినందున, వ్యవసాయంపై తక్కువ ఆధారపడుతుంది.

భారత వ్యవసాయం కేవలం ఆర్థిక రంగంలోనే కాదు, సమాజానికి కూడా జీవనాధారం. పంటల పండింపు, జంతు పశుపాలన, మత్స్యకృషి వంటి విభిన్న రంగాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధిని కల్పిస్తాయి. అయితే, వ్యవసాయం ఆధారంగా ఉన్న జనాభాకు పేదరికం, విద్య లోపం, సాంకేతికత లేని సమస్యలు నాశనం కావడం వల్ల జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదం ఉంది.

ఇది కాకుండా, విదేశీ మార్కెట్లలో భారత వ్యవసాయ ఉత్పత్తుల పోటీని పెంచుకోవడానికి, నాణ్యతా ప్రమాణాలు, సరఫరా గొలుసులను మెరుగుపరచడం కీలకం. నూనెగింజలు, మిరప, కూరగాయలు, పండ్ల వంటి ఉత్పత్తుల్లో భారత్ విశ్వ స్థాయిలో అనేక విభిన్నతలను కలిగి ఉంది. వీటి ద్వారా ఎగుమతులు పెరిగితే దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుంది.

అమెరికా సరైన విధానాలతో, భారత వ్యవసాయ రంగానికి మద్దతుగా ఉంటే, పరస్పర లాభాలను సృష్టించవచ్చు. కస్టమ్స్ విధులు, పన్నులు, ట్రేడ్ నిబంధనలు స్తిరంగా ఉంటే, వ్యాపారులు మంచి నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇది ఆర్థిక సంబంధాలను మరింత బలపరుస్తుంది. మరోవైపు, భారతదేశం కూడా తన వ్యవసాయ విధానాలను ఆధునికీకరించి, వ్యవసాయ శ్రేయస్సును పెంపొందించాలి.

భారతదేశం, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాల్లో వ్యవసాయ రంగంపై కఠిన పన్ను విధానం, సరైన రక్షణ ఉండటం ద్వారా, రైతుల ఆర్థిక సుదీర్ఘతకు దోహదం అవుతుంది. రైతులు మంచి ధరలు పొందగలిగితే, దేశంలో ఆర్థిక న్యాయం, సామాజిక శాంతి పెరుగుతుంది. ఇది దేశ స్థిరత్వానికి మేలు చేస్తుంది.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, అమెరికా భారతదేశం వంటి అతిపెద్ద మార్కెట్లను కోల్పోతే, చైనా వంటి ప్రత్యర్థి దేశాలు ఈ అవకాశం నైపుణ్యంగా ఉపయోగిస్తాయి. భారతదేశం, చైనా మధ్య సంబంధాలు క్షీణిస్తే, అంతర్జాతీయ స్థాయిలో ఏ దేశం సమర్థవంతంగా నిలబడగలదు అనేది సందేహం. అందువలన, భారతదేశంతో సహకారాన్ని మరింత పెంపొందించడం ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా సామరస్యాన్ని పెంచడం, వ్యాపార పరిధిని విస్తరించడం అనివార్యం.ఇలా భారతదేశం, అమెరికా మధ్య వ్యాపార సంబంధాలు పరస్పర గౌరవంతో, న్యాయసంబంధాలతో, కచ్చితమైన విధానాలతో ఉండాలి. ఇది కాకపోతే, రెండు దేశాల మధ్య వివాదాలు, వ్యతిరేకతలు పెరుగుతాయి. అవి సుదీర్ఘకాలిక నష్టాలకు దారి తీస్తాయి.

అమెరికా భారతదేశంతో బలమైన మైత్రిని కొనసాగించకపోతే, భారతదేశం సహజంగానే చైనా వైపు మళ్లిపోతుంది. ఇది చైనా ప్రపంచ ప్రభావాన్ని మరింత పెంచేందుకు మంచి అవకాశమవుతుంది. చైనా భారతదేశంతో పొత్తు పెంచితే, ఆ ప్రాంతంలోని భూభౌతిక, ఆర్థిక, సైనిక సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది.ఇది ప్రపంచంలో శక్తుల సమతౌల్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి, ఆసియాలో అమెరికా ప్రాధాన్యం తగ్గిపోతుంది. చైనా భారతదేశంతో కలిసి పశ్చిమ దేశాలపై, ముఖ్యంగా అమెరికాపై వ్యూహాత్మక ఒత్తిడిని పెంచవచ్చు.

అలాగే, చైనా అమెరికా వ్యాపారాలకు, సాంకేతికతలకు విపరీతమైన పోటీగా మారుతుంది. చైనా-భారత-రష్యా వంటి మైత్రి ఏర్పడితే, అమెరికా అంతర్జాతీయ రాజకీయాల్లో ఒంటరిగా పడే అవకాశం ఉంటుంది.కాబట్టి, అమెరికా భారతదేశంతో మంచి, స్థిరమైన, పరస్పర లాభదాయక సంబంధాలు కలిగి ఉండటం అత్యవసరం. ఇది అమెరికా యొక్క భవిష్యత్తు భద్రత, ఆర్థిక శక్తికి కీలకం అవుతుంది.

కాబట్టి, ఈ వాణిజ్య ఒప్పందాల రూపకల్పనలో వ్యవసాయ రంగాన్ని ప్రధానంగా పరిగణించి, ప్రతి అంశంలో సమతౌల్యం పాటించడం చాలా అవసరం. భారత రైతులకు తగిన రక్షణ, మార్కెట్ ప్రోత్సాహం కల్పించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతమవుతుంది.ఇది కాకుండా, భవిష్యత్తులో సాంకేతిక మార్పులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాధనాలు, వ్యవసాయంలో కొత్త పద్ధతులను తీసుకురావడం ద్వారా, భారత వ్యవసాయం మరింత సమర్థవంతమవుతుంది. ఇది కూడా అమెరికా వంటి దేశాలందరికి వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుంది.మొత్తానికి, భారత్-అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు శక్తివంతంగా, సమానత్వాన్ని కలిగించి, రెండు దేశాల ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా ఉండాలి. ఇది ప్రపంచ స్థాయిలో ఆర్థిక, రాజకీయ సామరస్యానికి మూలస్తంభంగా నిలుస్తుంది.

# కృత్రిమమేధతో దీర్ఘాయుష్షు సాధ్యం కాబోతుందా?

తేజస్వి
హైదరాబాద్

- వృద్ధాప్యాన్ని జయించే శాస్త్ర విజ్ఞానం!
- కణం నుంచి కృత్రిమ మేధ వరకు - జీవన మార్గం!
- పేగుల జీవకణజాలమే దీర్ఘాయుష్షు మూలం?
- జన్యు సవరణలు - వృద్ధాప్యంపై విజయం దిశగా!
- ఆయుర్వేదం + ఆధునిక వైద్యం = శతజీవిత రహస్యం!

ఈ రోజుల్లో మానవుల సగటు ఆయుర్దాయం సుమారుగా 70 సంవత్సరాలు మాత్రమే ఉంది. ఒకప్పుడు మన పెద్దలు 90 నుంచి 100 సంవత్సరాల వరకు ఆరోగ్యంగా జీవించగలిగే పరిస్థితులు ఉండేవి. కానీ ఇప్పుడు కాలుష్యం, ప్రాసెస్డ్ ఆహారం, ఒత్తిడితో కూడిన జీవనశైలి, నిద్రలేమి, వ్యాయామాభావం వంటి కారణాలతో మన జీవితం క్రమంగా తగ్గిపోతోంది.ఇలాంటి పరిస్థితుల్లో, శాస్త్రవేత్తలు మరియు టెక్నాలజీ నిపుణులు కలిసి ఒక కొత్త ఆశాజ్యోతి వెలిగిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ ) సహాయంతో మానవ జీవితాన్ని 120 నుంచి 150 సంవత్సరాల వరకు పెంచే మార్గాలను శోధిస్తున్నారు. దీని ద్వారా మన శరీరంలో వృద్ధాప్యానికి కారణమయ్యే కణాలను గుర్తించి, ఆరోగ్యకరమైన కణాలతో భర్తీ చేయడం, జన్యు స్థాయిలో మార్పులు చేయడం, మన పేగుల్లో ఉండే గట్ బ్యాక్టీరియాను బలపరచడం వంటివి చేస్తున్న ప్రయత్నాలు ముందున్నాయి.

21వ శతాబ్దంలో మనిషి విజ్ఞానాన్ని ఎన్నో రంగాల్లో విస్తరించుకున్నా, జీవితం పరిమిత కాలమే అయింది. ఒకప్పుడు మన పెద్దలు 100 సంవత్సరాల వరకు ఆరోగ్యంగా బతికేవారు. కానీ ఇప్పుడు మనం చూస్తున్న పరిస్థితి చాలా భిన్నంగా మారిపోయింది. అత్యధిక మందికి 60%-%70 సంవత్సరాలు లోపలే అనారోగ్య సమస్యలు మొదలవుతున్నాయి. దీని వెనక ముఖ్య కారణాలు కాలుష్యం, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, అలసటతో కూడిన జీవన విధానం, నిద్రలేమి, అలాగే మానవ సంబంధాలలో వచ్చే ఒత్తిడులు.

వాయు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. నీటి కాలుష్యం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తున్నాయి. గాలి, నీరు, భోజనం అన్నింటినీ మనం శుద్ధిగా పొందలేకపోతున్నాం. ఈ సాంఘిక, ఆరోగ్యపరమైన అంశాల వల్ల మానవ జీవితం నెమ్మదిగా క్షీణిస్తోంది. దీనికి తోడు, మానవ శరీరంలో వృద్ధాప్యం (ఏజింగ్ ) ప్రక్రియ మరింత వేగంగా జరుగుతోంది.

వృద్ధాప్యం అనేది సహజమైన ప్రక్రియ అయినప్పటికీ, దాన్ని ఆలస్యం చేయగలిగితే జీవితం సుదీర్ఘంగా, ఆరోగ్యంగా కొనసాగుతుంది. ఇది సాధ్యమా? అంటే గతంలో కాదు. కానీ ఇప్పుడు శాస్త్రవేత్తలు చెబుతున్నారు ,ఇది సాధ్యమేనని , అంతేకాదు, ఇప్పుడు టెక్నాలజీతో మానవ శరీరాన్ని లోతుగా విశ్లేషించి, ఆయుర్దాయం పొడిగించే మార్గాలు అన్వేషిస్తున్నారు. ఈ మార్గంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కీలక పాత్ర పోషిస్తోంది.

కృత్రిమ మేధ ఆధారంగా శరీరంలోని ప్రతి కణం ఎలా పని చేస్తోంది, ఏ కణాలు మరణిస్తున్నాయి, ఎక్కడ వృద్ధాప్యం ప్రారంభమవుతోంది అనే విషయాలను ముందుగానే గుర్తించడం సాధ్యమవుతోంది. ఈ సమాచారంతో శరీరాన్ని మళ్ళీ పునర్నిర్మించేందుకు అవకాశం ఏర్పడుతోంది. ప్రతీ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, తగిన చికిత్స ఇవ్వడం ద్వారా జీవితం పొడిగించవచ్చు. ఇది కేవలం వైద్యపరమైన పరిష్కారం కాదు, శరీరాన్ని తిరిగి యువంగా తయారుచేసే శాస్త్రమే.

మన శరీరం కోట్లాది కణాలతో ఏర్పడింది. ప్రతి కణం ఒక చిన్న యంత్రంలా పనిచేస్తూ శరీరంలోని ప్రతి వ్యవస్థను నడిపిస్తోంది. ఈ కణాలు బలంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అయితే వయస్సు పెరిగే కొద్దీ కణాలు బలహీనమవుతాయి, కొన్నిసార్లు చనిపోతాయి లేదా పాడైపోతాయి. ఇలాంటి పాడైన కణాలే శరీరంలో వ్యాధులకు మూలంగా మారతాయి.ఈ కణాలను పునరుత్పత్తి చేయడం, ఆరోగ్యంగా మార్చడం అనేది ఇప్పుడు మనకందుబాటులోకి వస్తోంది. పాత కణాలను తొలగించి కొత్త ఆరోగ్యకరమైన కణాలతో భర్తీ చేయడం ద్వారా మన శరీరం మళ్లీ యువంగా మారే అవకాశం ఉంది. ఇది వాస్తవంగా శాస్త్రవేత్తలు జరుపుతున్న పరిశోధనల ద్వారానే సాధ్యమవుతోంది.

ఒక ఉదాహరణగా, మన ఎముకల మధ్య భాగాల్లో ఉండే మూలకణాలు అన్నివిధాలా మారిపోయే శక్తిని కలిగి ఉంటాయి. ఇవే మనకు రక్తకణాలు, కండరాల కణాలు, నరాల కణాలు వంటి అనేక రకాలుగా మారగలవు. ఈ కణాలను సరిగ్గా ఉపయోగించగలిగితే, శరీరంలో పాడైన భాగాలను కొత్తగా నిర్మించవచ్చు. దీనివల్ల మన శరీరం మళ్లీ కొత్తదిగా మారే అవకాశం ఉంటుంది.అలాగే, పాత వయస్సుతో వచ్చే శరీరంలోని పరివర్తనలను కూడా ఈ విధంగా నియంత్రించవచ్చు. ఉదాహరణకు, మెదడులో తక్కువ స్థాయిలో కణాలు పనిచేస్తే, మతిమరుపు వంటి సమస్యలు వస్తాయి. కానీ మెదడులో కొత్త కణాలను ప్రవేశపెట్టడం ద్వారా మళ్లీ స్పష్టమైన ఆలోచనశక్తిని పొందవచ్చు.

ఈ విధంగా కణాల స్థాయిలో జరిగే పరిష్కారాలు మన శరీరాన్ని మళ్ళీ పునరుద్ధరించగలవు. ఇది వృద్ధాప్యాన్ని తగ్గించడంలో, జీవితం పొడిగించడంలో కీలకంగా మారుతుంది. కేవలం జీవితం పొడుగుగా ఉండడమే కాదు, ఆరోగ్యంగా ఉండే జీవితం కావాలి. కణాల స్థాయిలో చేసే ఈ మార్పుల వల్ల అది సాధ్యమవుతోంది.

కణాల ద్వారా మానవ జీవితం పొడిగించడానికి వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. కొన్ని దేశాలు మూలకణాల ఆధారంగా హృదయ సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తున్నారు. ఇంకొన్ని దేశాలు నర సంబంధిత వ్యాధుల చికిత్సలపై కృషి చేస్తున్నారు. మన దేశంలోనూ ఇందుకు సంబంధించి కొన్ని సంస్థలు ముందున్నాయి.

మన శరీరాన్ని నిర్మించేది కేవలం కణాలు మాత్రమే కాదు. వాటిని ఎలా పనిచేయాలో చెప్పే నిబంధనలు జన్యువుల రూపంలో మన శరీరంలో ఉంటాయి. ఇవే మనకు పుట్టుకతో వస్తాయి. ఈ జన్యువుల ద్వారా మన రంగు, కాయం, శరీరధారణ, ఆరోగ్యస్థితి వంటి అనేక లక్షణాలు నిర్ణయించబడతాయి. అయితే కొన్ని జన్యువుల్లో చిన్నచిన్న లోపాలు ఉంటే, అవే మనకు కొన్ని వ్యాధులకు కారణం అవుతాయి. ఉదాహరణకు, ఆస్తమా, మధుమేహం, హృదయ సంబంధిత రుగ్మతలుబీ ఇవన్నీ కొన్ని జన్యుపరమైన లోపాల వలన వచ్చే అవకాశం ఉంటుంది.

ఇలాంటి పరిస్థితుల్లో, ఇప్పుడు శాస్త్రవేత్తలు మన జన్యువులను సరిచేసే శక్తిని అభివృద్ధి చేశారు. ఇందులో శరీరంలోని తప్పు ఉన్న జన్యువును తొలగించి, దానిని ఆరోగ్యకరమైన జన్యువుతో భర్తీ చేస్తారు. దీని వల్ల ఆ వ్యాధి వచ్చే అవకాశాన్ని పూర్తిగా తొలగించవచ్చు. ఇది చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఉపయోగపడే కొత్త మార్గంగా ఎదుగుతోంది.జన్యు మార్పులు వలన కేవలం వ్యాధులను నివారించడమే కాకుండా, శరీరాన్ని పటిష్టంగా, దృఢంగా తయారుచేయడం కూడా సాధ్యమవుతోంది. ఈ మార్గం ద్వారా వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడం, జీవ శక్తిని పెంచడం, రోగ నిరోధక శక్తిని బలపరచడం జరుగుతుంది.

ఇప్పుడు కొన్ని దేశాల్లో ఈ పద్ధతిని ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. కొన్ని వ్యాధులతో బాధపడే చిన్నారుల్లో జన్యు మార్పులచే చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయి. అలాగే, మన దేశంలోనూ కొన్ని పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వ రంగ వైద్య సంస్థలు ఈ రంగంలో ముందడుగులు వేస్తున్నాయి. వీటి ఫలితంగా భవిష్యత్‌లో జన్యు మార్పులు ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా, దీర్ఘకాలం జీవించే అవకాశాలు మెరుగవుతాయి.

అంతేకాకుండా, శరీరంలో వృద్ధాప్యానికి కారణమయ్యే జన్యువులను గుర్తించి,




వాటి పనితీరును నియంత్రించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవి పూర్తిగా సాధ్యమైన తరువాత, మనం వృద్ధాప్యాన్ని మరింత ఆలస్యం చేయగలుగుతాము.ఇది పూర్తిగా మన శరీరాన్ని లోతుగా అర్థం చేసుకుని, దానిని మెల్లగా మార్చే ప్రక్రియ. ఇది కొత్త శాస్త్ర విజ్ఞానం అయినప్పటికీ, భవిష్యత్‌లో ఇది సాధారణమైన చికిత్సా విధానంగా మారబోతుంది.

మన శరీర ఆరోగ్యం మనం తినే ఆహారంపై ఆధారపడుతుంది. మంచి ఆహారం తీసుకుంటే శరీరంలోని అన్ని వ్యవస్థలు బాగా పనిచేస్తాయి. అయితే ఈ రోజు మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు తగ్గిపోతున్నాయి. అంతేకాకుండా, ప్రాసెస్డ్, రసాయనాలతో నింపబడిన పదార్థాలు ఎక్కువగా తీసుకుంటున్నాం. వీటి ప్రభావం మన పేగులపై, జీవకణజాలంపై తీవ్రంగా పడుతోంది.

మన పేగులలో లక్షలాది సూక్ష్మజీవులు నివసిస్తారు. వీటిని జీవకణజాలం అంటారు. ఇవే మన ఆహారాన్ని జీర్ణించడంలో, రోగ నిరోధక శక్తిని పెంచడంలో, శరీరాన్ని శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ఈ జీవకణజాలం బలంగా ఉన్నప్పుడు మనం ఆరోగ్యంగా ఉంటాము. కానీ ఇది బలహీనమైతే అనేక రకాల వ్యాధులు వస్తాయి. ఉదాహరణకు మానసిక ఒత్తిడి, మలబద్ధకం, మధుమేహం, హృదయ సంబంధిత సమస్యలు మొదలైనవి.

శాస్త్రవేత్తలు ఇప్పుడు ఈ జీవకణజాలాన్ని బలపరచే విధానాలపై పరిశోధనలు చేస్తున్నారు. ఒక వ్యక్తి పేగులలో ఉన్న మంచి సూక్ష్మజీవులను తీసుకుని, మరొక వ్యక్తికి ప్రవేశపెట్టడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు. దీనిని జీవకణ మార్పిడి అని అంటారు. ఇది ప్రస్తుతం కొన్ని దేశాల్లో ప్రయోగాత్మకంగా సాగుతోంది. కొన్ని వ్యాధులకు ఇది అద్భుతంగా పనిచేస్తోంది.

ఇంకా, మనం తీసుకునే ఆహారం కూడా ఈ సూక్ష్మజీవాల పెరుగుదలపై ప్రభావం చూపుతుంది. తాజా కూరగాయలు, ఫలాలు, తక్కువ ఉప్పు, తక్కువ మాంసహారం, ఎక్కువ పీచు పదార్థాలు ఉండే ఆహారం తీసుకోవడం వల్ల పేగులలో మంచి సూక్ష్మజీవాలు పెరుగుతాయి. ఇవి శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతాయి.

ఈ జీవకణజాలాన్ని శక్తివంతంగా ఉంచడం వలన వృద్ధాప్య లక్షణాలు ఆలస్యంగా వస్తాయి. శరీర శక్తి మెరుగవుతుంది. నిద్ర బాగా పడుతుంది. జీర్ణక్రియ మంచిగా జరుగుతుంది. ఇవన్నీ కలసి జీవితం పొడవుగా, ఆరోగ్యంగా కొనసాగేలా చేస్తాయి.ఈ రంగంలో ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధన కేంద్రాలు పనిచేస్తున్నాయి. మన దేశంలో కూడా కొన్ని విశ్వవిద్యాలయాలు, వైద్య సంస్థలు ఈ జీవకణజాల పరిశోధనలో ముందుండి పని చేస్తున్నాయి. భవిష్యత్‌లో ప్రతి వ్యక్తి పేగుల ఆరోగ్యాన్ని గుర్తించి, దానికి తగిన పరిష్కారాలు పొందే సమయం రాబోతోంది.

వృద్ధాప్యం అనేది సహజ ప్రక్రియ. కానీ ఇప్పుడు అది శీఘ్రంగా జరుగుతోంది. ఈనాటి జీవనశైలి, ఆహారపు అలవాట్లు, మానసిక ఒత్తిడి, నిద్రలేమి వంటివి వృద్ధాప్యాన్ని వేగవంతం చేస్తున్నాయి. వృద్ధాప్యంతో మానవ శరీరంలోని ప్రతి అవయవం బలహీనమవుతుంది. ఇది కేవలం మానవ రూపంలో మార్పులు మాత్రమే కాదు, అంతరంగికంగా ౦ కణాల స్థాయిలో కూడా జరుగుతుంది.

వృద్ధాప్యాన్ని ఆలస్యం చేసే వైద్య విధానం:

ఇలాంటి సందర్భంలో శాస్త్రవేత్తలు వృద్ధాప్యాన్ని ఆలస్యం చేసే ప్రక్రియలపై పరిశోధనలు చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన మార్గాలు ఇప్పుడు ప్రయోగాత్మకంగా కొనసాగుతున్నాయి:

కణ పునరుత్పత్తి చికిత్సలు – శరీరంలో బలహీనమైన కణాలను తొలగించి, ఆరోగ్యంగా ఉన్న కణాలను ప్రవేశపెట్టడం ద్వారా అవయవాలు మళ్లీ పునరుజ్జీవితం పొందుతాయి. ఇది వృద్ధాప్యానికి ప్రధాన అడ్డుకట్టగా మారుతుంది.

టెలోమీర్ పొడవు పెంపు విధానం – మన జన్యువుల చివరలో ఉండే టెలోమీర్ అనే భాగం వృద్ధాప్యాన్ని నియంత్రించే కీలక అంశం. ఇది చిన్నవుతుండటమే వృద్ధాప్యానికి దారి తీస్తుంది. శాస్త్రవేత్తలు ఇప్పుడు ఈ టెలోమీర్ భాగాన్ని మళ్లీ పొడిగించే ప్రయోగాలు చేస్తున్నారు. దీని వల్ల కణాలు మరింత కాలం జీవించి పని చేయగలవు.

శరీర శుద్ధి పద్ధతులు – శరీరంలో పేరుకుపోయే విష పదార్థాలను తొలగించడం వల్ల శక్తి పెరుగుతుంది. జీవకణాలు ఉత్తేజితమవుతాయి. దీని వల్ల వృద్ధాప్య లక్షణాలు ఆలస్యం అవుతాయి.

ఆహార నియంత్రణ – కొంతమంది శాస్త్రవేత్తలు తక్కువ ఆహారం తీసుకోవడం (విధిగా నియంత్రితంగా) వృద్ధాప్యాన్ని ఆలస్యం చేస్తుందంటున్నారు. శరీరానికి అవసరమైనంత మాత్రమే ఆహారం తీసుకోవడం వల్ల అంతర్గతంగా శరీరపు కణాలు ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంటాయని భావిస్తున్నారు.

వైద్య యోగ, ధ్యానం, శ్వాసాభ్యాసాలు – మన దేశ సంప్రదాయ వైద్య విధానాలు వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. యోగాసనాలు, ప్రాణాయామం వంటివి మన కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచి, జీవశక్తిని పెంచుతాయి.

ఇలాంటి కొత్త వైద్య విధానాల వల్ల ఇప్పుడు మానవ జీవితాన్ని కేవలం పొడిగించడమే కాదు, ఆరోగ్యంగా జీవించే రోజులు కూడా పెరుగుతున్నాయి. కొన్ని దేశాల్లో వృద్ధాప్యాన్ని వ్యాధిగా పరిగణించి దానికి చికిత్సలు అందిస్తున్నారు. ఇది ఇప్పటి వరకూ సైనిక, అంతరిక్ష పరిశోధనలలో మాత్రమే ప్రయోగాత్మకంగా ఉండగా, ఇప్పుడు సాధారణ ప్రజల దృష్టిలోకి వస్తోంది. భారతదేశం కూడా ఈ రంగంలో ముందడుగు వేస్తోంది.

ఆయుర్వేద వైద్యంలో వృద్ధాప్యాన్ని నియంత్రించేందుకు ఉపయోగించే ఔషధాలు, ప్రాచీన పద్ధతులు ఇప్పుడు శాస్త్రీయంగా పరిశీలించబడి ఆధునిక వైద్యంతో కలిపి ప్రయోగాలుగా మారుతున్నాయి. ఇది భారతదేశానికి భవిష్యత్‌లో వృద్ధాప్య చికిత్సా కేంద్రంగా మారే అవకాశం కల్పిస్తోంది.మన శరీరంలో వ్యాధులు ఒకేసారి పెద్దదిగా తయారవ్వవు. వాటికి ముందు కొన్ని సూచనలు కనిపిస్తాయి. అయితే మనం వాటిని గమనించకపోవడం, లేదా ఆలస్యం కావడం వల్ల వ్యాధి తీవ్రమవుతుంది. కానీ ఇప్పుడు శాస్త్ర విజ్ఞానం అంతింతగా అభివృద్ధి చెందడంతో, వ్యాధులను ముందుగానే గుర్తించే శక్తి మనకు లభిస్తోంది.

ప్రస్తుతం మన శరీరంలో ఉన్న లక్షలాది జీవకణాలను విశ్లేషించే పరికరాలు అభివృద్ధి చెయ్యబడ్డాయి. ఇవి ప్రతి కణం ఎలా పనిచేస్తోంది, దేనిలో సమస్య ఉంది, ఎక్కడ రుగ్మతలు ఏర్పడుతున్నాయి అనే వివరాలను ముందుగానే తెలుసుకోగలవు. దీని ద్వారా వ్యాధి మొదలయ్యే దశలోనే తగిన చికిత్సను మొదలుపెట్టే అవకాశం కలుగుతుంది.

ఈ విధానంలో ఒక ముఖ్యమైన ప్రక్రియ, ఆరోగ్యకరమైన కణాలను శరీరంలోకి ప్రవేశపెట్టడం. ఉదాహరణకు, హృదయానికి సంబంధించిన కణాలు పాడైపోతే, ఆరోగ్యంగా ఉన్న కణాలను తయారు చేసి, వాటిని శరీరంలోకి ప్రవేశపెట్టి, పాడైన కణాలను భర్తీ చేస్తారు. ఇది గుండె జబ్బులకు అద్భుతమైన చికిత్సగా మారుతోంది.అలాగే, కొన్ని కణాలు క్యాన్సర్ లాంటి వ్యాధులకు బలవుతుంటే, శరీరం వాటిని నాశనం చేయలేక పోతుంది. అయితే ఇప్పుడు, శరీరంలోని రోగ నిరోధక కణాలను శక్తివంతంగా మార్చడం ద్వారా, క్యాన్సర్ కణాలను ఎదుర్కొనే శక్తిని పెంచుతున్నారు. దీని వల్ల శస్త్రచికిత్స లేకుండా, ఇతర వైద్యం లేకుండానే వ్యాధిని నివారించే అవకాశం లభిస్తోంది.ఈ విధానాన్ని "కణ చికిత్స" అని పిలుస్తారు. ప్రపంచంలోని చాలా దేశాలు ఇప్పటికే దీన్ని ఉపయోగించేందుకు మొదలు పెట్టాయి. అమెరికా, జపాన్, ఇజ్రాయెల్, జర్మనీ వంటి దేశాల్లో ఇది సాధారణంగా అందుబాటులోకి వస్తోంది. కొన్ని దేశాల్లో ఇది ఇప్పటికే ప్రయోగాత్మక దశలో ఉంది కానీ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి.

మన భారతదేశంలో కూడా ఈ రంగంలో విశేష పురోగతి కనిపిస్తోంది. పెద్ద వైద్య సంస్థలు, పరిశోధన కేంద్రాలు, ప్రభుత్వ శాస్త్రీయ సంస్థలు కలిసి వ్యాధులను ముందుగానే గుర్తించే పరికరాలు అభివృద్ధి చేస్తున్నాయి. వాటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలు ముందుగా తీసుకునే అవకాశం ఏర్పడుతోంది.ఇవన్నీ కలిపి చూస్తే, మన శరీరాన్ని ముందుగానే పరీక్షించి, వ్యాధులకు తలెత్తే అవకాశాన్ని తగ్గించడం ద్వారా జీవితం మరింత ఆరోగ్యంగా, దీర్ఘకాలంగా మారుతుంది. ఇది మానవ జీవన కాలాన్ని పెంపొందించే మరో ప్రధాన మార్గంగా నిలుస్తోంది.

ప్రపంచవ్యాప్త పరిశోధనలు:

ప్రపంచంలో వివిధ దేశాలు దీర్ఘాయుష్షు సాధించడంలో పెద్దగా ముందుకెళున్నాయి. ఆ రంగంలో అమెరికా, జపాన్, ఇజ్రాయెల్, జర్మనీ, చైనా వంటి దేశాలు ముందుండగా, ఇటీవల భారతదేశం కూడా కీలక అడుగులు వేస్తోంది.

అమెరికా దేశం అధునాతన వైద్యశాస్త్రం, నూతన సాంకేతికతలను వేగంగా అవలంబించి, కణాల పరిశోధన, జన్యు సవరణ, కృత్రిమ మేధస్సు (కంప్యూటర్ సహాయం) వంటి రంగాల్లో ముంగిట ముందుంది. అటు వైద్య నిధుల అధిక వినియోగం, పరిశోధన కేంద్రాల సంఖ్య ఎక్కువగా ఉండటం కారణంగా, దీర్ఘాయుష్షు కోసం కొత్త వైద్య పద్ధతులు అక్కడ త్వరగా అభివృద్ధి చెందుతున్నాయి.

జపాన్ దేశం ప్రపంచంలోనే సగటు ఆయుర్దాయం ఎక్కువగా ఉన్న దేశాలలో ఒకటిగా ఉంది. అక్కడి ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం, నియమిత వ్యాయామం, మానసిక సమతౌల్యం పాటించడం ద్వారా వృద్ధాప్య లక్షణాలను ఆలస్యంగా అనుభవిస్తున్నారు. దేశంలోనే గట్టిగానే ఉన్న వైద్య రంగ పరిశోధనలు, ప్రత్యేకంగా వృద్ధాప్య నియంత్రణలో నూతన శాస్త్రీయ విధానాలు రూపొందుతున్నాయి.

ఇజ్రాయెల్ తన ఆర్థిక, సాంకేతిక శక్తిని బయోటెక్నాలజీ రంగంలోకి దారితీసి, కణాల, జన్యు పరిశోధనలో అద్భుత పురోగతులు సాధించింది. అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంది. ఈ రంగంలో గట్టి పెట్టుబడులు పెట్టి, అనేక ప్రయోగాలు విజయవంతం చేయబడుతున్నాయి.

జర్మనీ మరియు చైనా కూడా అధునాతన వైద్య సాంకేతికత, పరిశోధనలకు మద్దతు ఇస్తూ, దీర్ఘాయుష్షు సాధించడంలో కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా జన్యు సవరణ, కణ చికిత్సలపై గట్టి శ్రద్ధ ఇచ్చి, ఆ రంగాల్లో కొత్త పరిజ్ఞానాన్ని తయారుచేస్తున్నారు.

ఇవి కాకుండా, మన భారతదేశం కూడా దీర్ఘాయుష్షు సాధనలో పోటీకి దిగింది. ఐసిఎంఆర్, ఏఐఐఎంఎస్, సిఎస్ఐఆర్ వంటి ప్రధాన శాస్త్ర, వైద్య సంస్థలు ఆధునిక పరిశోధనలను సాగిస్తున్నాయి. ఆయుర్వేద సంప్రదాయాన్ని ఆధునిక వైద్యంతో కలిపి, వృద్ధాప్య నియంత్రణ పథకాలను రూపొందిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న పరిశోధన కేంద్రాలు కొత్త పద్ధతులను రూపొందించి, జనసామాన్యానికి అందుబాటులోకి తెస్తున్నాయి.

ఈ దేశాలు కలిసి పనిచేస్తూ, ప్రపంచవ్యాప్తంగా దీర్ఘాయుష్షు సాధించడానికి కావలసిన ఆధునిక సాంకేతికతలను అభివృద్ధి చేస్తున్నారు. అంతర్జాతీయ అవగాహన పెరుగుతూ, జాతీయ స్థాయిలో సరైన పెట్టుబడులు పెరుగుతున్నాయి. దీర్ఘ జీవితం సాధించడంలో సమష్టిగా ముందుకు సాగుతున్నారు.

భారతదేశం శతాబ్దాల సంప్రదాయ వైద్య పరిజ్ఞానం కలిగి ఉంది. ఆయుర్వేదం, యోగా, సిద్ధ సాంప్రదాయాలు వృద్ధాప్యాన్ని ఆలస్యంగా చేయడంలో సహాయపడతాయని అనేక శతాబ్దాలుగా చెప్పబడుతున్నవి. ఈ సంప్రదాయాల ఆధారంగా భారతదేశంలో సాంప్రదాయ వైద్య విధానాలు ఇంకా బలంగా కొనసాగుతున్నాయి.

ఇప్పటికీ ఆధునిక శాస్త్రం, సాంకేతికతను అనుసరించి, భారతదేశంలోని వైద్య, శాస్త్ర పరిశోధనా సంస్థలు దీర్ఘాయుష్షు సాధనలో ముందడుగు వేస్తున్నాయి. ఐసిఎంఆర్, సిఎస్ఐఆర్, ఏఐఐఎంఎస్ వంటి ప్రధాన కేంద్రాలు జన్యు సవరణ, కణ పరిచర్య, జీవకణజాలం అధ్యయనం, ఆహార నియంత్రణ తదితర రంగాల్లో విశేషమైన పరిశోధనలు జరుపుతున్నాయి.దేశంలో అనేక యువ శాస్త్రవేత్తలు, పరిశోధకులు అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసనీయమైన విజయం సాధిస్తున్నారు.

ఆయుర్వేద సంప్రదాయాన్ని ఆధునిక వైద్యంతో సమన్వయం చేసేందుకు కొత్త పద్ధతులను అభివృద్ధి చేస్తున్నారు. దీర్ఘాయుష్షు కోసం ప్రభుత్వ రంగంలోనూ, ప్రైవేట్ రంగంలోనూ పెట్టుబడులు పెరుగుతున్నాయి.భారతదేశంలో ఆరోగ్యంపై అవగాహన పెరుగుతుండడం, జీవనశైలి మెరుగుపడడం వలన సగటు ఆయుర్దాయం కూడా క్రమంగా పెరుగుతోంది. ఈ మార్పులు, కొత్త సాంకేతికతల సమీకరణంతో భవిష్యత్తులో 120–150 సంవత్సరాల జీవితం సాధ్యం అవుతుంది అన్న ఆశలు జన్మిస్తున్నాయి.

కానీ దీర్ఘాయుష్కు సాధించడంలో కేవలం శాస్త్ర సాంకేతికతే కాదు, మానసిక శాంతి, సంతృప్తి, సామాజిక బంధాలు, శారీరక శ్రేయస్సు కూడా అత్యంత కీలకమైన అంశాలు. అందుకే మన సంప్రదాయ విలువలు, ఆరోగ్య సంరక్షణ, ఆహార నియమాలు అన్నీ కలిసిపోతేనే నిజమైన దీర్ఘజీవిత లక్ష్యం సాకారం అవుతుంది.

# 'బ్లూ ఎకానమీ'తో దేశ సుస్థిరాభివృద్ధి

-ఫిరోజ్ ఖాన్
9640466464

2030 నాటికి భారత భవ్య వెలుగులకు ముఖ్యమైన 6వ అంశంగా 'బ్లూ ఎకానమీ (నీలి ఆర్థిక వ్యవస్థ)' దోహదపడాలని భారత ప్రభుత్వ 'సైన్స్, టెక్నాలజీ, ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ' లక్ష్యంగా నిర్ణయించుకోవడం ముదావహం. 2010లో 'గుంటర్ పౌలీ' రచించిన 'ది బ్లూ ఎకానమీ: 10 ఇయర్స్, 100 ఇన్నొవేషన్స్, 100 మిలియన్ జాబ్స్' అనే పుస్తకం ద్వారా బ్లూ ఎకానమీ గూర్చి ప్రస్తావన చేశారు. ప్రపంచవ్యాప్తంగా సముద్ర జలాలు సాలీనా 5 ట్రిలియన్ల అమెరికన్ డాలర్ల వ్యాపారం చేయడం జరుగుతున్నదని, 2032 నాటికి 10 ట్రిలియన్లకు చేరుతుందని అంచనా వేస్తున్నారు. విశ్వవ్యాప్తంగా 350 మిలియన్ల ప్రజలు మత్స్య పరిశ్రమతో జీవనోపాధి పొందుతున్నారు. 2025 నాటికి 34 శాతం ముడి చమురు తీరప్రాంతాల ద్వారా లభిస్తుంతుందని అంచనా. ఆక్వాకల్చర్ పరిశ్రమ ద్వారా 50 శాతం సముద్ర ఆహారం దొరుకుతున్నదని విశ్లేషిస్తున్నారు. మత్స్య పరిశ్రమ ఉత్పత్తులు పెంచడానికి చేస్తున్న ప్రయత్నాలను "నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్"గా పిలుస్తారు.

బ్లూ ఎకానమీ అనగా: దేశ ఆర్థికాభివృద్ధి పెరుగుదల, జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆరోగ్యకర సముద్ర జీవ వ్యవస్థలు వంటి లక్ష్యాలను అధిగమించడానికి సముద్ర వనరులను సుస్థిరాభివృద్ధికి వినియోగించడాన్ని 'నీలి ఆర్థిక వ్యవస్థ లేదా బ్లూ ఎకానమీ' అని నిర్వచిస్తారు. సముద్రాల ఆరోగ్యాన్ని రక్షించుకుంటూనే మహా సాగరాల వనరులను మానవాళి సుస్థిరాభివృద్ధికి, ఉత్పత్తులను పెంచకపోవడానికి "బ్లూ ఎకానమీ" దోహదపడుతుంది. సమాజాభివృద్ధికి సుస్థిర సముద్ర శక్తిని వినియోగించడం, మత్స్యపరిశ్రమ ఉత్పత్తులను పెంచుకోవడం, సముద్ర ఉపరితల రవాణాను సమర్థవంతంగా వాడుకోవడం, సముద్ర తీరాలను పర్యాటక పరిశ్రమలుగా వాడుకోవడం, కార్బన్ ఉద్గారాలను సముద్ర జలాలు శోషణం చేసుకోవడం, వ్యర్థ జలాల నిర్వహణ లాంటి అంశాలు బ్లూ ఎకానమీ పరిధిలోకి వస్తాయి. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు కలిగేలా సముద్రాలను, తీరప్రాంతాలను సమర్థవంతంగా, నవ్య ఆవిష్కరణలతో పర్యావరణ హితంగా వినియోగించుకోవడమే బ్లూ ఎకానమీ అని అర్థం చేసుకోవాలి.

బ్లూ ఎకానమీ అవసరం: ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో 14వ అంశంగా 'సుస్థిరాభివృద్ధిలో సముద్ర వనరులు' అనబడే విషయాన్ని తీసుకున్నారు. భూగోళ ఉపరితలంలో 75 శాతం జలాలతో ఆక్రమించబడి, 97 శాతం జలం సముద్రాల రూపంలోనే ఉండడం మనకు తెలుసు. ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌లో 30 శాతం వరకు సముద్రాలు శోషణం చేసుకుంటూ జీవ వ్యవస్థను కాపాడుతూ భూతాపాన్ని తగ్గిస్తున్నాయి. ప్రపంచ జిడిపీలో 3-5 శాతం సముద్ర వనరుల నుంచే రావడం జరుగుతున్నది. ఆదాయ వనరులుగా, ఉద్యోగ ఉపాధులను కల్పిస్తూ మానవాళి జీవన ప్రమాణాలు పెరగడానికి సముద్రాలు సహకరిస్తున్నాయి. ఆహార భద్రతకు, తరగని శక్తి ఉత్పత్తులకు, నూతన ఔషధాల తయారీకి, ప్రోటీన్ ఆహారం అందించడానికి, సముద్ర గర్భం లోంచి ఖనిజ లవణాలను పొందడానికి, దేశ భద్రతకు సముద్ర వనరులు ఉపకరిస్తున్నాయి. రాబోయే రోజుల్లో సముద్రాలను 'సన్‌రైజ్ సెక్టార్'గా కూడా పరిగణించడం జరుగుతుందని ఆశిస్తున్నారు.

బ్లూ ఎకానమీని ప్రభావితం చేసే అంశాలు: చమురు అక్రమ రవాణా, ప్రమాదకర ఆయుధాల రవాణా, సముద్రాలు ఉగ్రవాద కేంద్రాలుగా మారడం, మానవ అక్రమ రవాణా, స్మగ్లింగ్ లాంటి అంశాలు సముద్ర జలాలతో ముడిపడి ఉంటాయి. ప్రతి ఏట సునామీలు, తుఫాన్లు, హరికేన్లు, టైకూన్స్ లాంటి ప్రకృతి విపత్తులతో లక్షల మానవాళి ఉపాధిని కోల్పోతున్నారు. మానవ ప్రేరేపిత చమురు లీకేజ్, వాతావరణ మార్పులతో సముద్ర ఆరోగ్యం దెబ్బ తింటున్నది. వాతావరణ ప్రతికూల మార్పులతో సముద్ర ఉష్ణోగ్రతలు, ఆమ్ల గుణం, జల ప్రాణుల మనుగడ సమస్యలు లాంటివి పెరగడం నిరంతరం జరుగుతూనే ఉందని మరువరాదు. మురికి నీరు, వ్యవసాయ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలతో కలిసి తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్ర వనరులను స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగం చేయడంతో మహా సముద్రాల సహజ ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నట్లు గమనిస్తున్నాం.

భారత్‌లో నీలి విప్లవం: భారత ప్రభుత్వం 'నీలి విప్లవం లేదా బ్లూ రెవల్యూషన్' పేరుతో సముద్ర ఆహారం, ఆక్వాకల్చర్ పరిశ్రమలను పెంచడానికి 'నీలి కాంతి మిషన్'ను 7వ పంచవర్ష ప్రణాళికలో (1985-90) ప్రవేశ పట్టడం జరిగింది. మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తూ మత్స్యకార వర్గాన్ని కాపాడే ప్రయత్నాన్ని 'నీలి విప్లవం' పేరుతో తీసుకోవడం జరిగింది. ఇండియాలో ఆక్వాకల్చర్ పరిశ్రమ ప్రతి ఏట గణనీయంగా పెరగడం గమనించబడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవ వ్యవస్థ భద్రత, సుస్థిరాభివృద్ధి దిశగా నీలి విప్లవ అడుగులు పడడం హర్షదాయకం.

-తరువాయి భాగం మంగళవారం

# బిజినెస్

## ప్రైమ్ డేలో బిజినెస్ వినియోగదారులకు భారీ తగ్గింపులు

అమెజాన్ బిజినెస్ ఈ ఏడాది జూలై 12 నుంచి 14 వరకు నిర్వహించే ప్రైమ్ డే సందర్భంగా వ్యాపార వినియోగదారులకు ప్రత్యేక డీల్స్‌ను అందిస్తోంది. ఈ 72-గంటల షాపింగ్ ఉత్సవంలో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, హెడ్‌ఫోన్లు, ప్రింటర్లు, ఎలక్ట్రానిక్స్, ఆఫీస్ ఫర్నిచర్, కిచెన్ అప్లయెన్సెస్‌లు, ఇండస్ట్రియల్ సప్లైస్‌పై 80% వరకు డిస్కౌంట్, బల్క్ ఆర్డర్లపై 20% అదనపు తగ్గింపు లభిస్తుంది. ప్రీపెయిడ్ ఆర్డర్లపై రూ.9,999 వరకు క్యాష్‌బ్యాక్ కూడా పొందవచ్చు. డెల్, ఏసర్, షియోమీ, శాంసంగ్ ట్యాబ్లెట్లపై భారీ తగ్గింపులు ఉన్నాయి. జేబీఎల్ స్పీకర్లు, బోట్ హెడ్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు సైతం భారీ తగ్గింపుతో లభ్యమవుతున్నాయి. తక్కువ ధరలతో ఓరియంట్ ఫ్యాన్లు, ఏగారో స్క్రబ్బర్లు, పిజన్ కెటిల్స్ వంటి గృహోపయోగ పరికరాలు కార్యాలయ గిఫ్టింగ్‌కు మిన్సు, సెల్లెల్ ఆఫీస్ కుర్చీలు, డీజెఐ జింబల్స్, క్యూబో సెక్యూరిటీ కెమెరాలు వంటి ఆఫీస్ అవసరాలపై మంచి డీల్స్ అందుబాటులో ఉన్నాయి. ఇండస్ట్రియల్ సప్లైస్‌లో స్టాన్లీ సాకెట్ సెట్లు, బోష్ బ్లోవర్లు లాంటి వర్కటూల్స్‌పై 60% వరకు తగ్గింపు, బల్క్ కొనుగోళ్లపై 80% వరకు ఆదా చేసే అవకాశం ఉంది. అన్ని రకాల సంస్థలకు తక్కువ ధరలకు అధిక విలువ లభించేలా అమెజాన్ బిజినెస్ ఈ ప్రైమ్ డేను ఒక మంచి మైలురాయిగా మార్చుతోంది. ఈ ప్రైమ్ డే డీల్స్‌ను సద్వినియోగం చేసుకుని వ్యాపార వినియోగదారులు తమ ఆఫీస్ అవసరాలపై భారీగా ఆదా చేయవచ్చు. అమెజాన్ బిజినెస్ ద్వారా ఆర్డర్ చేసే సంస్థలకు జీఎస్టీ ఇన్వాయిస్ లాభం, బల్క్ బై డిస్కౌంట్లు, మరియు బిజినెస్-ఫ్రెండ్లీ డెలివరీ అప్షన్లు లభిస్తాయి. మూడు రోజుల పాటు సంవత్సరానికి ఒకసారి మాత్రమే లాంటి ఈ డీల్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలను అమెజాన్ వ్యాపారం ప్లాట్‌ఫారంలో పొందవచ్చు. వ్యాపార విక్రయదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఆఫర్లు వారి ఖర్చులను తగ్గించడమే కాక, ప్రీమియం ఉత్పత్తులను చౌకగా పొందే అవకాశాన్ని కల్పిస్తున్నాయి.

## అమెజాన్ ప్రైమ్ డేలో గ్రిప్ట్ గ్లోబల్ టెక్ ఆవిష్కరణలు

అమెజాన్ ప్రైమ్ డే కోసం భారతదేశంలో ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆ అమెజాన్ ప్రైమ్ డే రానే వచ్చే సింది. ఇప్పుడు ఈ అమెజాన్ ప్రైమ్‌లో భారతదేశంలో గ్లోబల్ బ్రాండ్ విస్తరణకు సిద్ధంగా ఉన్న గ్రిప్ట్, భారతీయ ఇంటి అవసరాలకు కావాల్సిన ఉత్పత్తులను అమెజాన్ ప్రైమ్ డే లో అందుబాటులో ఉంచింది. భారతీయ వినియోగదారులకు అత్యాధునిక అంతర్జాతీయ ఉత్పత్తులను అందించడం ద్వారా ప్రసిద్ధి చెందిన గ్రిప్ట్, గ్లోబల్ టెక్ బ్రాండ్ ప్రీమియం లైనప్‌ను హైలైట్ చేస్తోంది. ఒక్కో ఒక్క ఉత్పత్తి భారతీయ వినియోగదారులు ఎలా ఉపయోగిస్తారు, ఎలా శుభ్రం చేస్తారు, లాంటి అంశాలతో కనెక్ట్ అయ్యే విధంగా రూపొందించింది. ఈ సందర్భంగా గ్రిప్ట్ సహ వ్యవస్థాపకుడు & సీఈఓ సాగర్ మోహతా మాట్లాడుతూ, "గ్రిప్ట్ లో, ప్రపంచ ఆవిష్కరణలను భారతీయ అవసరాల కోసం అనుసంధానం చేయడం మా లక్ష్యం. స్థానిక సేవ, నమ్మకమైన డెలివరీ మరియు బలమైన అమ్మకాల తర్వాత అందించే మద్దతుతో భారతీయ వినియోగదారులకు ప్రీమియం అంతర్జాతీయ ఉత్పత్తులను అందించాలని మేం అనుకుంటున్నాం. అందుకే అమెజాన్ ప్రైమ్ డే సరైన క్షణం. మేము కేవలం ఒప్పందాలను అందించడం లేదు - మేము ప్రపంచ స్థాయి అనుభవాలను అందిస్తున్నాము." అని అన్నారు

## టాటా మోటార్స్ ఈవీలకు హెచ్ వి బ్యాటరీ లైఫ్ టైమ్ వారంటీ




ముంబై: భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహన స్వీకరణకు అడ్డంకులను తొలగించడానికి దాని స్థిరమైన ప్రయత్నాలలో భాగంగా, భారతదేశ ఎలక్ట్రిక్ వాహన విప్లవంలో అగ్రగామి మరియు దేశంలోని ప్రముఖ ఎస్‌యువి తయారీదారు అయిన టాటా మోటార్స్ కర్వ్ ఈవీ ఎస్‌యువి కూపే మరియు నెక్సాన్.ఈవీ 45 కిలోవాట్ లకు లైఫ్‌టైమ్ హెచ్ వి బ్యాటరీ వారంటీని ప్రవేశపెట్టినట్లు ప్రకటించింది. లైఫ్‌టైమ్ హెచ్‌వి బ్యాటరీ వారంటీ ప్రయోజనం గురించి మాట్లాడుతూ, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ వివేక్ శ్రీవత్స మాట్లాడుతూ, "ప్రీమియం ఈవీ టెక్నాలజీని ప్రజాస్వామ్యీకరించడం ద్వారా, ఈవీ కేటగిరీ ఘాతాంక వృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో మేము ముఖ్యమైన పాత్ర పోషించాము. ఈ వృద్ధి వెనుక ఉన్న కీలకమైన అంశాలలో ఒకటి ఆందోళన లేని యాజమాన్య అనుభవం కోసం కస్టమర్ల అంచనాలను స్థిరంగా అధిగమించడం. కర్వ్ ఈవీ ఎస్‌యువి కూపే మరియు నెక్సాన్.ఈవీ 45 కిలోవాట్ యొక్క అన్ని కస్టమర్ల కోసం లైఫ్‌టైమ్ హెచ్‌వి బ్యాటరీ వారంటీ సొల్యూషన్‌ను ప్రవేశపెట్టడంతో ఈ భావనను మరింత విస్తరించడానికి మేము గర్విస్తున్నాము. ఈ అపూర్వమైన హామీని అందించడం ద్వారా, ప్రతి టాటా.ఈవీ కొనుగోలుదారుని నిజంగా నిర్లక్ష్యంగా, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న యాజమాన్య ప్రయాణాన్ని మేము ప్రారంభిస్తున్నాము." అన్నారు.

## జీ తెలుగు లో 14నుంచి జయం



హైదరాబాద్: ప్రోమోలు ఇప్పటికే చాలా సంచలనం సృష్టిస్తున్న జీ తెలుగు లో జయం జూలై 14న ప్రీమియర్ అయి, ప్రతి సోమవారం నుండి శనివారం రాత్రి 8 గంటలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా జూలై 11న హైదరాబాద్లో జయం ప్రెస్ కాన్ఫరెన్స్ జరిగింది. అక్కడ షో యొక్క మొత్తం తారాగణం మరియు సిబ్బంది దానిలో భాగమయ్యారు. ఈ సమావేశంలో, ప్రధాన నాయకులు తమ రాబోయే షో గురించి మాట్లాడారు, మీడియాతో సంభాషిస్తూ, తమ పాత్రలకు ప్రాణం పోశారు. ఈ షో ప్రారంభం గురించి జయం నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం చాలా ప్రత్యేకమైనది మరియు దానికంటూ ఒక ప్రత్యేకమైన కథ. ఈ షోలో బాక్సింగ్ కోచ్గా నా పాత్ర గతంలో నేను పోషించిన ఏ పాత్ర కంటే చాలా భిన్నంగా ఉంటుంది మరియు రుద్రుడిగా నన్ను నేను మీకు పరిచయం చేసుకోవడానికి చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఈ షోలో మేము మా హృదయాలను కుమ్మరించాము మరియు మా ప్రేక్షకులు దీనిని ఆస్వాదిస్తారని మరియు దీనిని విజయవంతం చేయడానికి ఈ కొత్త ప్రయాణంలో మాతో చేరతారని మేము నిజంగా నమ్ముతున్నాము." అన్నారు.

## ఏటీజీసీ బయోటెక్ 'ఇన్నోవేషన్ లీడర్షిప్ అవార్డు 2025'




భారతీయ వ్యవసాయ ఆవిష్కరణలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఏటీజీసీ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్కు ప్రతిష్టాత్మక 'ఇన్నోవేషన్ లీడర్షిప్ అవార్డు 2025' లభించింది. న్యూఢిల్లీలో 'అగ్రికల్చర్ టుడే' నిర్వహించిన ప్రతిష్టాత్మక 'అగ్రికల్చర్ లీడర్షిప్ కాన్క్లేవ్'లో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. సదాశివం అధ్యక్షతన గల జాతీయ అవార్డుల కమిటీ ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఐపీ-ఆధారిత, బయోఈ3-అలైన్డ్ బయోమ్యానుఫ్యాక్చరింగ్లో ఏటీజీసీ చూపిన మార్గదర్శక పాత్రను ఇది గుర్తిస్తుంది. సింథటిక్ బయాలజీ, మెటీరియల్ సైన్స్ ఆధారంగా అల్ట్రా-లో-డోస్, నీరు లేని, అవశేష రహిత పంట సంరక్షణ దిశగా సంస్థ సాధించిన పరివర్తనాత్మక పురోగతిని ఇది స్పష్టం చేస్తుంది. 26 పేటెంట్లు, 50కి పైగా వాణిజ్య దశలో ఉన్న ఉత్పత్తులతో ఏటీజీసీ భారతదేశాన్ని ప్రపంచ బయోటెక్నాలజీ శక్తి కేంద్రంగా, వాతావరణ స్థితిస్థాపక వ్యవసాయంలో బయోఈ3-కంప్లైంట్ గా మారుస్తోంది. అవార్డు అందుకుంటున్న సందర్భంగా ఏటీజీసీ బయోటెక్ చైర్మన్, ఎండీ డాక్టర్ మార్కండేయ గొరంట్ల, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వి.బి. రెడ్డి మాట్లాడుతూ... "ఈ అవార్డు భారతీయ సైన్స్ సామర్థ్యాన్ని చాటి చెబుతోంది. డీప్-టెక్ ఆవిష్కరణను గౌరవించిన అగ్రికల్చర్ టుడేకు, మా ప్లాట్ఫామ్ను బెంచ్ నుండి ఫీల్డ్కు, గ్రాముల నుండి ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన బీఐఆర్ఏసీ, డీబీటీ, డీఎస్టీ సంస్థలకు హృదయపూర్వక కృతజ్ఞతలు" అని పేర్కొన్నారు.

## పదేళ్లు పూర్తి చేసుకున్న చైనీస్ వోక్,




ముంబై: దేశీ చైనీస్ దిగ్గజం చైనీస్ వోక్, ఆహారప్రియులు తమకిష్టమైన రుచులను ఆస్వాదించే ధోరణిని సరికొత్తగా పునర్నిర్వచిస్తూ పదేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. 2015లో ఒకే ఒక్క ఔట్లెట్తో ప్రారంభించి నేడు 35 పైగా నగరాల్లో 240 పైచిలుకు స్టోర్సికి విస్తరించి కీలక మైలురాయిని అధిగమించింది. గ్లోబల్ క్యూఎస్ఆర్ దిగ్గజాలు ఆధిపత్యం చలాయిస్తున్న సమయంలో చైనీస్ వోక్ స్థానిక బ్రాండ్గా తెరపైకి వచ్చింది. దేశీ చైనీస్ విభాగ రూపు రేఖలు మారుస్తోంది. భారత్లో విస్తరిస్తున్న క్యూఎస్ఆర్ విభాగంలో ఒక ప్రబల శక్తిగా ఎదిగింది. వినియోగదారుల ప్రాధాన్యతలను అర్థం చేసుకుని, మెనూ ఇన్నోవేషన్, స్టోర్ ఫార్మాట్లు, ప్రాంతీయంగా విస్తరణ మొదలైన అన్ని అంశాల్లోనూ బ్రాండ్ గత దశాబ్దకాలంగా పటిష్టంగా మారింది. "ఈ మైలురాయి ఏదో ఆషామాషీ అంకె కాదు. సంస్కృతిపై లోతైన అవగాహనతో, నాణ్యతపై చిత్తశుద్ధితో ఎదిగిన ఒక దేశీ బ్రాండ్, దేశీయంగా అత్యంత పోటీ ఉండే క్యూఎస్ఆర్ విభాగానికి నేతృత్వం వహిస్తూ, అంతర్జాతీయంగా భారతీయ క్యూఎస్ఆర్ బ్రాండ్లకు కొత్త ప్రమాణాలను నెలకొల్పగలదనడానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది. వచ్చే దశాబ్దకాలంలో దేశం నలుమూలలా, అలాగే అంతర్జాతీయంగానూ దేశీ చైనీస్ను పునర్నిర్వచిస్తూ, మరింతగా విస్తరిస్తాం" అని లెనెక్సిస్ ఫుడ్వర్క్స్ ఫౌండర్, డైరెక్టర్ ఆయుష్ మధుసూదన్ అగ్రవాల్ తెలిపారు.

# టాటా ట్రస్ట్స్ ప్రజారోగ్య అవగాహన



కొన్నిసార్లు, ఒక మహిళ పోరాడే అత్యంత కష్టతరమైన పోరాటాలలో ఒకటి తనతో తాను పోరాడే పోరాటాలలో ఒకటి - సందేహం, నిశ్శబ్దం మరియు తనను తాను ముందు ఉంచుకోవడానికి సంకోచం. టాటా ట్రస్ట్స్ ప్రజారోగ్య అవగాహన ప్రచారం, 'ఖుద్ సే జీత్', ఈ నిశ్శబ్ద సంఘర్షణను సంగ్రహిస్తుంది, మహిళలు సకాలంలో గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని మరియు వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని కోరుతుంది.

టాటా ట్రస్ట్స్ - గత సంవత్సరంలో జార ండ్, ఆంధ్రప్రదేశ్, ఒడిశా మరియు మహారాష్ట్రలలో రాష్ట్ర ప్రభుత్వాలు మరియు భాగస్వాముల సహకారంతో 26,000 కి పైగా గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్లను నిర్వహించడం ద్వారా - లోతైన అంతర్దృష్టులను వెలికితీసింది, మహిళలు సహాయం అందుబాటులో ఉన్నప్పటికీ, సహాయం కోరకుండా ఉంచే భావోద్వేగ మరియు సామాజిక అడ్డంకులను వెల్లడించింది. ఈ సెషన్లో టాటా మెమోరియల్ సెంటర్లోని క్యాన్సర్ ఎపిడెమియాలజీ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గౌరవి మిశ్రాబీ టాటా మెమోరియల్ హాస్పిటల్లో సైకో-ఆంకాలజిస్ట్ డాక్టర్ సవితా గోస్వామిబీ మరియు క్యాన్సర్ బాధితురాలు మరియు వి కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వందన గుప్తా పాల్గొన్నారు.

ఈ సెషన్ను టాటా క్యాన్సర్ కేర్ ఫౌండేషన్ మెడికల్ ఆపరేషన్స్ హెడ్ డాక్టర్ రుద్రదత్త శ్రోత్రియ మోడరేట్ చేశారు, ఆయన ఇలా వ్యాఖ్యానించారు, "భారతదేశంలో గర్భాశయ క్యాన్సర్ అంచనా భారం 1.5 మిలియన్ డిసేబిలిటీ-అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్స్ , తక్కువ అవగాహన మరియు యాక్సెస్ ఉన్న విభాగాలలో 30%-%65 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో అత్యధిక ప్రభావం ఉంది. ప్రధాన సవాళ్లు తక్కువ అవగాహన మరియు నిరోధం: ప్రారంభ లక్షణాలను అనుభవించే మహిళలు వాటిని గర్భాశయ క్యాన్సర్తో అనుసంధానించరు మరియు అలా చేసేవారు సిగ్గు లేదా భయం కారణంగా చర్యను ఆలస్యం చేయవచ్చు. లక్షణాలు లేనప్పుడు కూడా ప్రమాదం ఉంటుందని చాలామందికి తెలియదు, ఇది స్క్రీనింగ్ను చాలా ముఖ్యమైనదిగా చేస్తుంది. అవగాహన పెంచడం ద్వారా మరియు గర్భాశయ క్యాన్సర్ చుట్టూ ఉన్న సంభాషణను మార్చడానికి చర్యలు తీసుకోవడం ద్వారా, మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి అధికారం కలిగి ఉన్నారని భావించే సంస్కృతిని పెంపొందించాలని మేము ఆశిస్తున్నాము." అన్నారు

# బహుళ భాషల్లో సిడిఎస్ఎల్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ అవగాహన

ముంబై: ఇన్వెస్టర్లలో అవగాహనను పెంపొందించేందుకు సిడిఎస్ ఎల్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ కొత్తగా 12 భాషల్లో సమగ్రమైన కంటెంట్తో ఆన్లైన్ ప్లాట్ఫాంను ఆవిష్కరించింది. సెక్యూరిటీస్ మార్కెట్ల కాన్సెప్టులను సరళతరంగా తెలయజేస్తూ, బాధ్యతాయుతంగా పెట్టుబడులు పెట్టే ధోరణిని ప్రోత్సహించేలా ఈ వెబ్సైట్ రూపొందించబడింది. 2025 జూలై 07న సీడీఎస్ఎల్ మరియు ఎన్ఎస్డీఎల్ ఇన్వెస్టర్ యాప్లో ఈ-వోటింగ్ సిస్టంపై ప్రాక్సీ అడ్వైజర్ సిఫార్సుల ఆవిష్కరణ సందర్భంగా, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్పర్సన్ శ్రీ తుహిన్ కాంత పాండే ప్రారంభించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని భావి ఇన్వెస్టర్ల నుంచి మొదలుపెట్టి తొలిసారిగా ఇన్వెస్ట్ చేస్తున్న వారి వరకు అన్ని వర్గాల ఇన్వెస్టర్లకు ఉపయోగపడేలా, ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించే దిశగా సీడీఎస్ఎల్ ఐపీఎఫ్ వెబ్సైట్ ఆవిష్కరణనేది ఒక కీలక ముందడుగు కాగలదు. ఇందులో సంక్లిష్టమైన పరిభాష లేకుండా సరళమైన ఆర్టికల్స్, లిస్టికల్స్, ఇన్ఫోగ్రాఫిక్స్ మొదలైనవి ఉంటాయి. ఇంగ్లీష్, హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, మరాఠీ, కన్నడ, మలయాళం, తమిళం, తెలుగు, ఒరియా, పంజాబీలాంటి 12 భాషల్లో ఈ ప్లాట్ఫాంలో కంటెంట్ ఉంటుంది.

"సిసలైన ఆర్థిక సమ్మిళితత్వం అంటే కేవలం వనరులను అందుబాటులో ఉంచడమే కాదు. పరిజ్ఞానాన్ని పెంపొందించడం ద్వారా సాధికారత కల్పించడం కూడా అని మేము విశ్వసిస్తాం. ఇది ఇన్వెస్టర్లలో ధీమాను పెంపొందించేందుకు, తగిన సమాచారంతో నిర్ణయాలు తీసుకోగలిగే ధోరణిని ప్రోత్సహిం చేందుకు, ఆత్మనిర్భర్ ఇన్వెస్టర్లను తీర్చిదిద్దాలన్న ఆకాంక్షకు అనుగుణంగా ఉంటుంది" అని సీడీఎస్ఎల్ ఐపీఎఫ్ సెక్రటేరియట్ సుధీష్ పిళ్లై తెలిపారు.

# తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణను కల్పించే బూస్టర్ డోసు



హైదరాబాద్ : టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ 6, 10 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీ బాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించి నప్పు డు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. హైదరాబాద్లోని పీడియాట్రిక్స్ కన్సల్టెంట్, డాక్టర్ ఎల్. నాగేశ్వర్రావు, ఎండి పీడియాట్రిక్స్ మాట్లాడుతూ" నాలుగు నుండి ఆరు సంవత్సరాల మధ్య, పిల్లలు పాఠశాల మరియు ఇతర ప్రదేశాలలో ఎక్కువ గా తమ తోటి వారిని కలుసుకోవటం తో పాటుగా పెద్ద సంఖ్య లో ప్రజలను కలుసుకోవటం చేస్తారు. ఆ పిల్లలకు చిన్నతనంలో అందించిన టీకాలు అందించే రోగనిరోధకత శక్తి తగ్గుతున్నందున ఈ దశ వైద్యపరంగా ముఖ్యమైనది. ఈ దశలో డిటిపి మరియు పోలియో బూస్టర్లను అందించడం వలన ఒకప్పుడు అధికంగా కనిపించిన ప్రమాదకర వ్యాధుల నుండి నిరంతర రక్షణ లభిస్తుంది." అని అన్నారు.

# కెఎల్‌హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌ల అత్యుత్తమ సామాజిక ప్రభావం




న్యూఢిల్లీ: కెఎల్హెచ్ హైదరాబాద్ కు చెందిన బాచుపల్లి మరియు అజీజ్నగర్ క్యాంపస్లు - కెఎల్ ఈఎఫ్ విశ్వవిద్యాలయం యొక్క విద్యా నైపుణ్యం మరియు సామాజిక బాధ్యత లక్ష్యాన్ని చురుకుగా ముందుకు తీసుకువెళుతున్నాయి. ఈ క్యాంపస్లు విద్యార్థులు, అధ్యాపకులు తరగతి గదికి మించి ఆరోగ్య సంరక్షణ పై అవగాహన నుండి సమాజ సహకారం , స్వచ్ఛంద సేవల వరకు విస్తరించి ఉన్న కార్యక్రమాలపై సహకార సంస్కృ తిని పెంపొందిస్తున్నాయి. ఈ తరహా ప్రయత్నాలు బాధ్యతాయుతమైన రీతిలో ప్రజలను మరియు దయగల నాయకులను రూపొందించ డంలో సంస్థ యొక్క శాశ్వత నిబద్ధతను బలోపేతం చేస్తాయి.

గర్వించదగ్గ క్షణంలో, కెఎల్హెచ్ బాచుపల్లి క్యాంపస్ యొక్క ఎన్ ఎస్ ఎస్ యూనిట్, హైదరాబాద్లో రక్తదాన శిబిరాలలో పాల్గొని ఎక్కువ యూనిట్ల రక్తం అందించిన అన్ని కళాశాలలలో అగ్రగామిగా నిలిచిన కళాశాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ క్యాంపస్ ఒకే శిబిరంలో 245 యూనిట్ల రక్తాన్ని సేకరించి, అత్యున్నత ప్రమాణాన్ని నెలకొల్పింది. కెఎల్హెచ్ బాచుపల్లి తరపున, కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగం నుండి శ్రీమతి జి. లావణ్య పి వి . నరసింహారావు ఛారిటబుల్ ట్రస్ట్ నుండి ఈ అవార్డును అందుకున్నారు. అదే సమయంలో, కెఎల్హెచ్ అజీజ్నగర్ క్యాంపస్ నుండి, డాక్టర్ ఎం .పి . మల్లేష్ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాలకు అందించిన తోడ్పాటు కు గానూ పి . వి . నరసింహారావు ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా సత్కరించబడ్డారు. క్యాంపస్ విజయవంతంగా 200 యూనిట్ల రక్తాన్ని సమీకరించింది. ప్రభావవంతమైన రీతిలో రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడంలో, విద్యార్థులు, సిబ్బందిలో సామాజిక బాధ్యత యొక్క బలమైన సంస్కృతిని పెంపొందించడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా, తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శాఖ ల మంత్రి నుండి డాక్టర్ మల్లేష్ ఈ అవార్డును అందుకున్నారు.

ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పొందటం పై , కెఎల్ఈఎఫ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ, "కెఎల్హెచ్ వద్ద, విద్య అంటే కేవలం విద్యావిషయక సాధన గురించి కాదు - ఇది ఉద్దేశ్యం మరియు సేవా భావాన్ని పెంపొందించడం గురించి అని మేము నమ్ముతున్నాము. ఇటువంటి గొప్ప ప్రయత్నాలు కరుణ , సమాజ నాయకత్వ స్ఫూర్తిని ప్రోత్సహిస్తాయి, ఆ సుగుణలానే ప్రతి విద్యార్థిలో మేము పెంపొందించడానికి ప్రయత్నిస్తున్నాము . ఈ దృక్పథాన్ని అర్థవంతమైన చర్యగా మార్చిన మా అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది పట్ల మేము గర్విస్తున్నాము.. " అని అన్నారు.

## స్క్రీన్ అకాడమీని ప్రారంభించిన స్క్రీన్

ముంబై : భారతీయ సినిమాలో కొత్త ప్రతిభను ప్రోత్సహించటమే లక్ష్యంగా మార్గదర్శక లాభాపేక్ష లేని కార్యక్రమం అయిన స్క్రీన్ అకాడమీని ఇండియన్ ఎక్స్ప్రెస్ గ్రూప్ మరియు స్క్రీన్ బుధవారం ప్రారంభించినట్లు ప్రకటించాయి. కేన్స్ మరియు ఆస్కార్ విజేతలు, గునీత్ మోంగా, పాయల్ కపాడియా , రెసుల్ పూకుట్టి మరియు ప్రముఖ స్క్రీన్ రైటర్ అంజుమ్ రాజబలి వంటి వారు మార్గదర్శకులుగా తమ సేవలను అందిస్తున్న ఈ అకాడమీ, అగ్రశ్రేణి చలన చిత్ర సంస్థ లతో కలిసి పనిచేయనుంది. లోధా ఫౌండేషన్ వ్యవస్థాపక పోషకుడు అభిషేక్ లోధా మద్దతుతో స్థాపించబడిన స్క్రీన్ అకాడమీ, వారి చలనచిత్ర పాఠశాలలు నామినేట్ చేసిన విద్యార్థులకు ఏటా పోస్ట్ గ్రాడ్యుయేట్ ఫెలోషిప్లను అందిస్తుంది. (దరఖాస్తు ప్రక్రియ వివరాల కోసం **%www.screenacademy.org%** ని సందర్శించండి).

మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ మాట్లాడుతూ "చిత్ర పరిశ్రమకు ముంబైతో విడదీయరాని అనుబంధం ఉంది. ది ఇండియన్ ఎక్స్ప్రె స్ గ్రూప్ ద్వారా లాభాపేక్షలేని స్క్రీన్ అకాడమీ ప్రారంభం గురించి తెలుసుకుని నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ అకాడమీ పెంపొందించడా నికి లక్ష్యంగా పెట్టుకున్న కొత్త చిత్రనిర్మాణ ప్రతిభ నుండి భారతీయ చలనచిత్ర పరిశ్రమ అపారమైన ప్రయోజనం పొందుతుందని నేను ఆశిస్తున్నాను " అని అన్నారు.

ది ఇండియన్ ఎక్స్ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయెంకా మాట్లాడుతూ " వినోదం మరియు సంస్కృతి రంగంలో శ్రేష్ఠతను సంస్థాగతీకరించే దిశగా ఒక సాహసోపేతమైన అడుగును స్క్రీన్ అకాడమీ సూచిస్తుంది. మేము శ్రేష్ఠతను వేడుక జరుపుకోవడమే కాకుండా ప్రతిభావంతులను చురుకుగా పెంపొందించే పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తాము" అని అన్నారు.

## కినెటిక్ గ్రీన్ మూడు కొత్త ఈ-స్కూటర్లతో విస్తరణ



పుణె : భారతదేశంలో ప్రముఖ ఈవీ తయారీ సంస్థ అయిన కినెటిక్ గ్రీన్, తన ఈ-టూ వీలర్ విభాగాన్ని మరింత విస్తరించేందుకు ప్రతిష్టాత్మక పథకాన్ని ప్రకటించింది. ఇప్పటికే విపణిలో విజయవంతమైన ఈ-లూనాతో మంచి గుర్తింపు పొందిన సంస్థ, వచ్చే 18 నెలలలో మూడు "బార్న్ ఎలక్ట్రిక్" స్కూటర్లను విడుదల చేయనుంది. వాటిలో మొదటిది కుటుంబ అవసరాలకు అనుకూలంగా రూపొందించిన స్టైలిష్ స్కూటర్, దీపావళి సమయానికి మార్కెట్లోకి రానుంది. ఈ ఫ్యామిలీ స్కూటర్ టీఎఫ్టీ డిస్ప్లే, జియో థింగ్స్తో అభివృద్ధి చేసిన డిజిటల్ కనెక్టివిటీ ప్లాట్ఫారమ్, ఫాస్ట్ చార్జింగ్, మల్టిపుల్ బ్యాటరీ వేరియంట్లతో వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా డిజైన్ చేయబడింది. ఇది ఆధునిక ఐఓటీ ఫీచర్లతో మిళితమై, మసాలా రెట్రో డిజైన్ను కలిగివుండేలా రూపొందించబడింది. అన్ని వయస్సుల వినియోగదారులకు ఇది అనుకూలంగా ఉంటుంది. ఇటలీకి చెదిన ప్రసిద్ధ డిజైన్ సంస్థ టొరినో డిజైన్ తో భాగస్వామ్యంలో రూపొందించబడుతున్న కొత్త జనరేషన్ స్కూటర్లు ఫ్యూచరిస్టిక్ డిజైన్ను కలిగి ఉంటాయి. 'థాట్ఫుల్ ఎంజినీరింగ్' అనే ప్రత్యేక తత్వంపై ఆధారపడి ఇవి రూపొందించబడుతున్నాయి. ఆధునిక డిజైన్, ఐఓటీ కనెక్టివిటీ, సౌలభ్యాన్ని సమన్వయం చేస్తూ ఈ స్కూటర్లు భారతీయ ఇంజినీరింగ్కు మాంద్యంగా నిలిచేలా ఉంటాయి. డాక్టర్ సులజా ఫిరోదియా మోత్వాని మాట్లాడుతూ, "ఈ-లూనా విజయంతో మా విశ్వాసం బలపడింది. ఇప్పటివరకు 80,000కి పైగా ఈ-టూ వీలర్లు విక్రయించాము. దేశవ్యాప్తంగా 400 డీలర్లతో నెట్వర్క్ ఉంది. ఇప్పుడు టొరినో డిజైన్ భాగస్వామ్యంతో మరింత ఆధునిక స్కూటర్లను తీసుకువస్తాం. ఎలక్ట్రిక్ మోటారు వాహనాల రంగంలో దశాబ్దాల అనుభవంతో మేము ఈ విస్తరణకు సిద్ధమయ్యాము" అన్నారు. 2030 నాటికి ఈ-స్కూటర్ల మార్కెట్ రూ. 40,000 కోట్లకు చేరుకోనుంది. ఈ అవకాశాన్ని సమగ్రంగా వినియోగించుకునే స్థితిలో కినెటిక్ గ్రీన్ సిద్ధంగా ఉంది.

## హింద్ వేర్ స్మార్ట్ అప్లయెన్సెస్ కిచెన్ పోర్ట్ ఫోలియో

కిచెన్ అప్లయెన్సెస్ విభాగంలో అగ్రగామిగా ఉన్న హింద్ వేర్ స్మార్ట్ అప్లయెన్సెస్ ఇటీవల అత్యంత సమర్థవంతమైన బ్రష్లెస్ డైరెక్ట్ కరెంట్ మోటారుతో ఉండే చిమ్నీలు, అత్యాధునిక హాబ్ లు, అద్భుతంగా ఉండే కొత్త ఓవెన్లు మరియు స్టైలిష్ కిచెన్ సింక్ లు వంటి అన్ని రకాల అప్లయెన్సెస్ ను విడుదల చేసింది.

హింద్ వేర్ హోమ్ ఇన్నోవేషన్ లిమిటెడ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ చౌదరి మాట్లాడుతూ, "కిచెన్ అప్లయెన్సెస్ విభాగంలో మా ఉనికిని బలోపేతం చేయడానికి మేము చాలా సంతోషిస్తున్నాము. స్థిరాస్తి వృద్ధి మరియు ఈ తరం ఇంటి యజమానుల కొత్త కొత్త అభిరుచుల ప్రకారం భారతీయ గృహాలలో వస్తున్న మార్పులను అర్థం చేసుకున్న మేము స్మార్ట్ ఎనర్జీ-ఎఫిషియెన్సీ కిచెన్ అప్లయెన్సెస్ యొక్క సమగ్ర రకాలను రూపొందించాము. ఇవి అసమానమైన పనితీరు మరియు మంచి డిజైన్ తో అందించడానికి జాగ్రత్తగా రూపొందించబడ్డాయి, భారతీయ వినియోగదారులకు వారు కోరుకునే తెలివైన, సమర్థవంతమైన మరియు స్టైలిష్ పరిష్కారాలకు యాక్సెస్ ఉండేలా చూస్తాయి. కిచెన్ చిమ్నీలు మరియు ఇతర అధునాతన కిచెన్ అప్లయెన్సెస్ పోర్ట్ఫోలియోను విస్తరించడంపై మా నిరంతర దృష్టి భారతీయ గృహాలలో ప్రతి రోజు వంట అనుభవాలను మార్చడానికి మా నిబద్ధతను చూపిస్తుంది." అన్నారు.

# ఎలక్ట్రానిక్స్‌లో ప్రైమ్ డే డీల్స్




బెంగళూరు : 12, జులై అర్ధరాత్రి 12 గంటలకు ప్రారంభమయ్యే ప్రైమ్ డే 2025కి సిద్ధంగా ఉండండి. ఇది 14 జులై వరకు అనగా మూడు రోజులు వరకు యాపిల్, శామ్ సంగ్, సోనీ, వన్ ప్లస్, జెబిఎల్ , మరియు ఎల్ జి వంటి అగ్ర బ్రాండ్స్ నుండి కొత్త స్మార్ట్ ఫోన్స్, లాప్ టాప్స్, మరియు స్మార్ట్ టివిలు పై సాటిలేని డీల్స్ పొందండి. మీరు మీ ఫోన్ ను అప్ గ్రేడ్ చేస్తున్నా లేదా మీ ఇంటి ఎంటర్టైన్మెంట్ ఏర్పాటును మెరుగుపరుస్తున్నా, ఇప్పుడు ఇది సరైన సమయం. శామ్ సంగ్ గాలక్సీ ఎస్ 24 అల్ట్రా 5%+%: గాలక్సీ ఏఐ టెక్నాలజీతో మద్దతు చేయబడిన ఈ స్మార్ట్ ఫోన్ 6.8 అంగుళాల డిస్ ప్లే, టైటానియం ఎక్స్ టీరియర్, ఏఐ ప్రాసెసింగ్ మరియు %వా% పెన్ ఫంక్షనాలిటీతో మెరుగుపరిచిన కెమేరా వ్యవస్థతో లభిస్తోంది. దీనిని 12 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐతో రూ. 74,999కి పొందండి రా రూ. 10,000 తగ్గింపుతో సహా రూ. 89,990కి పొందండి

## కాన్ఫిడెన్షియల్ డీఆర్ హెచ్ పీ దాఖలు చేసిన ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ




ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా రూ. 6,000 కోట్ల సమీకరించే దిశగా సెబీకి ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ ) తమ డీఆర్హెచ్పీని కాన్ఫిడెన్షియల్ ప్రాతిపదికన సమర్పించినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 10 శాతం వాటాల విక్రయం ద్వారా, రూ. 50, 000 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ను కంపెనీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించాయి. "ప్రతిపాదిత ఐపీవోకి సంబంధించి సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ను ప్రీ-ఫైలింగ్" చేసినట్లు 12 బిలియన్ డాలర్ల INOXGFL గ్రూప్లో భాగమైన ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ ఒక బహిరంగ ప్రకటనలో తెలిపింది.

ఈ పబ్లిక్ ఆఫర్లో అత్యధిక భాగం వాటా తాజాగా జారీ చేసే షేర్లదే ఉంటుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సమీకరించిన నిధులను సోలార్ మరియు స్వతంత్ర విద్యుదుత్పత్తి సంస్థల (ఐపీపీ) విభాగంలో కొత్త ప్లాంట్ల ఏర్పాటుకు కంపెనీ వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నాయి.

ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ సంస్థ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం, నిర్వహించడంతో పాటు తమ అనుబంధ సంస్థలు ఐనాక్స్ నియో ఎనర్జీస్ మరియు ఐనాక్స్ సోలార్ ద్వారా సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ తదితర కార్యకలాపాలు నిర్వహిస్తోంది.ప్రస్తుతం ఐనాక్స్ క్లీన్ ఎనర్జీకి మొత్తం 157 ఎం డబ్ల్యూ నిర్వహణ సామర్థ్యం ఉంది. ఇందులో 107 ఎం డబ్ల్యూ పవన విద్యుత్ కాగా 50 ఎం డబ్ల్యూ సౌర విద్యుత్తు. అదనంగా 400 ఎం డబ్ల్యూ సామర్థ్యాలు నిర్మాణ దశలో ఉన్నాయి.జేఎం ఫైనాన్షియల్, మోతీలాల్ ఓస్వాల్, నువామా, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ సంస్థలు ప్రతిపాదిక ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

## హైదరాబాద్‌లో జరగనున్న బెంట్లీ ఇన్నోవేషన్ డే




హైదరాబాద్, జులై 2025 - స్మార్ట్ సిటీలు , హై-స్పీడ్ రైలు నుండి డిజిటల్ నీటి వ్యవస్థలు మరియు స్థిరత్వంతో కూడిన ఇంధన నెట్‌వర్క్‌ల వరకు మౌలిక సదుపాయాల పరంగా పరివర్తన దశలో భారతదేశం ఉంది. హైదరాబాద్‌లో జూలై 17న, దిలీలాహోటల్‌లో, ఇన్నోవేషన్ డేను ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన బెంట్లీ సిస్టమ్స్ నిర్వహించనుంది. భారతదేశం యొక్క మౌలిక సదుపాయాల రంగాలలో అర్థవంతమైన పురోగతిని నడిపిస్తున్న డిజిటల్ ట్విన్స్ మరియు జియోటెక్నికల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అన్వేషించడానికి ప్రభుత్వం, పరిశ్రమ మరియు సాంకేతిక నాయకులను ఒకచోట చేర్చనుంది.

పరిశ్రమ నాయకుల నుండి పరిజ్ఞానంతో కూడిన చర్చలు, డిజిటల్ ట్విన్ అప్లికేషన్‌ల ప్రత్యక్ష ప్రదర్శనలు, డిజిటల్ డెలివరీ, డిజిటల్ ట్విన్స్ , జియోటెక్నికల్ ఇంజనీరింగ్ సొల్యూషన్‌లు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా రూపొందించాయి, నిర్మించాయి, నిర్వహిస్తున్నాయి అనే దానిపై ఆకట్టుకునే సెషన్‌లను ఈ కార్యక్రమంతో ఆశించవచ్చు.

ఈ సంవత్సరం కార్యక్రమం, రవాణా, నీటి మౌలిక సదుపాయాల కోసం భారతదేశపు దృక్పథాన్ని కూడా పరిశీలిస్తుంది. ఈ రంగాలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సవాళ్లను పరిష్కరించడానికి డిజిటల్ ట్విన్స్ పాత్ర, భవిష్యత్ డెలివరీ అవసరాలకు ప్రాజెక్ట్ జీవితకాలాన్ని ఎలా మెరుగుపరచాలన్న దానిపై చర్చలు కేంద్రీకృతమై ఉంటాయి. ఈ కార్యక్రమం నెట్‌వర్కింగ్ హబ్‌గా కూడా పనిచేస్తుంది. భాగస్వామ్యం చేసుకోవటానికి, ఆలోచనలను పంచుకోవడానికి, మౌలిక సదుపాయాల భవిష్యత్తును రూపొందించడానికి ఆసక్తి ఉన్న పరిశ్రమ నిపుణులను ఒకచోట చేర్చుతుంది. బెంట్లీ ఇన్నోవేషన్ డే లో పాల్గొనటానికి ఆసక్తి కలిగిన వ్యక్తులు బెంట్లీ ఇన్నోవేషన్ డే హైదరాబాద్ 2025 వద్ద నమోదు చేసుకోవచ్చు.

## బేయర్ ఫెలుజిత్ తో వరి పొలాలకు రక్షణ




ఒంగోలు: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాము-పోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు.

ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.

తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్‌ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ప్రపంచ ఆహార భద్రతలో వరి కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, తక్కువ వ్యయ ప్రయాసలు, పద్ధతులతో వ్యాధిని సమర్థవంతంగా నిర్వహించడానికి, తమ వనరులను సరైన విధంగా వినియోగించడానికి పెరుగుతున్న వ్యవసాయ సవాళ్ల మధ్య లాభదాయకతను పెంచడానికి ఈ ఆవిష్కరణ రైతులకు అవకాశం ఇస్తుందన్నారు.

ఫెలుజిత్ యూఎస్‌పీ దాని ద్వంద్వ క్రియ ఫార్ములాలో ఉంది, పోడ తెగులు కు కారణమయ్యే ప్రధాన జీవి అయిన రైజోక్టోనియాను ఎదుర్కోవడానికి రెండు క్రియాశీల పదార్థాల బలాలను ఇది మిళితం చేస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

# నా కొడుకు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలి

**ప్రజాశాంతి పార్టీ చీఫ్ కేఏపాల్ హాట్ కామెంట్స్**

**వాషింగ్టన్ :** అమెరికాలో కొత్త పార్టీ పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే ఏ పాల్ హాట్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. అమెరికాను కాపాడాలంటే మూడో పార్టీ కావాలని అన్నారు. అమెరికన్ పార్టీ పై అందరి చూపులు ఉన్నాయని తెలిపారు. గతంలోనే అమెరికాలో ఉన్న అందరితో కలిసి కొత్త పార్టీ పెట్టాలని తను ప్రపోజ్ చేసినట్లు గుర్తుకు చేశారు. టెస్లా అధినే ఎలాన్ మస్క్ తో కలిసి పనిచేసే అవకాశాలున్నాయని తెలిపారు. అమెరికాలో మూడో పార్టీ అవసరం ఉందని, మూడో పార్టీ పెట్టి తీరుతామన్నారు. మస్క్ వద్ద డబ్బు ఉంది.. నాకు ఫాలోయింగ్ ఉందన్నారు. కానీ ట్రంప్ తో డీల్ కుదిరితే మస్క్ మళ్లీ వెనక్కి వెళ్తాడని వివరించారు. అమెరికాలో నా కొడుకును సిద్ధం చేస్తున్నా.. అక్కడే పుట్టి పెరిగాడు.. నా కొడుకు అమెరికాకు ప్రెసిడెంట్ కావాలని కోరిక ఉందని చెప్పుకొచ్చారు.



కేరళ నర్స్ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలి :కేరళకు చెందిన నర్సు నిమిష ప్రియాను యెమెన్ దేశంలో ఉరికంభం ఎక్కబోతున్న విషయం తెలిసిందే. యెమెన్ దేశస్థుడైన తలాల్ అబ్దో మహదీని 2017 లో హత్య చేసిన కారణంగా ఆమెను అక్కడి చట్టాల ప్రకారం ఉరిశిక్ష విధించారు. ఈ విషయంపై ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏపాల్ స్పందించారు. యెమెన్ లో ఇండియన్ నర్స్ నిమిష ప్రియను రక్షించాలని అన్నారు. కేరళ నర్స్ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని యెమెన్ ప్రధానిని కోరుతూ లేఖ రాసినట్లు వెల్లడించారు. జూలై 16 న ఆమెకు మరణ శిక్ష నుంచి తప్పించాలని, ప్రియ ఎన్నో కష్టాలు పడిందని తెలిపారు. యెమెన్ దేశస్థుడైన ప్రియ పార్టనర్ ఆమెకు నరకం చూపించాడని, ఎలా తప్పించుకోవాలో అర్థం కాక, అతన్ని ప్రియ హత్య చేసిందని వెల్లడించారు. ప్రియ చేసిన హత్యను ఖండిస్తున్నా.. కానీ ప్రియకు క్షమాభిక్ష పెట్టాలని డిమాండ్ చేశారు. ఇందుకు యెమెన్ ప్రెసిడెంట్ కి శాంతి బహుమతి ఇస్తామని, శాంతి బహుమతి కోసం నామినేట్ చేస్తామన్నారు. మహిళలకు ఈ దేశంలోనూ రక్షణ లేదని, ఇక్కడ ఉద్యోగాలు లేక.. విదేశాలకు వెళ్లి వెట్టి చాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా భారత్




**వేగంగా అడుగులు - గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి- ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉద్యోగాల కల్పనపై దృష్టి- తయారీ రంగానికి పెద్ద పీటదీ- ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్స్, రక్షణ రంగ ఉత్పత్తుల తయారీలో ముందంజ-రోజ్గార్ మేళ 16వ ఎడిషన్లో ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ :** ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు.

రోజ్గార్ మేళ 16వ ఎడిషన్లో మాట్లాడిన ప్రధాని మోదీ, భారతదేశానికి ఉన్న గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటని అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో ఉపాధి పెంచడానికి చర్యలు చేపడుతోందని వెల్లడించారు.

"భారత ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం ఇటీవలే 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం' (పీఎల్ఐ) ను ఆమోదించింది. ఈ పథకం కింద, ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగాన్ని పొందినవారికి ప్రభుత్వం మొదటి నెల రూ.15,000 అందిస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం దాదాపు రూ.1లక్ష కోట్ల బడ్జెట్ను కేటాయించింది. ఈ పథకం సుమారు 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడంలో సహాయపడుతుంది."

– ప్రధాని నరేంద్ర మోదీ

**తయారీ రంగానికి మద్దతు**

తమ ప్రభుత్వం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "నేడు భారతదేశపు గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటి. దీని ద్వారా పెద్ద సంఖ్య ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. అందుకే తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం బడ్జెట్లో మిషన్ మాన్యుఫాక్చురింగ్ను ప్రకటించాం. అంతేకాదు మేము మేక్ ఇన్ ఇండియా ప్రచారాన్ని బలోపేతం చేశాము. భారత్లో ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్ తయారీ, రక్షణ తయారీ రంగాలు భారీ స్థాయిలో వృద్ధి సాధించాయి' అని మోదీ తెలిపారు.

**11 లక్షల ఉద్యోగాలు సృష్టి**

'పీఎల్ఐ స్కీమ్ కింద దేశంలో 11 లక్షల ఉద్యోగాలు సృషించబడ్డాయి. ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాల్లో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ రంగాలు బాగా విస్తరించాయి. నేడు దేశంలో రూ.11 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ తయారవుతున్నాయి. గత 11 ఏళ్లలో ఈ రంగం 5 రెట్లు ఎక్కువగా వృద్ధిని సాధించింది. గతంలో మొబైల్ ఫోన్ తయారీలో 2-4 యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఇవి 300 యూనిట్లకు పెరిగాయి. ఇందులో లక్షలాది మంది యువత పనిచేస్తున్నారు' అని మోదీ చెప్పారు.

**రక్షణ ఉత్పత్తుల తయారీ**

ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ ఉత్పత్తుల తయారీలో వేగవంతమైన వృద్ధి జరుగుతోందని మోదీ అన్నారు. " రక్షణ ఉత్పత్తుల తయారీలో భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. మన డిఫెన్స్ ప్రొడక్షన్ ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు దాటిపోయింది. నేడు మన దేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా వేగంగా కదులుతోంది. ఇది మన యువత కృషికి ఓ నిదర్శనం" అని పేర్కొన్నారు.

**సంక్షేమ పథకాల ద్వారా ఉపాధి!**

ఇటీవల అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) విడుదల చేసిన నివేదికను ప్రధాని మోదీ ఊటంకిస్తూ, 'ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉపాధి అవకాశాలను పెంచడంలో చాలా సహాయపడ్డాయి. ఐఎల్ఓ నివేదిక ప్రకారం, భారత్లో 90 కోట్ల మందికి పైగా పౌరులు ప్రభుత్వ సంక్షేమ పథకాల పరిధిలోకి వచ్చారు. దీని వల్ల వారికి ఉపాధి కల్పించడానికి ఎంతో తోడ్పడింది. ఉదాహరణకు, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇప్పటి వరకు 4 కోట్లకు పైగా ఇళ్లు నిర్మించాం. దీని ద్వారా పేదలకు ఇళ్లు లభించడంతోపాటు, ఆ ఇళ్లను నిర్మించే క్రమంలో దేశవ్యాప్తంగా లెక్కలేనన్ని ఉద్యోగ అవకాశాలు సృష్టించబడ్డాయి. మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఎక్కువ సంఖ్యలో ఉద్యోగాల సృష్టి జరిగింది' అని మోదీ అన్నారు.

# యునెస్కో వారసత్వ జాబితాలో 'మరాఠా మిలిటరీ ల్యాండ్ స్కేప్స్'

**ప్రతి భారతీయుడు హర్షం వ్యక్తం చేస్తారన్న మోదీ**

**న్యూఢిల్లీ :** మరాఠా పాలకులు నిర్మించిన 12 కోటలను 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్' పేరుతో యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ గుర్తింపు పట్ల ప్రతి భారతీయుడు హర్షం వ్యక్తం చేస్తారన్నారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.

"మనం అద్భుతమైన మరాఠా సామ్రాజ్యం గురించి మాట్లాడేటప్పుడు వారి సుపరిపాలన, సైనిక బలం, సాంస్కృతిక గర్వం, సామాజిక సంక్షేమం గురించి తెలుసుకోవాలి. గొప్ప పాలకులు ఎటువంటి అన్యాయానికి తలొగ్గకుండా మనకు స్ఫూర్తినిస్తారు. 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'కు యునెస్కో గుర్తింపు లభించడంపై ప్రతి భారతీయుడు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'లో 12 గంభీరమైన కోటలు ఉన్నాయి. వాటిలో 11 మహారాష్ట్రలో, ఒకటి 1 తమిళనాడులో ఉంది. దేశ ప్రజలు ఈ కోటలను సందర్శించి, మరాఠా సామ్రాజ్యం తాలుక గొప్ప చరిత్ర గురించి తెలుసుకోవాలి" అని ఎక్స్ పోస్ట్ లో – ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.

**మహారాష్ట్రకు అద్భుతమైన క్షణం : దేవేంద్ర ఫడణవీస్**

ఛత్రపతి శివాజీ మహారాజ్ నిర్మించిన కోటలను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్వాగతించారు. ఇది రాష్ట్రానికి గర్వకారణమైన, అద్భుతమైన క్షణంగా అభివర్ణించారు. శివాజీ మహారాజ్ ఈ కోటలను స్వరాజ్యం (సార్వభౌమ రాజ్యం) కోసం నిర్మించారని కొనియాడారు. ఈ మేరకు ఫడణవీస్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

"మహారాష్ట్ర ప్రభుత్వం మన ప్రియమైన ఛత్రపతి శివాజీ మహారాజ్కు నమస్కారాలు తెలియజేస్తోంది! మహారాష్ట్ర పౌరులందరికీ, శివభక్తులకు హృదయపూర్వక అభినందనలు. మన గొప్ప రాజు ఛత్రపతి శివాజీ మహారాజ్ నిర్మించిన 12 కోటలు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేరాయి. ఈ విషయాన్ని మీతో పంచుకోవడానికి చాలా సంతోషంగా ఉన్నాను. వాటిని యునెస్కో జాబితాలో చేర్చే ప్రయత్నాలకు చాలా మంది సహకరించారు. ముందుగా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మోదీ, కేంద్ర ప్రభుత్వం అందించిన మద్దతు చాలా విలువైనది. ఏఎస్ఐ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ చాలా సాయపడ్డాయి. నేను వ్యక్తిగతంగా వివిధ రాయబారులను సంప్రదించాను. మంత్రులు, డిప్యూటీ ముఖ్యమంత్రులు ఏక్ నాథ్ శిందే, అజిత్ పవార్ కూడా నాకు మద్దతుగా నిలిచారు. మంత్రి ఆశిశ్ షెలార్ స్వయంగా వెళ్లి యునెస్కో డైరెక్టర్ జనరల్ను కలిశారు. ఆయన అక్కడ సాంకేతిక ప్రదర్శన ఇచ్చారు. సీఎంఓ నుంచి ఏసీఎస్ వికాస్ ఖర్గే, అలాగే యునెస్కోలో భారత రాయబారి విశాల్ శర్మ, ఆర్కియాలజీ అండ్ మ్యూజియంల డైరెక్టరేట్ నుంచి హేమంత్ దల్వీ హాజరయ్యారు" అని ఫడణవీస్ పేర్కొన్నారు.

**'ఈ కోటలు త్యాగం, శౌర్యానికి సాక్ష్యాలు'**

'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'కు యునెస్కో గుర్తింపు లభించడంపై ఎన్సీపీ నేత, డిప్యూటీ సీఎం అజిత్ పవార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ 12 కోటలు ఛత్రపతి శివాజీ మహారాజ్, మరాఠా యోధుల శౌర్యం, త్యాగం, దార్శనికతకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఇప్పుడు మరాఠా కోటల వారసత్వం ప్రపంచవ్యాప్తంగా గౌరవాన్ని పొందుతోందని పేర్కొన్నారు. "నామినేషన్ విజయవంతం కావడానికి మద్దతు ఇచ్చిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు. మహారాష్ట్ర ప్రజలకు అభినందనలు. 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'కు గుర్తింపు మహారాష్ట్ర చారిత్రక, నిర్మాణ వైభవాన్ని హైలైట్ చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కోటల పరిరక్షణ కోసం మహారాష్ట్ర ప్రజలు ప్రతిజ్ఞ చేయాలి" అని అజిత్ పవార్ స్పష్టం చేశారు.

మరాఠా కోటలను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో



చేర్చడం వల్ల శివాజీ మహారాజ్ గెరిల్లా యుద్ధ వ్యూహాలలో కీలక పాత్ర పోషించిన ఈ నిర్మాణాలను పరిరక్షించే ప్రయత్నాలు ఊపందుకుంటాయని మహారాష్ట్ర పర్వతారోహకులు అన్నారు. 'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'లోని 12 కోటలను యునెస్కో గుర్తించడంపై అఖిల్ మహారాష్ట్ర గిర్యారోహన్ మహాసంఘ్ స్వాగతించింది.

**అమిత్ షా హర్షం**

'మరాఠా మిలిటరీ లాండ్ స్కేప్స్'లకు యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంతోషం వ్యక్తం చేశారు. "మహారాజాధిరాజ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితంతో ముడిపడి ఉన్న 12 కోటలను యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేర్చడం దేశవాసులందరికీ ఎంతో గర్వకారణం. కొన్ని రోజుల క్రితం నేను రాయ్ గఢ్ కోటను సందర్శించాను. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితంతో ముడిపడి ఉన్న చిహ్నాల ఆధ్యాత్మిక అనుభవాన్ని పొందాను. ఈ కోటలు హిందూ స్వరాజ్య రక్షణకు ప్రధాన స్తంభాలుగా ఉన్నాయి. ఇక్కడి నుంచి కోట్లాది మంది దేశస్థులు తమ మాతృభాష, సంస్కృతి పట్ల నిరంతర ప్రేరణ పొందుతున్నారు"

# భూమికి తిరిగొచ్చాక శుభాంశు శుక్లాకు క్వారంటైన్

**దిల్లీ:** యాక్సియం-4 మిషన్లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న ఐఎస్ఎస్ను వీడి కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ అయిన వెంటనే వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్కు తరలించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూ వాతావరణానికి వారి శరీరాలు అలవాటుపడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వారం రోజుల పాటు ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్నెస్ను నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. అంతరిక్షం నుంచి భూమికి బయల్దేరే ముందు కూడా వారికి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారన్నారు. క్వారంటైన్లో ఉన్న వారం రోజుల్లో అంతరిక్ష యాత్ర వల్ల వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని వైద్యాధికారులు అధ్యయనం చేస్తారని తెలిపారు. వారి శరీరంలో రక్త ప్రవాహం, హృదయనాళాలు, మెదడు పనితీరును అంతరిక్ష యాత్ర ఎలా ప్రభావితం చేసిందనే విషయాలను పరిశీలిస్తారన్నారు.

**రోదసిలోకి మన డిటెక్టివ్ల సమూహం!**

యాక్సియం-4 మిషన్లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 14న భూమికి తిరిగి రానున్నట్లు అంతరిక్ష పరిశోధన సంస్థ- నాసా వెల్లడించింది. యాక్సియం-4 మిషన్ ద్వారా శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపు ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి గతనెల 25న నింగిలోకి దూసుకెళ్లారు. 28



గంటల ప్రయాణం తర్వాత వారు ఐఎస్ఎస్లో ప్రవేశించారు. దాదాపు రెండు వారాలుగా ఐఎస్ఎస్లో ఉన్న శుభాంశు శుక్లా.. ఏకంగా 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ వెల్లడించింది. వ్యోమగాములు ఇప్పటివరకు దాదాపు 230 సార్లు భూమిని చుట్టి వచ్చారని పేర్కొంది.

# రష్యాకు 40శాతం ఆయుధాలు ఉత్తరకొరియవే

**సరఫరా అవుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపణతు**



**మాస్కో :** ఉక్రెయిన్ పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యాకు ఉత్తరకొరియా మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమతో జరుగుతున్న యుద్ధంలో వాడే 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ అధ్యక్షుడు కైరులా బుడనోవ్ ఈవిషయాన్ని బయటపెట్టారు. గతేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ల మధ్య మిలిటరీ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో భాగంగా ఉ.కొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగి వ్యవస్థలను మాస్కోకు చేరవేస్తున్నట్లు తెలిపారు. దీనికి బదులుగా రష్యా నుంచి పెద్దమొత్తంలో నగదు, టెక్నాలజీని ఉత్తరకొరియా పొందుతున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా కాల్పుల విరమణ ఒప్పందం వీలైనంత త్వరగా జరగాలని బుడనోవ్ ఆశాభావం వ్యక్తంచేశారు.

యుద్ధంలో రష్యాకు బేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ ఇప్పటికే ప్రకటించారు. మిలిటరీ ఒప్పందం నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సైనిక సంబంధాలు తీవ్రంగా బలపడ్డాయి. ఈ క్రమంలో మరో 30 వేల మంది సైనికులను మాస్కోకు మద్దతుగా పంపేందుకు కిమ్ సిద్ధమైనట్లు ఇటీవల వార్తలు కూడా వచ్చాయి. గతేడాది కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్లో దాదాపు 11,000 మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది.

ఇదిలాఉండగా.. రష్యా- ఉక్రెయిన్ల మధ్య కాల్పుల విరమణ చేసేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. పలుమార్లు పుతిన్తోనూ ఫోన్లో మాట్లాడారు. అయినప్పటికీ ఈ చర్చలు ముందుకు సాగకపోవడంపై ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాగా.. అమెరికా సైనిక ఆయుధ నిల్వలు తగ్గాయనే ఆందోళనల నేపథ్యంలో గతంలో ఆమోదించిన కీలక ఆయుధాల సరఫరాను అమెరికా ఉక్రెయిన్కు నిలిపివేసినట్లు గతంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ నిర్ణయంపై యూటర్న్ తీసుకున్న ట్రంప్ పుతిన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నందున కీవ్కు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

# 'కావడి యాత్ర' గురించి తప్పుడు వార్తలు వ్యాప్తి

**'ఎక్స్' హ్యాండిల్పై కేసు నమోదు**



**న్యూఢిల్లీ:** పవిత్ర కావడి యాత్ర భక్తిశ్రద్ధలతో శుక్రవారం ప్రారంభమైంది. గంగానదిలోని నీటిని తీసుకువచ్చేందుకు వెళ్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉత్తర్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అయితే, ఈ కావడి యాత్ర గురించి తప్పుడు వార్తలను వ్యాప్తి చేసినందకు ఎక్స్ హ్యాండిల్పై కేసు నమోదైంది. ముజఫర్నగర్లోని సైబర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు అధికారి తెలిపారు.

**ఫాస్ట :** 2024లో జరిగిన విధ్వంసకరమైన ఘటనలను చూపించేల ఫొటోలను కాబర ఫాస్ట్ అనే అకౌంట్ నుంచి పోస్ట్ చేయడం జరిగింది. అందులో ఈ ఏడాది జరుగుతున్న యాత్రలో ముజఫర్నగర్ నుంచి రూర్కీ వరకు కన్వరియార్స్ బీభత్సం సృష్టిస్తున్నారని ఉంది. దీనితో ఇది కాస్త వైరల్ అయ్యింది. అయితే అలాంటి ఘటనలు ఏమీ జరగలేదని ఎస్పీ సత్యనారాయణ ప్రజాపత్ తెలిపారు.

**హెూటళ్లలో మాంసాహారం బ్యాన్ :** ఇప్పటికే కావడి యాత్ర సాగుతున్న మార్గాల్లో ఉన్నహెూటళ్లలో మాంసాహారం వండడాన్ని బ్యాన్ చేశారు. మాంసంతో పాటు చేపలు, గుడ్లు వాడకూడదని యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటిని తనిఖీ చేసేందుకు 10 ఫుడ్ సేఫ్టీ బృందాలను నియమించినట్లు అధికారులు పేర్కొన్నారు. భక్తుల పవిత్రతను కాపాడుతూ యాత్ర సాఫీగా సాగేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. యాత్ర మార్గంలో ఉన్న అన్ని హెూటళ్లు, దాబాలు తప్పనిసరిగా రేట్లు, యజమాని వివరాలు, ఫుడ్ సేఫ్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కనిపించేలా పెట్టాలని డీసీ డాక్టర్ రిషికేశ్ భాస్కర్ తెలిపారు.

**భారీ బందోబస్తు :** మరోవైపు కావడి యాత్ర సందర్భంగా భారీ బందోస్తును ఏర్పాటు చేశారు. 587 మంది గెజిటెడ్ ఆఫీసర్లు, 2,040 మంది ఇన్స్పెక్టర్లు, 13,520 ఎస్ఐలు, 39, 965 మంది కానిస్టేబుళ్లను నియమించారు. 29,454 సీసీటీవీ కెమెరాలు, 395 హైటెక్ డ్రోన్లతో నిత్యం పర్యవేక్షిస్తున్నారు. డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి మానిటరింగ్ చేస్తున్నారు. తప్పుడు వార్తలను ప్రచారాన్ని అరికట్టేందుకు కూడా ఒక టీమ్ను ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు.

**కావడి యాత్ర అంటే ఏంటి?** ఏటా శ్రావణ మాసంలో శివ భక్తులు గంగా జలాన్ని బిందెలతో నింపి కావిడి కట్టి తమ భుజాలపై మోసుకెళ్తుంటారు. ఈ జలాన్ని తమ ప్రాంతాల్లోని శివాలయానికి కాలినడకన తీసుకొస్తారు. తర్వాత శివలింగానికి గంగాజలంతో అభిషేకిస్తే కోరికలు తీరుతాయని నమ్మకం. ఈ ఏడాది ఆషాడ పౌర్ణమి జూలై 10వ తేదీన రాగా, ఆ తర్వాత రోజు జూలై 11 నుంచి ఉత్తరాదిన శ్రావణ మాసం ప్రారంభమవుతుంది. వారికి శ్రావణ మాసం ఆగస్టు 09 తో ముగియనుంది.

# ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్!

**ఈ ఏడాది చివరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు**



**నీతీశ్ సర్కార్ శుభవార్త -100 యూనిట్ల వరకు ఉచితం**

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివరలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. అధికారపక్షమైన ఎన్డీయే ఇప్పటికే మహిళా రిజర్వేషన్, పెన్షన్ పెంపుపై హామీ ఇచ్చింది. తాజాగా రాష్ట్ర ప్రజలకు మరో పథకం ఇచ్చేందుకు నీతీశ్కుమార్ ప్రభుత్వం సిద్ధమైంది. 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదించింది కానీ.. కేబినెట్ ఆమోదం తెలపాల్సి ఉంది.

రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు 100 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించడానికి ఇంధన శాఖ ఓ ప్రతిపాదనను సిద్ధం చేసింది. ఈ ప్రతిపాదనను మొదట ఆర్థిక శాఖకు పంపగా.. అక్కడ ఆమోదించబడింది. ఈ ప్రతిపాదన ప్రకారం.. వినియోగదారులు 100 యూనిట్ల వరకు ఎటువంటి ఛార్జీ చెల్లించాల్సిన అవసరం లేదు. 100 యూనిట్లు దాటితే.. యూనిట్కు ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఎంత అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో వినియోగదారుల నుంచి మొదటి 50 యూనిట్లకు.. ఒక్కో యూనిట్కు రూ.7.57 వసూలు చేస్తున్నారు. ఆ తర్వాత రూ.7.96 ఛార్జీ చేస్తున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ శనివారం సామాజిక భద్రతా పెన్షన్ పథకాన్ని పెంచుతున్నట్లు ప్రకటించారు. పెన్షన్ ఇప్పుడు నెలకు రూ.400కు బదులుగా రూ.1100 అవుతుంది. పెరిగిన పెన్షన్ మొత్తం జూలై నుండి ప్రారంభమవుతుందని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 కోటి 9 లక్షల 69 వేలకు పైగా లబ్ధిదారులు ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ శ్రామిక శక్తిలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# "ఆపరేషన్ బామ్"తో పాకిస్తాన్కి దడ

**పోరాటం" ప్రారంభించిన బలూచ్ వీరులు..**
**పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐపై ఏక కాలం దాడులు..**
**బలూచిస్తాన్ స్వాతంత్ర్య కోసం పోరాటం..**



**బలూచిస్తాన్ :** పాకిస్తాన్ను బలూచ్ లిబరేషన్ ఫ్రంట్(బీఎల్ఎఫ్) వణికిస్తోంది. కొత్తగా "ఆపరేషన్ బామ్" చేపట్టింది. దీంతో పాక్ సైన్యం, భద్రతా బలగాలు వణికిపోతున్నాయి. పాకిస్తాన్ నుంచి బలూచిస్తాన్కు విముక్తి కల్పించేందుకు బీఎల్ఎఫ్ పోరాడుతోంది. బుధవారం బలూచిస్తాన్లోని టర్బాట్లో జరిగిన గ్రెనేడ్ దాడిలో మహిళలు, పిల్లలు సహా కనీసం ఐదుగురు గాయపడ్డారు. దక్షిణ బలూచిస్తాన్లోని కెచ్ జిల్లాలో భాగమైన టర్బాట్లోని అబ్సర్ ప్రాంతంలోని ముహమ్మద్ యూనిస్ నివాసంపై మోటార్ సైకిళ్లపై వచ్చిన గుర్తు తెలియని దుండగులు హ్యాండ్ గ్రెనేడ్ విసిరారు. మంగళవారం రాత్రి నుంచి బలూచిస్తాన్ అంతటా బీఎల్ఎఫ్ "ఆపరేషన్ బామ్"ని ప్రారంభిస్తుంది. దీని అర్థం "తొలి వెలుగు". ఈ ఆపరేషన్ లో భాగంగా ఏక కాలంలో 17 చోట్ల దాడులు జరిగాయి. పంజ్గుర్, సురబ్, కెచ్, ఖరన్ జిల్లాల్లో దాడులు జరిగాయి. పాకిస్తాన్ సైన్యం, ఐఎస్ఐ, పోలీసులపై దాడులు జరిగాయి. ఈ దాడులకు తామే బాధ్యత వహిస్తున్నట్లు బీఎల్ఎఫ్ ప్రతినిధి మేజర్ గ్వాహ్రమ్ బలోచ్ ప్రకటించారు. బలూచిస్తాన్లో పాక్ ఆర్మీని వణికిస్తున్నారు. ఈ ప్రావిన్స్ రాజధాని క్వెట్టాలో మాత్రమే పాకిస్తాన్ అధికారం ఉంది. మిగతా ప్రాంతాలు అన్నీ బీఎల్ఎఫ్ ఆధీనంలోకి వెళ్లాయి. ఆపరేషన్ బామ్కు ముందు 2024లో మే, జూన్, జూలైలో "ఆపరేషన్ హెరాఫ్" దీని అర్థం నల్లతుఫాను. ఈ దాడులు కూడా పాక్ ఆర్మీని భయపెట్టింది. ఆ సమయంలో 102 పాక్ సైనికులు చనిపోయారు. ఏకంగా 50 స్థావరాలపై దాడులు చేశారు. బలూచిస్తాన్ పాకిస్తాన్లో అతిపెద్ద ప్రావిన్సు. దాదాపు 40 శాతం భూభాగం ఉంటుంది. సహజ వనరులకు కేంద్రంగా ఉంది. అయితే, ఈ వనరులను బలూచ్లకు దక్కకుండా పాకిస్తాన్ పంజాబ్, చైనా కొల్లగొడుతోందని బలూచ్ వీరులు చెబుతున్నారు. దీంతో గత 20 ఏళ్లుగా బీఎల్ఎఫ్ పాక్ ప్రభుత్వంపై తిరుగుబడుతోంది. కొన్ని నెలల క్రితం బీఎల్ఎఫ్ ఏకంగా "జఫర్ ఎక్స్ప్రెస్" హైజాక్ జరిగింది. ఈ హైజాక్లో పాక్ ఆర్మీ, ఇంటెలిజెన్స్ అధికారుల్ని బీఎల్ఎఫ్ హతమార్చింది.

# ఏపీలో 5 నగరాలకు 'స్వచ్ఛ సర్వేక్షణ్' అవార్డులు.



**దిల్లీ:** కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, గుంటూరుకు అవార్డులు దక్కాయి. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డుకు రాజమహేంద్రవరం ఎంపికైంది. స్వచ్ఛ సూపర్లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి. రాష్ట్రంలోని ప్రధాన నగరాలు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులకు ఎంపిక కావడంపై ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ స్పందించారు. సీఎం చంద్రబాబు చేపట్టిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల వల్లే ఈ అవార్డులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృషి చేసిన అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.



# తెలంగాణ నుంచి తక్కువ మంది సినీ యాక్టర్స్..

## త్వరలో ప్రభుత్వం కీలక నిర్ణయం ఉంటుదన్న మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణ నుంచి చాలా తక్కువ మంద సినీ యాక్టర్ ఉన్నారని.. అందుకే కొత్త వాళ్లను పోత్సహించడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇటీవల మంత్రి ది 100 ప్రీ రిలీజ్ ఈవెంట్కు హాజరయ్యారు. ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఈ సినిమాకు సంబంధించిన హీరో సాగర్ మా ప్రాంతవాసి. చాలా దగ్గర వ్యక్తి. చిన్ననాటి నుంచి కూడా అతడిని ప్రోత్సహిస్తూ ఉంటాం. ప్రీ రిలీజ్కు తప్పకుండా రావాలని పిలిచాడు. ముఖ్యమంత్రిని కూడా కలిపించాను. సీఎం రేవంత్రెడ్డి కూడా ఈ ఈవెంట్కి వస్తానని చెప్పారు. కానీ.. అనుకోని పరిస్థితుల వల్ల రాలేక పోయారు. నన్ను అన్నగా భావిస్తారు కాబట్టి నేను తప్పకుండా హాజరయ్యాను. తెలంగాణ నుంచి అతి తక్కువ మంది యాక్టర్స్ ఉన్నారు.
హీరోలు, ఇతర ఆర్టిస్టులు చాలా తక్కు మంది ఉన్నారు. ప్రధానంగా ఈ ది 100 సినిమా హీరో సాగర్ రామగుండం నుంచి చాలా కష్టపడి పైకి వచ్చాడు. వాస్తవానికి నేను సినిమాలు చాలా తక్కువగా చూస్తానని మంత్రి చెప్పారు.
ముఖ్యంగా మంత్రి తెలంగాణ నుంచి చాలా తక్కువ మంది ఆర్టిస్టులు వస్తున్న నేపథ్యంలో స్థానికులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని.. అదే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

# హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు కస్టడీ కోరనున్న సీఐడీ

## ఈడీ రాసిన లేఖ పై కూడా నిర్ణయం తీసుకోనున్న సీఐడీ



హైదరాబాద్: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో అవకతవకల వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావును కస్టడీ కోరనుంది సీఐడీ. నిధుల దుర్వినియోగం వ్యవహారంలో జగన్తో పాటు మరికొంత మంది నిందితులను విచారించనుంది సీఐడీ. ఈడీ రాసిన లేఖపై కూడా నిర్ణయం తీసుకోనుంది సీఐడీ. ఈ క్రమంలో హెచ్సీఏ వివాదంలోకి ఎంట్రీ ఇచ్చిన ఈడీ నెక్స్ట్ యాక్షన్ ప్లానేంటి? అనే అంశం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో అవకతవకలపై ఈడీ విచారణ మొదలుపెట్టింది. ప్రాథమిక సమాచారం ఇవ్వాలని సీఐడీకి ఇప్పటికే లేఖ రాసింది ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్. ఇప్పటికే ఈడీ దగ్గర హెచ్సీఏకు చెందిన రెండు కేసులు ఉన్నాయి. జగన్ మోహన్ రావు వ్యవహారంతోపాటు..బీసీసీఐ నిధుల దుర్వినియోగంపై ఈడీ విచారణ సాగుతోంది. కోట్ల రూపాయల నిధుల గల్లంతు, కాంట్రాక్ట్ ఇచ్చిన వ్యవహారంపై విచారణ చేయనుంది ఈడీ. ఈ క్రమంలో ఇవాళ ఈసిఐఆర్ నమోదు చేయబోతున్నట్లు తెలుస్తోంది.
అధ్యక్ష ఎన్నికల్లో గెలిచేందుకు జగన్మోహన్రావు నిబంధనలు తుంగలో తొక్కారని స్వయంగా సీఐడీనే చెబుతోంది. ఇందుకోసం గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న మాజీమంత్రి కృష్ణయాదవ్, మరికొందరి సంతకాలను ఫోర్జరీ చేశారు జగన్మోహన్రావు. కృష్ణయాదవ్కు ఏమాత్రం తెలియకుండానే గౌలిపురా క్రికెట్ అసోసియేషన్ పేరును శ్రీచక్ర క్రికెట్ క్లబ్గా మార్చేశారు. ఇది కూడా విచారణలోనే బయటపడింది. అలా మార్చిన కొత్త క్లబ్కు కవితను అధ్యక్షురాలిగా, రాజేందర్ యదవ్ను ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆ తరువాత జగన్మోహన్రావు స్వయంగా ఆ క్లబ్లో సభ్యుడిగా చేరి, ఆ సభ్యత్వం ఆధారంగా 2023 అక్టోబర్ 20న జరిగిన హెచ్సీఏ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందారు.



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జిల్లా బీసీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ , కల్వకుర్తి పట్టణం నందు సీనియర్ బీసీ నాయకులు పెద్దయ్య యాదవ్ నేతృత్వంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు లిదాసు సురేష్లి హాజరయ్యారు. బిసి రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న కోటి మంది బీసీ కార్యకర్తల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా బీసీ నాయకులతో ప్రారంభించారు.
తదనంతరం ఏర్పాటు చేసిన బీసీ ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేష్ స్థానిక బీసీ నాయకులు వెల్లడించిన పలు బీసీ నాయకత్వ నిర్మాణ సమస్యలపై చర్చించారు.. ముఖ్య నాయకులతో కృష్ణా నదిపై నిర్మించిన పలు తాగు,సాగు నీటి ప్రాజెక్టులపై , పాలమూరు జిల్లా ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు ..
తదనంతరం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దాసు సురేశ్ మీడియా తో మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్ల అమలు ద్వారా రాబోయే స్థానిక సంస్థల

# స్థానిక సంస్థల ఎన్నికలలో లక్ష రాజకీయ పదవులు

- అందుకోవడానికి బీసీల్లారా సిద్ధం కండి..
- 42 శాతం రిజర్వేషన్ల హామీతో పాటు అమలు బాధ్యత కూడా కాంగ్రెస్ దే
- తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బీసీల రాజ్యమే
- ఆర్డినెన్స్ ద్వారా న్యాయ సమస్యలు ఉత్పన్నమైతే రేవంత్ రెడ్డి వెంటనే ప్రధానిని కలవాలి
- బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్

ఎన్నికలలో అందుబాటులో ఉన్న 12750 గ్రామ పంచాయితీలకు గాను ఉన్న సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డ్ మెంబెర్ , 560 మండలాల ఎంపీటీసీ , జెడ్పీటీసి చైర్మన్లు ,వైస్ చైర్మన్లు,మున్సిపాలిటీ కౌన్సిలర్లు గా అందుబాటులో ఉన్న రెండు లక్షల పదవులకు గాను లక్ష రాజకీయ పదవులను అందుకోవడానికి బీసీ నాయకులంతా సిద్ధం కావాలని దాసు సురేశ్ రాష్ట్ర బీసీ ప్రజలకు పిలుపునిచ్చారు ..
రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీతో పాటు దాని అమలు బాధ్యతను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పైనే ఉంటుందని తెల్చ్ చెప్పారు.. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో రానున్నది బీసీల రాజ్యమే అని స్పష్టపరచారు.. ప్రభుత్వం మంత్రివర్గ తీర్మానంతో తెస్తామంటున్న ఆర్డినెన్స్ ద్వారా న్యాయ సమస్యలు ఉత్పన్నమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రధానిని కలవాలన్నారు. అవసరమైన రాజ్యాంగ సవరణ జరిగే వరకు ఢిల్లీని వీడకుండా బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉగ్రరూపం దాల్చాలన్నారు.రాష్ట్ర క్యాబినెట్ అనుకూల నిర్ణయంతో రాష్ట్రంలో బీసీ రాజ్యాధికార ఉద్యమం ఊపందుకున్నదనీ, బీసీ రాజ్యాధికార ఉద్యమానికి మేమే ఓనర్లం అని తెలిపారు.బీసీ ఉద్యమానికి సహకరిస్తున్న అన్ని వర్గాలకు కృతజ్ఞతలు తెలిపారు .. బీసీలు కోరుకుంటున్నది సమాన అవకాశాలతో కూడిన ఆత్మగౌరవమనీ ఈ ప్రయాణంలో ఎవ్వరి అవకాశాలకూ గండి కొట్టే ఉద్దేశం తమకు లేదని తేల్చిచెప్పారు. రాజ్యాంగంలో రాసుకున్న సామాజిక న్యాయసాధన కోసం,సమానత్వం కోసం బీసీ రాజ్యాధికార సమితి కృషి చేస్తుండటం శుభ సూచకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింధం విజయ్ గౌడ్ అభిప్రాయపడ్డారు . ఈ దిశగా బీసీల నాయకత్వ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతూ ఇప్పటికే 30 జిల్లాలలో కమిటీలు పూర్తి చేయడం బీసీల రాజ్యాధికార ఉద్యమంలో నూతన శకానికి నాంధి పలుకుతున్నదన్నారు.. బీసీలను రాష్ట్రంలో దేశంలో బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే అంతిమ లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలన్నారు.. నాగర్ కర్నూల్ జిల్లాలో త్వరలో ఏర్పాటు అయ్యే నియోజకవర్గ, పట్టణ, డివిజన్, మండల, కమిటీలను పూర్తి చేయడానికి సంపూర్ణ సహకారాలను అందజేస్తామన్నారు.
బీసీ రాజ్యాధికార సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మొన్నటి క్యాబినెట్ సమావేశంలో 42% రేజర్వేషన్ల అమలుకై ఆర్డినెన్స్ తీసుకువస్తామనటం శుభసూచకమనీ ఇది ఏ పార్టీ గొప్పతనం కాదనీ తమ సుదీర్ఘ పోరాట ఫలితమేనని తేల్చి చెప్పారు.
ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ చైర్మన్ జంగయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంజి శ్రీనివాస్ ,బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి నాయకులు మేకల రాజేందర్, పైల్ల గోపాల్ ,మదదాకు సైదులు యాదవ్, బోడ పాండయ్య, బీసీ సీనియర్ నాయకులు కారే కృష్ణయ్య,పాలాది బాలరాజు,,వంగూరి రాజేష్ గౌడ్,, బీసీ రాజ్యాధికార సమితి తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల కమిటీ కన్వీనర్ రాచర్ల రాములు, రాష్ట్ర యువజన నాయకులు మదత కిషోర్, పొదకంటి సాయి, సట్ల ప్రభాకర్, వంగ రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో రోహింగ్యాల పాగా?

హైదరాబాద్ : హైదరాబాద్లో ఉన్న రోహింగ్యాలు ఎంత మంది? ఈ ప్రశ్నకు ఎవరి దగ్గరా సరైన ఆన్సర్ లేదు. ఎందుకంటే ఇప్పుడు చాలా మంది రోహింగ్యాలు స్థానికంగా ఉన్న గుర్తింపు కార్డులు పొంది మనలో కలిసిపోయారు. పైగా తామే లోకల్ అంటూ కాలర్ ఎగిరేసి మరీ చెప్పుకుంటున్నారు. ఇంకా కొంత మంది రోహింగ్యాలైతే క్రైమ్స్ చేస్తూ అరాచకాలు సృష్టిస్తున్నారు. వీరి వల్ల జాతీయ భద్రతే ప్రమాదంలో పడింది. యస్.. మీరు విన్నది కరెకే!! బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి పది మంది కాదు.. వందల మంది కాదు.. వేల మంది వచ్చి హైదరాబాద్ పాతబస్తీలో పాగా వేశారు..ఓల్డ్ సిటీలో వీరు ఉంటున్న కొన్ని ప్రాంతాల్లో అరాచకం రాజ్యమేలుతోందంటే అతిశయోక్తి కాదు. ఎక్కడి నుంచో వచ్చిన ఈ రోహింగ్యాలకు ఇక్కడ గుర్తింపు కార్డులు కూడా ఉన్నాయంటే.. వారు ఎంతలా హైదరాబాద్ నడిబొడ్డులో పాతుకుపోయారో అర్థమవుతోంది.. నిజానికి వీరంతా అక్రమంగా వచ్చినవారే. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి అక్రమంగా వచ్చిన వలసదారులు హైదరాబాద్లోని బాలాపూర్, బహదుర్పురా, ఫలక్నుమా, చింతల్బస్తీ వంటి ప్రాంతాల్లో పాగా వేశారు. భారత ఈశాన్య సరిహద్దు రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, అస్సాం మీదుగా రైలు లేదా బస్సుల్లో ప్రయాణించి ఇక్కడికి వచ్చేశారు. ప్రస్తుతం ఓల్డ్ సిటీలో 1200 కుటుంబాలు ఉన్నాయని అధికారిక లెక్కలు చెబుతున్నాయి.కానీ అనధికారిక లెక్కల ప్రకారం దాదాపు 40వేలకు పైగా రోహింగ్యా కుటుంబాలు ఇక్కడ అక్రమంగా ఉంటున్నాయనే అంచనాలు ఉన్నాయి. అంటే దాదాపు లక్ష మంది వరకు పాతబస్తీలో పాగా వేసినట్లు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5,000 రోహింగ్యాలు, 10,000 బంగ్లాదేశీయులు ఉన్నట్టు అంచనా..ముఖ్యంగా పాతబస్తీలోని చాంద్రాయణ గుట్ట, బాలాపూర్, ఆషామాబాద్, కాలా పత్తర్, ఫలక్ నుమా, బార్కాస్, షాహిన్ నగర్ వంటి ప్రాంతాల్లో వీళ్లు ప్రముఖంగా ఉన్నారు. మన దేశానికి చెందిన వారైతే ఎక్కువ డబ్బులకు పనిచేస్తారు. వీళ్లు మాత్రం ఎంత ఇస్తే అంత తీసుకుంటారు. అందుకే పలు రకాల పనుల కోసం.. తక్కువ జీతానికి వీరిని పిలిపిస్తున్నారు.

# కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు..

## మహేష్ గౌడ్ సెటైర్లు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్దని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు. బీసీల పట్ల బీఆర్ఎస్కి చిత్త శుద్ధి లేదని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్సే అని మహేష్ గౌడ్ పేర్కొన్నారు.కవిత ఏ పార్టీలో ఉందో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్లో దెయ్యాలు ఉన్నాయని చెప్పిన కవిత వారి పేర్లు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్లో మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి దెయ్యాలు పోయాయా? ఉన్నాయా చెప్పాలని నిలదీశారు. తాము బీసీ రిజర్వేషన్లు తెస్తే కవిత రంగులు పూసుకొని తీన్మార్ డ్యాన్సులు చేస్తోందని సెటైర్లు గుప్పించారు. బీఆర్ఎస్ హయాంలో సామాజిక తెలంగాణ రాలేదన్న కవిత ఆ పార్టీకి రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కవిత తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రంగులు, వేషాలు మార్చినంత మాత్రాన పిల్లి, పులి కాలేదని దెప్పిపొడిచారు మహేష్ కుమార్ గౌడ్. బీసీ రిజర్వేషన్లపై కవిత సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు చేసినప్పుడు కవితా లిక్కర్ స్కాంలో ఊసలు లెక్కపెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి కట్టబెట్టారని ప్రశ్నించారు. బీసీలపై బీజేపీ చిత్త శుద్ధి ఏంటో తేలిపోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బీసీలకి రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే అని తాము పదే పదే ఏఐసీసీ హై కమాండ్ దగ్గర పట్టుబట్టడం జరిగిందని గుర్తుచేశారు. తన కోరికను, రాహుల్గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఎవరూ దొంగలు..?, హీరోలు..? అన్నది తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్తోనే సాధ్యమని నొక్కిచెప్పారు. బీసీలకు చాంపియన్ కాంగ్రెస్... తమ హీరో రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్రెడ్డి, తాము రాహుల్గాంధీ సైనికులమని ఉద్ఘాటించారు మహేష్ గౌడ్. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చే ఆర్డినెన్సు చారిత్రాత్మక నిర్ణయమని తెలిపారు. సామాజిక విప్లవానికి నాంది పలికి, చారిత్రాత్మక ఆవిష్కరణ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులుగా ఉండటం తన జీవితంలో చేసుకున్న అదృష్టమని ఉద్ఘాటించారు. బీసీ రిజర్వేషన్లపై తమకు కితాబు ఇవ్వకపోయినా ఫరవాలేదు కానీ కనీసం స్పందించే స్థితిలో లేకపోవడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీకి అన్ని బిల్లులకు వాళ్ల హయాంలో బీఆర్ఎస్ మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. బీసీలపై బీఆర్ఎస్కి చిత్తశుద్ధి లేదని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకి కట్టుబడి ఉందని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



# తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో అలజడి

- పెన్ గంగా పరీవాహక ప్రాంతంలో పెద్దపులి సంచారం
- పోలీసులకు సమాచారం అందించిన రైతు
- పులి పాదముద్రలు గుర్తించిన అధికారులు

ఆదిలాబాద్: తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దులో పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. తాజాగా ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల సరిహద్దున ఉన్న పెన్ గంగానది పరీవాహక ప్రాంతంలో మంగి గ్రామానికి చెందిన రైతు జిడ్డివార్ ఓంకార్ అనే రైతు పొలం వద్దకు వెళ్లగా.. చేనులో పెద్దపులి కనిపించింది. పెద్దపులిని చూసిన ఓంకార్ ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాడు. అక్కడినుండి చాకచక్యంగా తప్పించుకుని గ్రామం వైపు పరుగులు తీశాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించి అందరిని అప్రమత్తం చేశాడు. స్థానికులు తిప్పేశ్వర్ అభయారణ్యం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.
అటవీ శాఖ అధికారులు అక్కడికి చేరుకొని పులి అడుగుజాడలను గుర్తించి, పాదముద్రలను సేకరించారు. పత్తి చేనులో పులి పాదముద్రలు కనిపించాయి. ఈ పెద్దపులి పెన్ గంగా నది పరివాహక ప్రాంతంలోని పొలాలు దాటి తెలంగాణ వైపు వెళ్లవచ్చని అంచనా వేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దున పెన్ గంగానది ప్రాంతంలో సుమారు నాలుగైదు కిలోమీటర్ల దూరంలోనే పెద్దపులి సంచరిస్తుండడంతో అటవీశాఖ అధికారులు ఇటు ప్రజలను అప్రమత్తం చేస్తూ పులి సంరక్షణ చర్యలు చేపట్టారు. సమీప గ్రామాల ప్రజలు పులి సంచారం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని ఒంటరిగా ఎవరు వెళ్లవద్దని సూచిస్తున్నారు.
ఆదిలాబాద్ జిల్లాకు సరిహద్దున ఉన్న గ్రామాల ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లోనూ ప్రజలు సోషల్ మీడియా ద్వారా వచ్చిన పులి వీడియోలను తమ సెల్ ఫోన్ లలో షేర్ చేసుకుంటూ అందరూ అప్రమత్తమవుతున్నారు. పులి సమాచారం గురించి ఆదిలాబాద్ అటవీ రేంజ్ అధికారి గులాబ్ సింగ్ తో %ఖుఎజూ% దేశం ఫోన్ ద్వారా వివరణ కోరగా... సరిహద్దులో ఉన్న మంగి అటవీ ప్రాంతంలో పులి సంచారం వాస్తవమేనని, రోడ్డు మీదుగా నడుచుకుంటూ అక్కడి ఓ రైతు పత్తి చేనులో నుండి అటవీ ప్రాంతం వైపు వెళ్ళిందని, అక్కడి గ్రామస్తులు చూసినట్లు తెలిపారన్నారు. అయితే అక్కడి అటవీశాఖ అధికారులు తమతోను సమన్వయంగా పనిచేస్తూ పులి అడుగుజాడలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పులి సంరక్షణకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.
మంగి దాటి అర్లీ వైపు కూడా పులి వచ్చే అవకాశం ఉన్నందున భీంపూర్ మండలంలోని సరిహద్దు గ్రామాల ప్రజలను సైతం అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. స్థానిక గ్రామాల ప్రజలు రైతులు పులి సమాచారం తెలిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు.

# పోస్టుకార్డుల ఉద్యమం ఆరంభం

- సవాల్ విసరడం తప్పా మాట మీదే నిలబడే రకం కాని సిఎం
- రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరుసటి రోజే పరార్ అవుతాడు.." అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట మీద నిలబడే నేత కాదని అన్నారు.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బస్తీ మే సవాల్ అంటాడు.. మరుసటి రోజే పరార్ అవుతాడు.." అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట మీద నిలబడే నేత కాదని అన్నారు.రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం కాకునూరులో స్థానిక మహిళలతో కలిసి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీకి ఎమ్మెల్సీ కవిత పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. అక్కడ ముందుగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. షాద్ నగర్ నుంచే పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. వృద్ధులు, వికలాంగులు, మహిళలు సహా ఇతర పింఛన్లు పెంచేలా సోనియా గాంధీ తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత తన పోస్టు కార్డుల ద్వారా కోరారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.
ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సార్లు రైతు బంధు డబ్బులను ఎగవేసిందని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తున్నామని పేరు చెప్పి బస్సుల సంఖ్య తగ్గించారని ఆరోపించారు. ఇచ్చిన హామీ ప్రకారం ఉచిత బస్సు అమలుచేస్తూనే.. బస్సు ల సంఖ్య పెంచాలని కవిత డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క కాకునూరు గ్రామానికి చెందిన మహిళలకే ఈ 18 నెలల్లో 5 కోట్ల రూపాయలు బాకీ పడ్డారని, అడబిడ్డలకు స్కూటీలు ఇప్పించేందుకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.
పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ కింద రూ.1 లక్షతో పాటు తులం బంగారం సైతం ఇస్తామన్న ఎన్నికల హామీ ఏమైందని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. సీఎం రేవంత్ కేసీఆర్ జపం చేసుడు తప్ప ఇంకెం చేస్తున్నారని కవిత ప్రశ్నించారు.
కేసీఆర్ హయాంలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆమె ఆరోపించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులో ఒక్క తట్ట మట్టి తియ్యకుండానే కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలు అడ్వాన్స్ రూపంలో ఇచ్చారని ఆరోపించారు. అప్పు చేసిన రూ.2 లక్షల కోట్లను సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా ఏం పథకాలు ప్రవేశపెట్టకున్నాపర్వాలేదు, కానీ తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పెట్టిన పథకాలను కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు లేదని ఆందోళన వ్యక్తం చేశారు.

# చరిత్ర కలిగిన భాషలు

- ఇవి దేశానికి గుర్తింపు తీసుకురావడంతోపాటుగా..
- కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు
- కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు.
"గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?" అని ఎద్దేవా చేశారు.

# 9వ షెడ్యూల్ తోనే బీసీ రిజర్వేషన్లకు రక్షణ

- బీసీ కమిషన్ బహిరంగ విచారణలో తమ వాదన వినిపించిన నేతలు
- బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తేనే రక్షణ ఉంటుందని బిసి ఇంటలెక్చువల్ ఫోరం బీసీ కమిషన్ కు విజ్ఞప్తి చేసింది. శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అధ్యక్షతన, బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మి, తిరుమలగిరి సురేందర్, రాపోలు ప్రకాష్ సమక్షంలో 42% బిసి రిజర్వేషన్ల అంశంపై బహిరంగ విచారణ చేపట్టింది ఈ సందర్భంగా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం తరపున కోర్ కమిటీ సభ్యులు కె వి గౌడ్, కోఆర్డినేటర్ బైరు శేఖర్ లు కమిషన్ ముందు హాజరై బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం తరుపున వాదన పత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లడమే కాకుండా, ఇప్పటికే శాసనసభలో ఆమోదించిన బిల్లులను 9వ షెడ్యూల్లో చేర్పించేలా ఉద్యమించాలని కోరారు. అది మాత్రమే బీసీ హక్కుల పరిరక్షణకు శాశ్వత మార్గం. ఆర్డినెన్సుల జారీ చేయడం తాత్కాలిక ప్రయోజనాలకే పరిమితమయ్యే ప్రయత్నాలని పేర్కొన్నారు. బీసీలను మభ్య పెట్టే చర్యలుగా నిలుస్తాయని వివరించారు.
బీసీ లకుహక్కులు పక్కా కావాలంటే, న్యాయపరమైన కవచం అవసరం అది 9వ షెడ్యూల్ రూపంలోనే సాధ్యమని వారు అందులో కోరారు.

# 42 శాతం బీసీల రిజర్వేషన్

## 9వ షెడ్యూల్‌తోనే నిలబడుతుంది

డా.అవ్వారు వేణు కుమార్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బీసీలరా తస్మాత్ జాగ్రత్త, వద్దురా ఆర్డినెన్స్ - ముద్దు రా 9వ షెడ్యూల్ అంటూ బీసీ నాయకులు ఉండాలని ఏ ఐ ఓ బి సి జేఏసీ చైర్మన్ డాక్టర్ వారు వేణు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం తగిన చట్టపరమైన నిపుణుల సలహాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం అత్యంత కీలక సమయమని గుర్తు చేశారు .అంతేకాదు తాత్కాలికంగా ఓట్ల కోసం తీసుకునే నిర్ణయం కాకుండా,బీసీల దీర్ఘకాలిక భద్రత కోసం చర్యలు ఉండాలని అన్నారు. ముఖ్యంగా కె.కృష్ణమూర్తి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా -2010,అదేవిధంగా మహారాష్ట్రలోని వికాస్ రావు గవాల్కర్ కేసు వంటి సుప్రీం కోర్ట్ కీలకతీర్పుల ప్రకారం, ఓవరాల్ గా రిజర్వేషన్లు 50% మించకూడదని నిబంధన ఉన్నదని అన్నారు. దీంతో ఈ మధ్యకాలంలోనే కుల గణన తర్వాత బీహార్ ప్రభుత్వం రిజర్వేషన్ ను 68% పెంచితే పాట్నా -హై కోర్టు కొట్టివేసిన అనుభవం, గతంలో మహారాష్ట్ర -హైకోర్టు కొట్టివేసిన అనుభవం మన ముందు ఉందని తెలిపారు.1994 లో తమిళనాడు లో బీసీల రిజర్వేషన్ కొరకు మాజీ ముఖ్యమంత్రి జయలలిత
ఆనాటి ఢిల్లీ పెద్దలను కలిసి, ఒప్పించి బీసీలకు 69% రిజర్వేషన్లు, రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్లో చేర్పించి చట్టం చేయించిన ఘనత జయలలితది అని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిల్లు ప్రవేశ ప్రవేశపెట్టినప్పటి నుండి కనీసం రాష్ట్ర గవర్నర్, మోడీ తో బిల్లుపై చర్చించకుండా బీసీ సమాజం, బీసీ సంఘాల మధ్య ఐక్యతన లేకుంటా చేస్తున్నారన్నారు.1994 తమిళనాడు రిజర్వేషన్ యాక్ట్ ద్వారా బీసీలు 69% రిజర్వేషన్ 31 సంవత్సరాలుగా అక్కడ బీసీలు విద్యా,ఉద్యోగ,వ్యాపార, రాజకీయ రంగాలలో ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగి వచ్చారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ,అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోకుండా, సామాజిక న్యాయం పట్ల బాధ్యత వహించకుండా,గత ప్రభుత్వం మాదిరిగా ఆర్డినెన్సతో ఆవు -తోడేలు ఆట ఆడుతున్నాడు అని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నిలబడడానికి న్యాయ సలహాలు తీసుకోకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే, రాష్ట్ర వ్యాప్తంగా బీసీల ఆగ్రహం చవిచూడవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

# సూళ్లూరుపేటలో 70 కేజీల గంజాయి పట్టివేత

## తమిళనాడుకు చెందిన ఇద్దరు అరెస్టు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: సూళ్లూరుపేట లో భారీగా గంజాయి పట్టుకున్నారు. ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రా మీదుగా తమిళనాడు కు గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నారు. 20 లక్షలు విలువైన 70కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అంతరాష్ట్ర గంజాయి స్మగ్లర్లను పట్టుకోవడంతో పాటు ఓ కారు ను సీజ్ చేశారు సూళ్లూరుపేట పోలీసులు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పై కేసు పెట్టి కోర్టుకు హాజరు పరిచారు.





# ప్రపంచ ఆర్థిక భవిష్యత్

# క్రిప్టో కరెన్సీ

## గత కొంతకాలంగా క్రిప్టోకరెన్సీకి పెరుగుతున్న ప్రజాదరణ

## దేశ వ్యాప్తంగా కోట్ల రూపాయల్లో క్రిప్టో వ్యాపారం

**ప్రస్తుతం క్రిప్టోకరెన్సీ తో ప్రపంచవ్యాప్తంగా అనేక చోట్ల చాలా కార్యకలాపాలు జరుగుతున్నాయి. దీనిని పలు ప్రాంతాల్లో అధికారికంగా గుర్తించగా, మరికొన్ని చోట్ల మాత్రం నిషేధించారు. ఇక ఇండియా విషయానికి వస్తే ఇక్కడ మాత్రం అధికారికంగా అనుతించలేదు. అయినప్పటికీ ఇటీవల సంవత్సరాలలో క్రిప్టోకరెన్సీకి సంబంధించి పెట్టుబడిదారులలో భారీగా ప్రజాదరణ పెరిగింది. తక్కువ సమయంలో పెట్టుబడులు పెట్టి కోటీశ్వరులు కావాలని అనేక మంది వీటిలో పెట్టుబడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కోట్ల రూపాయల్లో క్రిప్టో వ్యాపారం చేస్తున్నారు. దీని ద్వారా అనేక మంది లాభపడుతుండగా, నష్టపోతున్న వారు సైతం ఉన్నారు.**

క్రిప్టోకరెన్సీ, కొన్నిసార్లు క్రిప్టో-కరెన్సీ లేదా క్రిప్టో అని పిలుస్తారు, ఇది డిజిటల్‌గా లేదా వర్చువల్‌గా ఉనికిలో ఉన్న మరియు లావాదేవీలను సురక్షితంగా ఉంచడానికి క్రిప్టోగ్రఫీని ఉపయోగించే ఏదైనా కరెన్సీ. క్రిప్టోకరెన్సీలకు కేంద్ర జారీ చేసే లేదా నియంత్రించే అధికారం లేదు, బదులుగా లావాదేవీలను రికార్డ్ చేయడానికి మరియు కొత్త యూనిట్లను జారీ చేయడానికి వికేంద్రీకృత వ్యవస్థను ఉపయోగిస్తుంది.

**క్రిప్టోకరెన్సీ ఎలా పనిచేస్తుంది?**

క్రిప్టోకరెన్సీలు బ్లాక్‌చెయిన్ అని పిలువబడే పంపిణీ చేయబడిన పబ్లిక్ లెడ్జర్‌పై నడుస్తాయి, ఇది కరెన్సీ హోల్డర్లు నవీకరించిన మరియు కలిగి ఉన్న అన్ని లావాదేవీల రికార్డు.క్రిప్టోకరెన్సీ యూనిట్లు మైనింగ్ అనే ప్రక్రియ ద్వారా సృష్టించబడతాయి, ఇందులో నాణేలను ఉత్పత్తి చేసే సంక్లిష్టమైన గణిత సమస్యలను పరిష్కరించడానికి కంప్యూటర్ శక్తిని ఉపయోగించడం జరుగుతుంది. వినియోగదారులు బ్రోకర్ల నుండి కరెన్సీలను కూడా కొనుగోలు చేయవచ్చు, ఆపై వాటిని నిల్వ చేయవచ్చు మరియు క్రిప్టోగ్రాఫిక్ వాలెట్‌లను ఉపయోగించి ఖర్చు చేయవచ్చు.మీరు క్రిప్టోకరెన్సీని కలిగి ఉంటే, మీరు ప్రత్యక్షంగా ఏమీ కలిగి ఉండరు. మీరు కలిగి ఉన్నది విశ్వసనీయ మూడవ పక్షం లేకుండా ఒక వ్యక్తి నుండి మరొకరికి రికార్డు లేదా కొలత యూనిట్‌ను తరలించడానికి మిమ్మల్ని అనుమతించే కీ. 2009 నుండి బిట్‌కాయిన్ ఉన్న ప్పటికీ, క్రిప్టోకరెన్సీలు మరియు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ యొక్క అనువర్తనాలు ఇప్పటి కీ ఆర్థిక పరంగా ఉద్భవిస్తున్నాయి మరియు భవిష్యత్తులో మరిన్ని ఉపయోగాలు ఆశించబడతాయి. బాండ్లు, స్టాక్‌లు మరియు ఇతర ఆర్థిక ఆస్తులతో సహా లావాదేవీలను చివరికి ఈ సాంకేతికతను ఉపయోగించి వర్తకం చేయ వచ్చు.

### క్రిప్టోకరెన్సీని నిషేధించబడిన దేశాలు

ఆఫ్ఘనిస్తాన్, అల్జీరియా, బంగ్లాదేశ్, బొలీవియా, చైనా, ఈజిప్ట్, ఘనా, ఇరాక్, కువైట్, లెసోతో, లిబియా, మొరాకో, మయన్మార్, నేపాల్ ఉత్తర మాసిడోనియా, రిపబ్లిక్ ఆఫ్ కాంగో సౌదీ అరేబియా, సియెర్రా లియోన్ ట్యునీషియా

**క్రిప్టోకరెన్సీని ఎలా కొనుగోలు చేయాలి**

క్రిప్టోకరెన్సీని సురక్షితంగా ఎలా కొనుగోలు చేయాలో మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. సాధారణంగా మూడు దశలు ఉంటాయి. ఇవి:

**ప్లాట్‌ఫామ్‌ను ఎంచుకోవడం** మొదటి దశ ఏ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించాలో నిర్ణయించడం. సాధారణం గా, మీరు సాంప్రదాయ బ్రోకర్ లేదా అంకితమైన క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ మధ్య ఎంచుకోవచ్చు:

సాంప్రదాయ బ్రోకర్లు. వీరు క్రిప్టోకరెన్సీని కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి మార్గాలను అందించే ఆన్‌లైన్ బ్రోకర్లు, అలాగే స్టాక్‌లు, బాండ్‌లు మరియు %జుఖీ%లు వంటి ఇతర ఆర్థిక ఆస్తులు. ఈ ప్లాట్‌ఫారమ్‌లు తక్కువ ట్రేడింగ్ ఖర్చులను అందిస్తాయి కానీ తక్కువ క్రిప్టో ఫీచర్‌లను అందిస్తాయి. క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్‌లు. ఎంచుకోవడానికి అనేక క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్‌లు ఉన్నాయి, ప్రతి ఒక్కటి వేర్వేరు క్రిప్టోకరెన్సీలు, వాలెట్ నిల్వ, వడ్డీ-బేరింగ్ ఖాతా ఎంపికలు మరియు మరిన్నింటిని అందిస్తాయి. అనేక ఎక్స్ఛేంజ్‌లు ఆస్తి ఆధారిత రుసుములను వసూలు చేస్తాయి.వివిధ ప్లాట్‌ఫారమ్‌లను పోల్చినప్పుడు, ఏ క్రిప్టోకరెన్సీలు ఆఫర్‌లో ఉన్నాయి, అవి ఏ రుసుములు వసూలు చేస్తాయి, వాటి భద్రతా లక్షణాలు, నిల్వ మరియు ఉపసంహరణ ఎంపికలు మరియు ఏవైనా విద్యా వనరులను పరిగణించండి.

**మీ ఖాతాకు నిధులు సమకూర్చడం :** మీరు మీ ప్లాట్‌ఫామ్‌ను ఎంచుకున్న తర్వాత, తదుపరి దశ మీ ఖాతాకు నిధులు సమకూర్చడం, తద్వారా మీరు ట్రేడింగ్ ప్రారంభించవచ్చు. చాలా క్రిప్టో ఎక్స్ఛేంజీలు వినియోగదారులు తమ డెబిట్ లేదా క్రెడిట్ కార్డులను ఉపయోగించి %ఖు% డాలర్, బ్రిటిష్ పౌండ్ లేదా యూరో వంటి ఫియట్ (అంటే ప్రభుత్వం జారీ చేసిన) కరెన్సీలను ఉపయోగించి క్రిప్టోను కొనుగోలు చేయడానికి అనుమతిస్తాయి - అయితే ఇది ప్లాట్‌ఫారమ్‌ను బట్టి మారుతుంది. క్రెడిట్ కార్డులతో క్రిప్టో కొనుగోళ్లు ప్రమాదకరంగా పరిగణించబడతాయి మరియు కొన్ని ఎక్స్ఛేంజీలు వాటికి మద్దతు ఇవ్వవు. కొన్ని క్రెడిట్ కార్డ్ కంపెనీలు క్రిప్టో లావాదేవీలను కూడా అనుమతించవు. ఎందుకంటే క్రిప్టోకరెన్సీలు చాలా అస్థిరంగా ఉంటాయి మరియు కొన్ని ఆస్తులకు అప్పుల్లోకి వెళ్లడం లేదా అధిక క్రెడిట్ కార్డ్ లావాదేవీ రుసుములను చెల్లించే ప్రమాదం లేదు. కొన్ని ప్లాట్‌ఫారమ్‌లు %ూజు% బదిలీలు మరియు వైర్ బదిలీలను కూడా అంగీకరిస్తాయి. ఆమోదించబడిన చెల్లింపు పద్ధతులు మరియు డిపాజిట్లు లేదా ఉపసంహరణలకు తీసుకునే సమయం ప్లాట్‌ఫారమ్‌కు మారుతూ ఉంటాయి. అదేవిధంగా, డిపాజిట్లు క్లియర్ కావడానికి పట్టే సమయం చెల్లింపు పద్ధతిని బట్టి మారుతుంది.పరిగణించవలసిన ముఖ్యమైన అంశం ఫీజులు. వీటిలో సంభావ్య డిపాజిట్ మరియు ఉపసంహరణ లావాదేవీ రుసుములు మరియు ట్రేడింగ్ రుసుములు ఉన్నాయి. చెల్లింపు పద్ధతి మరియు ప్లాట్‌ఫారమ్‌ను బట్టి ఫీజులు మారుతూ ఉంటాయి, ఇది ప్రారంభంలోనే పరిశోధించాల్సిన విషయం.

**ఆర్డర్ చేయడం :** మీరు మీ బ్రోకర్ లేదా ఎక్స్ఛేంజ్ వెబ్ లేదా మొబైల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఆర్డర్ చేయవచ్చు. మీరు క్రిప్టోకరెన్సీలను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటే, "కొనండి" ఎంచుకోవడం, ఆర్డర్ రకాన్ని ఎంచుకోవడం, మీరు కొనుగోలు చేయాలనుకుంటున్న క్రిప్టోకరెన్సీల మొత్తాన్ని నమోదు చేయడం మరియు ఆర్డర్‌ను నిర్ధారించడం ద్వారా మీరు అలా చేయవచ్చు. అదే ప్రక్రియ "అమ్మకం" ఆర్డర్‌లకు వర్తిస్తుంది.క్రిప్టోలో పెట్టుబడి పెట్టడానికి ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో పేపాల్, క్యాష్ యాప్ మరియు వెన్మో వంటి చెల్లింపు సేవలు ఉన్నాయి, ఇవి వినియోగదారులు క్రిప్టోకరెన్సీలను కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి లేదా కలిగి ఉండటానికి అనుమతిస్తాయి. అదనంగా, ఈ క్రింది పెట్టుబడి సాధనాలు ఉన్నాయి:

**నియంత్రించే దిశగా**

అయితే 2021లో క్రిప్టోకరెన్సీ బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం అధికారికంగా క్రిప్టోకరెన్సీని నియంత్రించే దిశగా అడుగు వేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన అధికారిక డిజిటల్ కరెన్సీని రూపొందించడానికి ఓ బిల్లును ప్రవేశపెట్టారు. ఇది అన్ని ఇతర ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను కూడా నిషేధిస్తుందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే 2022 యూనియన్ బడ్జెట్‌లో వర్చువల్ డిజిటల్ ఆస్తులు లేదా క్రిప్టోకరెన్సీల నుంచి వచ్చే లాభాలపై ప్రభుత్వం 30% పన్ను, 1% టిడిఎస్ విధించింది.

ఈ నేపథ్యంలో క్రిప్టోకరెన్సీని బహుమతిగా స్వీకరించినా లేదా బదిలీ చేసినా బహుమతి పొందిన వ్యక్తికి పన్ను విధించబడుతుంది. అయితే వర్చువల్ కరెన్సీపై పన్ను విధించాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం స్వీకరించినప్పటికీ బిట్‌కాయిన్ వంటి కరెన్సీలు భారతదేశంలో చట్టబద్ధమైనవా కాదా అనే దానిపై మాత్రం ప్రభుత్వం ఇంకా అధికారికంగా నిర్ణయం తీసుకోలేదు.



## క్రిప్టోకరెన్సీ ఉదాహరణలు



వేలాది క్రిప్టోకరెన్సీలు ఉన్నాయి. బాగా తెలిసిన వాటిలో కొన్ని:

**బిట్‌కాయిన్:** 2009లో స్థాపించబడిన బిట్ కాయిన్ మొదటి క్రిప్టోకరెన్సీ మరియు ఇప్పటికీ ఎక్కువగా వర్తకం చేయబడుతోంది. ఈ కరెన్సీని సతోషి నకమోటో అభివృద్ధి చేశారు - ఖచ్చితమైన గుర్తింపు తెలియని వ్యక్తి లేదా వ్యక్తుల సమూహా నికి మారుపేరుగా విస్తృతంగా నమ్ముతారు.

**ఎథెరియం:**2015లో అభివృద్ధి చేయబడిన ఎథెరియం అనేది దాని స్వంత క్రిప్టోకరెన్సీతో కూడిన బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫామ్, దీనిని ఈథర్ (%జు౧%) లేదా ఎథెరియం అని పిలుస్తారు. ఇది బిట్‌కాయిన్ తర్వాత అత్యంత ప్రజాదరణ పొందిన క్రిప్టోకరెన్సీ.

**లిట్‌కాయిన్:** ఈ కరెన్సీ బిట్‌కాయిన్‌తో సమానంగా ఉంటుంది కానీ మరిన్ని లావాదేవీలను అనుమతించడానికి వేగవంతమైన చెల్లింపులు మరియు ప్రక్రియలతో సహా కొత్త ఆవిష్కరణలను అభివృద్ధి చేయడానికి మరింత వేగంగా కదిలింది.

**రిపుల్:** రిపుల్ అనేది 2012లో స్థాపించబడిన పంపిణీ చేయబడిన లెడ్జర్ వ్యవస్థ. క్రిప్టోకరెన్సీని మాత్రమే కాకుండా వివిధ రకాల లావాదేవీలను ట్రాక్ చేయడానికి రిపుల్‌ను ఉపయోగిం చవచ్చు. దీని వెనుక ఉన్న కంపెనీ వివిధ బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలతో కలిసి పనిచేసింది. బిట్‌కాయిన్ కాని క్రిప్టోకరెన్సీలను సమిష్టిగా "ఆల్ట్‌కాయిన్‌లు" అని పిలుస్తారు.

## ఒక్కో దేశంలో ఒక్కో విధంగా క్రిప్టోకరెన్సీ నిబంధనలు



**అమెరికాలో :** USలో పన్ను ప్రయోజనాల కోసం క్రిప్టోకరెన్సీలను ఆస్తులుగా పరిగణిస్తారు. క్రిప్టో కరెన్సీలకు సంబంధించి ఏవైనా లావాదేవీ జరిగితే తప్పనిసరిగా పన్ను రిటర్న్‌లో నమోదు చేయాలి. యూఎస్‌లో, ఫియట్, టోకెన్ ఎయిర్‌డ్రాప్‌లు, మైనింగ్ లేదా స్టాకింగ్ క్రిప్టో కోసం క్రిప్టోను విక్రయించడం, ఒక టోకెన్‌ను మరొకదానికి కొనుగోలు చేయడంపై పన్నులు వర్తిస్తాయి. మూలధన లాభాలు, ఆదాయపు పన్నుల రేట్లు 0 నుంచి 37 శాతం మధ్య ఉంటాయి.

**యునైటెడ్ కింగ్‌డమ్ :** యునైటెడ్ కింగ్‌డమ్‌లో క్రిప్టో లేదా క్యాపిటల్ గెయిన్స్‌లో ఆదాయంపై పన్నులు అమల్లో ఉంటాయి. దీనిపై వర్తించే పన్ను రేట్లు 10 శాతం నుంచి 20 శాతం మధ్య ఉన్నాయి. ఫియట్‌ను ఉపసంహరించుకోవడానికి క్రిప్టోను విక్రయించడం, మరొక టోకెన్ కోసం టోకెన్‌లను వర్తకం చేయడం, నిజమైన ఆస్తులకు చెల్లించడానికి క్రిప్టోను ఉపయోగించడం, క్రిప్టోలో లాభాలు ఆర్జించడం అన్నింటికీ ఇక్కడ పన్నులు వర్తిస్తాయి.

**ఇటలీ :** ఇటలీలో క్రిప్టోకరెన్సీలు ఆర్థిక సాధనంగా పరిగణించబడతాయి. ఇవి మూలధన లాభాల పన్నుకు లోబడి ఉంటాయి. పోర్ట్‌ఫోలియో విలువ 2000 యూరోలు దాటితే 26 శాతం మూలధన లాభాల పన్ను ఉంటుంది.

**జర్మనీ :** జర్మనీలో క్రిప్టోకరెన్సీలు వ్యక్తిగత ఆస్తిగా పరిగణించబడతాయి. ఇవి ఆదాయపు పన్నుకు లోబడి ఉంటాయి. మూలధన లాభాల పన్ను సాధారణంగా వ్యక్తులకు కాదు వ్యాపారాలకు వర్తిస్తుంది. ఒక వ్యక్తి సంపాదించిన లాభం 600ఆ కంటే తక్కువగా ఉంటే అది పన్ను రహితం. జర్మన్ పన్ను చట్టం ప్రకారం వ్యక్తిగత ఆస్తిపై ఆదాయపు పన్ను వర్తిస్తుంది. పన్ను రేటు 0 నుంచి 45 శాతం.

**పోర్చుగల్:** పోర్చుగల్లో క్రిప్టోకరెన్సీలను మూలధన ఆదాయం లేదా స్వయం ఉపాధి ఆదాయంగా పరిగణిస్తారు. క్రిప్టో నుంచి వచ్చిన ఆదాయంపై 28 శాతం చొప్పున పన్ను విధించబడుతుంది. క్రిప్టో మైనింగ్, వెరిఫికేషన్, టోకెన్ జారీపై 14.5 శాతం నుంచి 53 శాతం మధ్య పన్నులు విధించబడతాయి.



## క్రిప్టోకరెన్సీ అంటే ఏమిటి?

క్రిప్టోకరెన్సీ అనేది లావాదేవీలను ధృవీకరించడానికి బ్యాంకులపై ఆధారపడని డిజిటల్ చెల్లింపు వ్యవస్థ. ఇది పీర్-టు-పీర్ వ్యవస్థ, ఇది ఎక్కడైనా ఎవరైనా చెల్లింపులను పంపడానికి మరియు స్వీకరించడానికి వీలు కల్పిస్తుంది. వాస్తవ ప్రపంచంలో భౌతిక డబ్బుగా తీసుకెళ్లబడటానికి మరియు మార్పిడి చేయబడటానికి బదులుగా, క్రిప్టోకరెన్సీ చెల్లింపులు నిర్దిష్ట లావాదేవీలను వివరించే ఆన్‌లైన్ డేటాబేస్‌కు పూర్తిగా డిజిటల్ ఎంట్రీలుగా ఉన్నాయి. మీరు క్రిప్టోకరెన్సీ నిధులను బదిలీ చేసినప్పుడు, లావాదేవీలు పబ్లిక్ లెడ్జర్‌లో నమోదు చేయబడతాయి. క్రిప్టోకరెన్సీ డిజిటల్ వాలెట్లలో నిల్వ చేయబడుతుంది. లావాదేవీలను ధృవీకరించడానికి క్రిప్టోకరెన్సీ దాని పేరును పొందింది ఎందుకంటే ఇది లావాదేవీలను ధృవీకరించడానికి ఎన్‌క్రిప్షన్‌ను ఉపయోగిస్తుంది. దీని అర్థం అధునాతన కోడింగ్ వాలెట్‌లు మరియు పబ్లిక్ లెడ్జర్‌ల మధ్య క్రిప్టోకరెన్సీ డేటాను నిల్వ చేయడం మరియు ప్రసారం చేయడంలో పాల్గొంటుంది. ఎన్‌క్రిప్షన్ యొక్క లక్ష్యం భద్రత మరియు భద్రతను అందించడం. మొదటి క్రిప్టోకరెన్సీ బిట్‌కాయిన్, ఇది 2009లో స్థాపించబడింది మరియు నేటికీ బాగా ప్రసిద్ధి చెందింది. క్రిప్టోకరెన్సీలపై ఎక్కువ ఆసక్తి లాభం కోసం వ్యాపారం చేయడమే, కొన్నిసార్లు స్పెక్యులేటర్లు ధరలను ఆకాశానికి ఎత్తేస్తారు.



# కరుణ్ నాయర్ బ్యాటింగ్ లో రానిస్తాడని ఆశించాను: పుజారా



అదృష్టం ఒక్కసారే తలుపు తడుతుందంటారు. కానీ అతడికి రెండుసార్లు లక్ తగిలింది. ఇంటర్నేషనల్ కెరీర్ ముగిసిందనుకుంటున్న తరుణంలో అనూహ్యంగా పుంజుకుని సెకండ్ చాన్స్ దక్కించుకున్నాడు. అయితే ఈ అవకాశాన్ని కూడా జారవిచుకునే పరిస్థితిలో నిలిచాడు. అతడు ఎవరో కాదు టీమిండియా సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్. ఊహించని విధంగా టెస్ట్ జట్టులో చోటు సంపాదించిన ఈ విదర్భ క్రికెటర్.. వరుస వైఫల్యాలతో జట్టుకు భారంగా మారుతున్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన మూడు టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ విఫలం కావడంతో అతడిని టీమ్ నుంచి తప్పించాలన్న డిమాండ్లు రోజురోజుకు అధికమవుతున్నాయి.బ్యాటింగ్ భారం మోస్తాడనుకుంటే.. 33 ఏళ్ల కరుణ్ నాయర్.. ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌కు ఎంపికై తన పునరాగమాన్ని ఘనంగా చాటాడు. 3006 రోజుల విరామం తర్వాత జాతీయ జట్టులో చోటు దక్కించుకుని అందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తాడు. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి సెలెక్టర్ల కంట్లో పడడడంతో ఇంగ్లండ్ టూర్‌కు ఎంపికయ్యాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి రిటైర్మెంట్ నేపథ్యంలో బ్యాటింగ్ భారాన్ని మోస్తాడన్న భరోసాతో బీసీసీఐ అతడిని ఎంపిక చేసింది. అయితే గత 2 టెస్టుల్లో అతడి తీరు స్థాయికి తగ్గట్టు లేకపోవడంతో విమర్శలు ఎదుర్కొన్నాడు. ప్రస్తుతం లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 40 పరుగులు సాధించాడు. 5 ఇన్నింగ్స్‌లో కలిపి కేవలం 117 పరుగులు మాత్రమే చేశాడు. ఇదే ఇన్నింగ్స్‌లో శుబమన్ గిల్ 601 పరుగులు సాధించి సత్తా చాటాడు. దీని బట్టే చూస్తే కరుణ్ ఎంతగా విఫలమయ్యాడన్నది .మూడో టెస్ట్ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ కరుణ్ ఆటతీరు ఇలాగే కొనసాగితే జట్టులో అతడి స్థానం గల్లంతయ్యే అవకాశం ఉందని సీనియర్లు హెచ్చరిస్తున్నారు. రెండో ఇన్నింగ్స్‌లో విఫలమయితే ముప్పు తప్పదని చతేశ్వర్ పూజారా అభిప్రాయపడ్డాడు. భారీ స్కోరు చేయడంలో కరుణ్ విఫలమవుతున్నాడని, అనవసర తప్పిదాలతో వికెట్ పారేసుకుంటున్నారని పూజారా వ్యాఖ్యానించాడు. రెండంకెల స్కోరును భారీ స్కోరుగా మలచడానికి అతడు ప్రయత్నం చేయాలని సూచించాడు. క్రీజులోనే పాతుకుపోవడం ద్వారా తప్పిదాలకు ఆస్కారం కలుగుతోందని విశ్లేషించాడు. బ్యాక్‌ఫుట్ చురుగ్గా కదపడం ద్వారా పరుగులు సాధించొచ్చని సలహాయిచ్చాడు. సెకండ్ ఇన్నింగ్స్‌లో కరుణ్ ఎక్కువ స్కోరు చేస్తాడన్న ఆశాభావాన్ని పూజారా వ్యక్తం చేశాడు. కరుణ్ లాంటి బ్యాటర్‌కు సిరీస్‌లో తనదైన ముద్ర వేయడానికి ఆరు ఇన్నింగ్స్‌లు సరిపోతాయని . తర్వాతి ఇన్నింగ్స్‌లో ఎన్ని పరుగులు చేస్తాడనే దానిపై కరుణ్ భవితవ్యం ఆధారపడి ఉంటుందని క్రీడా పండితులు అభిప్రాయపడుతున్నారు. అతడి స్థానానికి పోటీ ఎక్కువగా ఉంది. మొదటి టెస్ట్‌లో బాగానే ఆడినప్పటికీ జట్టులో స్థానం కోల్పోయిన యువ ఆటగాడు సాయి సుదర్శన్ మళ్లీ చోటు దక్కించుకోవడానికి వేచిచూస్తున్నాడు. మరో టాలెంటెడ్ ప్లేయర్ అభిమన్యు ఈశ్వరన్ కూడా జట్టులో స్థానం సంపాదించి సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన అనధికారిక టెస్టుల్లో మూడు అర్ధ సెంచరీలతో సహా 227 పరుగులు చేసిన ధ్రువ్ జురెల్ కూడా రేసులో ఉన్నాడు. కాబట్టి కరుణ్‌కు ఇది పరీక్షా సమయం. తనకు స్థాయికి తగినట్టు భారీ ఇన్నింగ్స్ ఆడితేనే జట్టులో అతడి చోటుకు భరోసా ఉంటుంది. లేకపోతే పునరాగమనం మూన్నాళ్ల ముచ్చటే అవుతుంది. చూద్దాం నాయర్ ఏం చేస్తాడో.

# వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేత జానిక్ సిన్నర్



శుక్రవారం చివరిలో జరిగిన వింబుల్డన్ సెమీఫైనల్లో శారీరకంగా బలహీనంగా ఉన్న నోవాక్ జొకోవిచ్‌ను జానిక్ సిన్నర్ నిర్దాక్షిణ్యంగా కూల్చివేసి, పురుషుల టెన్నిస్ స్వర్ణ తరానికి చరమగీతం పాడించి ఉండవచ్చు. నిజం చెప్పాలంటే, స్వర్ణ తరం చాలా కాలం క్రితం పోయింది. 2000ల మధ్య నుండి 2010ల చివరి వరకు ఒక దశాబ్దానికి పైగా, జొకోవిచ్, రాఫెల్ నాదల్ మరియు రోజర్ ఫెదరర్ ఈ క్రీడను కొత్త శిఖరాలకు తీసుకెళ్లారు. వ్యక్తిగతంగా కాదు, సమిష్టిగా, గ్రాండ్ స్లామ్‌ల చివరి దశలలో దాదాపు ఎల్లప్పుడూ ఒకరినొకరు కలుసుకుని, క్రీడను తప్పక చూడగలిగేలా చేయడం ద్వారా. వారు నెమ్మదిగా క్షీణించినప్పుడు, టెన్నిస్ కోల్పోయినది వారు గెలవగలిగిన మేజర్‌ల సంఖ్య కాదు, కానీ వారు ఎదుర్కొన్న పెద్ద మ్యాచ్‌లకు ఇచ్చిన చరిత్ర మరియు ప్రాముఖ్యత యొక్క ఉన్నత భావన. మరియు గత నెలలో, కార్లోస్ అల్కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌లో ఐదు సెట్ల ఎపిక్‌లో సిన్నర్‌ను ఓడించి రెండు సెట్ల లోటు మరియు డబుల్ ఛాంపియన్‌షిప్ పాయింట్ నుండి కోలుకోవడం ద్వారా, ఆ భావం ఏదో ఒకవిధంగా తిరిగి వచ్చింది. ఈ మ్యాచ్ నాణ్యతను ఉత్పత్తి చేస్తుందని ఆసక్తిగల ఆటగాళ్లు మరియు ఆసక్తిగల పరిశీలకులు ఇప్పటికే తెలుసుకుని ఉండవచ్చు - 2022 ఓపెన్‌లో వారి ఐదు సెట్ల క్వార్టర్ ఫైనల్ ఈ దశాబ్దంలో ఇప్పటివరకు ఆడిన అత్యుత్తమ టెన్నిస్ కావచ్చు - కానీ వారి మొదటి మేజర్ ఫైనల్‌లో, వారు ఆశ్చర్యకరమైన మ్యాచ్‌ను ప్రదర్శించారు, ఉద్రిక్తత పెరిగేకొద్దీ స్థాయి కూడా పెరిగింది. టెన్నిస్ మళ్ళీ తప్పక చూడవలసినదిగా మారింది.

# ఇటలీ కెప్టెన్ జో బర్న్స్
# ఇతను ధోనీ 'వీడ్కోలు' టెస్టులో ఆసీస్ ఆడాడు



2014 డిసెంబర్ 26.. ఆస్ట్రేలియా - భారత జట్ల మధ్య మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ వేదికగా బాక్సింగ్ డే టెస్టు. కానీ, అదే ఓ క్రికెట్ దిగ్గజానికి చివరిదని అస్సలు ఊహించలేదు. ఆ మ్యాచ్ ముగియగానే 'కెప్టెన్ కూల్' ఎంఎస్ ధోనీ తన సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పేశాడు. ఆ తర్వాత వన్డేలు, టీ20లకు సారథ్యం వహించిన సంగతి తెలిసిందే.అదే టెస్టు.. భారత క్రికెటర్ కేఎల్ రాహుల్‌కు అరంగేట్ర మ్యాచ్. అతడితోపాటు మరొకరు కూడా డెబ్యూ చేశాడు. కానీ, అతడు ఆస్ట్రేలియా తరఫున ఆడాడు. పేరు జో బర్న్స్. కట్ చేస్తే.. 11 ఏళ్ల తర్వాత కేఎల్ రాహుల్ భారత్ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. కానీ, 'ఆసీస్' ప్లేయర్ మాత్రం ఆరేళ్లకే టీమ్‌లో చోటు కోల్పోయి ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. అప్పుడు కేవలం 23 టెస్టులు మాత్రమే ఆడాడు. ఇక అక్కడ కష్టమని మరో దేశానికి వలస వెళ్లిపోయాడు. ఇప్పుడు ఇవన్నీ ఎందుకంటారా? క్రికెట్‌లో ఇటలీ సరికొత్త చరిత్రకు అతడి సారథ్యంలోనే నాంది పడింది. జో బర్న్స్ 2020లో ఆసీస్ జట్టుకు వీడ్కోలు పలికి.. 2025లో ఇటలీ సారథిగా ఆ జట్టును టీ20 ప్రపంచకప్ టోర్నీకి అర్హత సాధించేలా చేశాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ యూరప్ రీజియన్ నుంచి ఇటలీ బరిలోకి దిగింది. కనీస పోటీ అయినా ఇస్తుందా? అన్న అనుమానాలు. గతేడాది గెరెత్ బెర్గ్ నుంచి బర్న్స్ జట్టు పగ్గాలు అందుకొన్నప్పుడు ఇటలీ పరిస్థితి ఇదీ. పాయింట్ల పట్టికలో టాప్‌లోకి రాకపోయినా.. కొన్ని విజయాలైనా సాధిస్తే చాలని అక్కడి అభిమానులు సంబరపడ్డారు. తమ చివరి లీగ్ స్టేజ్ మ్యాచ్‌కు వచ్చేసరికి అవకాశాలు బాగానే ఉన్నప్పటికీ.. నెదర్లాండ్స్, జెర్సీతో కలిసి ఇటలీ పోటీపడాల్సి వచ్చింది. టీ20ల్లో నెదర్లాండ్స్‌కు ఎంతో అనుభవం ఉంది. చివరి లీగ్ మ్యాచ్‌లో తాము నిర్దేశించిన 135 పరుగుల టార్గెట్‌ను నెదర్లాండ్స్ 15 ఓవర్లలోనే ఛేదిస్తే ఇటలీకి బదులు జెర్సీ క్వాలిఫై అయ్యేది. అయితే, నెదర్లాండ్స్ 16.2 ఓవర్లలో విజయం సాధించింది. దీంతో ఐదేసి పాయింట్లతో ఉన్నప్పటికీ.. జెర్సీ (o0.306) కంటే ఇటలీ (0o612) నెట్ రన్‌రేట్‌లో ముందు ఉండటంతో తొలిసారి పొట్టి కప్ టోర్నీకి జెర్సీ 85 వెనక ఇదీ కథ.. ఆస్ట్రేలియా నుంచి ఇటలీకి మారిన తర్వాత బర్న్స్ తన జెర్సీ నెంబర్‌ను 85గా తీసుకున్నాడు. ఈ నెంబర్ వెనక క్రికెట్‌కు సంబంధించే కాకుండా.. వ్యక్తిగత అంశాలూ ఉన్నాయి. ఈ లోకం నుంచి వెళ్లిపోయిన తన సోదరుడు డొమినిక్‌కు గుర్తుగా ఈ నెంబర్‌ను తీసుకున్నట్లు పలు సందర్భాల్లో వెల్లడించాడు. గతేడాది ఫిబ్రవరిలో డొమినిక్ ప్రాణాలు విడిచాడు. అతడు ఆస్ట్రేలియాలో సబ్ డిస్ట్రిక్ట్ స్థాయి క్రికెటర్. బర్న్స్ బర్త్‌డే కూడా ఇదే సంవత్సరం కావడంతో మరింత అనుబంధం ముడిపడి ఉంది. ఇప్పుడు క్రికెట్‌లోనూ.ఇటలీ అనగానే ఫుట్‌బాల్, టెన్నిస్ గుర్తుకొస్తుంది. పోలో మాల్దిని, రాబర్టో బెగ్గియో ఇలా చాలామంది స్టార్లు ఉన్నారు. టెన్నిస్‌లో ప్రస్తుతం టాప్ ఆటగాడు యానిక్ సినర్, జాస్మిన్ పావోలిని అదరగొట్టేస్తున్నారు. ఇప్పుడు క్రికెట్‌లోనూ తమ దేశం పేరు వినిపించేందుకు అక్కడి క్రికెటర్లు సిద్ధమయ్యారు. అయితే, వారికి ఆర్థికంగా ఇబ్బందులు తప్పడం లేదు. ఓవైపు ఉద్యోగాలు చేసుకుంటూనే మ్యాచులు ఆడుతున్నవారూ లేకపోలేదు. ఇప్పుడీ 35 ఏళ్ల బర్న్స్ నాయకత్వంలో ఇటలీ ప్రపంచ క్రికెట్ వేదికపై పోటీపడేందుకు సిద్ధపడుతున్న వేళ.. అక్కడి ప్రజల నుంచీ భారీగానే మద్దతు దక్కడం ఖాయంగానే కనిపిస్తోంది.

# లివర్పూల్ జెర్సీ నంబర్ 20 రద్దు

డియోగో జోటా క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించినప్పుడు ధరించిన నంబర్ 20 జెర్సీని రిటైర్ చేయాలని క్లబ్ నిర్ణయించినట్లు లివర్‌పూల్ ప్రకటించింది. 28 ఏళ్ల జోటా తన సోదరుడు ఆండ్రీ సిల్వాతో కలిసి స్పెయిన్‌లోని వాయువ్య నగరమైన జమోరా సమీపంలో జరిగిన కారు ప్రమాదంలో మరణించాడు.ఈ నంబర్‌ను క్లబ్‌లోని అన్ని స్థాయిలలో, వారి మహిళా జట్టుతో పాటు వారి అకాడమీ జట్టు కూడా రిటైర్ చేస్తుంది. "ఇది అతను గర్వంగా మరియు విశిష్టతతో ధరించిన నంబర్, ఈ ప్రక్రియలో మమ్మల్ని లెక్కలేనన్ని విజయాలకు దారితీసింది - మరియు డియోగో జోటా ఎప్పటికీ లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ యొక్క నంబర్ 20గా ఉంటుంది" అని ప్రీమియర్ లీగ్ క్లబ్ ఒక ప్రకటనలో తెలిపింది. ఒక క్లబ్‌గా, మనమందరం మా మద్దతుదారుల మనోభావాల గురించి తీవ్రంగా తెలుసుకున్నాము మరియు మేము సరిగ్గా అదే విధంగా భావించాము. లివర్‌పూల్ ఫుట్‌బాల్ క్లబ్ చరిత్రలో ఒక వ్యక్తికి ఇటువంటి గౌరవం లభించడం ఇదే మొదటిసారి అని నేను నమ్ముతున్నాను. అందువల్ల, ఇది ఒక ప్రత్యేకమైన అద్భుతమైన వ్యక్తికి ఒక ప్రత్యేకమైన నివాళి అని మనం చెప్పగలం. "ఈ జట్టు నంబర్‌ను రిటైర్ చేయడం ద్వారా, మేము దానిని శాశ్వతంగా మారుస్తున్నాము, అందువల్ల ఎప్పటికీ మరచిపోలేని విధంగా చేస్తున్నాము" అని లివర్‌పూల్ యజమాని ఫెన్‌వే స్పోర్ట్స్ ఫుట్‌బాల్ మైఖేల్ ఎడ్వర్డ్స్ అన్నారు. జోటా తన కెరీర్‌లో అత్యంత విజయవంతమైన సీజన్‌ను ఇప్పుడే పూర్తి చేశాడు - లివర్‌పూల్ రికార్డు స్థాయిలో 20వ ఇంగ్లీష్ లీగ్ టైటిల్‌ను సాధించడంలో మరియు పోర్చుగల్‌తో కలిసి నేషన్స్ లీగ్‌ను గెలుచుకోవడంలో సహాయపడటం.



# ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ సీజన్ -4 ప్రీ ప్లానింగ్ పై మీడియా సమావేశం

● ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం ● ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు , ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ బాబు ● ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ సీజన్ -4 ప్రీ ప్లానింగ్ పై మీడియా సమావేశం ● ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ప్రారంభం ● ఏపీఎల్ సీజన్ -4 లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే 25 మ్యాచులు ● ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో ఏపీఎల్ సీజన్ -4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్ ● ఐపీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్ తోనే ఏపీఎల్ -4 నిర్వహణ

ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ- ట్వంటీ లీగ్ ఏర్పాటు గతంలో నిర్వహించిన ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాము. క్రికెట్ లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదిక గా నిలుస్తుందని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు , ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు.ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4 కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో మీడియా సమావేశం నిర్వహించారు.ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్ లు దోహదపడతాయన్నారు. ఇందులో గ్రేడ్ ఏ లో 21 మంది, గ్రేడ్ బి లో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్ లో, ఐపీఎల్ లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్ లో వుంటారన్నారు.ఏపీఎల్ సీజన్ -4 కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు.. గత సీజన్ లో 15 మ్యాచ్ లు జరగ్గా, ఈ సీజన్ లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు.ఈ ఐపీఎల్ లో వైభవ్ సూర్యవంశీ లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ నీ వెలికితీసేందుకు ఎపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్ లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ -4 లో జరగబోయే 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్ కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు.ఏపీఎల్ లో క్రికెట్ ప్లేయర్స్ కి ఆడే ఛాన్స్ ఎక్కువగా రావటం కోసం




మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.వైజాగ్ క్రికెట్ గ్రౌండ్ లో మార్చి నెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్ లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు.ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్ కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్ లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ -ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు.. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్ కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్ లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్ కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్ లతో తదితరులు పాల్గొన్నారు.

# మూడో రౌండ్లో వంతిక



బతూమి (జార్జియా): మహిళల ప్రపంచకప్ చెస్ నాకౌట్ టోర్నమెంట్‌లో భారత క్రీడాకారిణి వంతిక అగర్వాల్ మూడో రౌండ్‌లోకి ప్రవేశించగా... పద్మిని రౌత్, ప్రియాంక రెండో రౌండ్‌లోనే నిష్క్రమించారు. ప్రపంచ మాజీ చాంపియన్ అన్నా ఉషెనినా (ఉక్రెయిన్)తో జరిగిన రెండో రౌండ్‌లో వంతిక 4.5-3.5తో విజయం సాధించింది. గురువారం రెండో రౌండ్‌లో రెండు గేమ్‌లు ముగిశాక ఇద్దరూ 1-1తో సమంగా ఉండటంతో శుక్రవారం టైబ్రేక్ నిర్వహించారు. టైబ్రేక్‌లో వంతిక 3.5-2.5తో గెలిచింది. ప్రపంచ మాజీ చాంపియన్ అలెగ్జాండ్రా కొస్టెనిక్ (స్విట్జర్లాండ్)తో జరిగిన పోరులో పద్మిని 3.5-4.5తో ఓడిపోయింది. గురువారం రెండు గేమ్‌లు ముగిశాక ఇద్దరూ 1-1తో సమంగా నిలిచారు. దాంతో శుక్రవారం టైబ్రేక్ గేమ్‌లు నిర్వహించగా... కొస్టెనిక్ 3.5-2.5తో పద్మినిని ఓడించింది. కులోన్ క్లాడియా (పోలాండ్)తో జరిగిన పోటీలో ప్రియాంక 1-3తో ఓటమి పాలైంది. నేడు జరిగే మూడో రౌండ్ తొలి గేమ్‌లలో కులోన్ క్లాడియాతో కోనేరు హంపిబీ టియోడొరా ఇంజాక్ (సెర్బియా)తో దివ్య దేశ్‌ముఖ్‌బీ కాటరీనా లాగ్నోతో వంతికబీ స్టావ్‌రూలాతో ద్రోణవల్లి హారికబీ కరిస్సా యిప్‌తో వైశాలి తలపడతారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
13 జూలై 2025



suryachitramagazine@gmail.com



# టాలీవుడ్ బాక్సాఫీస్

ఈ మధ్య కాలంలో పెద్ద సినిమాలకు సైతం చిన్న వసూళ్లే నమోదు అవుతున్నాయి. ఇటీవల నితిన్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన 'తమ్ముడు' సినిమా వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. నితిన్ కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందిన సినిమాల జాబితాలో తమ్ముడు నిలిచింది. దాంతో ఒక మోస్తరు అంచనాలు పెరిగాయి. పబ్లిసిటీ కూడా భారీగా చేశారు. కానీ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడంలో విఫలం అయింది. ఆ సినిమాకు సోలో రిలీజ్ ఛాన్స్ దక్కినా పెద్దగా ప్రయోజనం లేదు. ఈ వారంలో పెద్ద సినిమాలు ఏమీ లేవు. విడుదలైన సినిమాలు కూడా పెద్దగా బజ్‌ను క్రియేట్ చేయడంలో విఫలం అయ్యాయి. ఎందుకంటే ఈ వారం ప్రేక్షకుల ముందుకు సుహాస్ నటించిన 'ఓ భామ అయ్యో రామ' అనే సినిమా వచ్చింది. ఆ సినిమాకు పబ్లిసిటీ బాగానే చేసినా కూడా పెద్దగా జనాల దృష్టిని ఆకర్షించలేదు. సినిమా విడుదలైన తర్వాత వచ్చే పబ్లిక్ టాక్‌తో సినిమా ఏమైనా పుంజుకుంటుందేమో చూడాలి. ఇప్పటి వరకు థియేటర్ల వద్ద జనాలు లేక వెలవెల పోతున్నాయి. సుహాస్ గత చిత్రాల ఫలితాల నేపథ్యంలో ఈ సినిమాకు డీసెంట్ ఓపెనింగ్స్ వస్తాయని అనుకున్నారు. కానీ కొన్ని సెంటర్స్ మినహా ఎక్కడా మినిమం బుకింగ్ నమోదు కావడం లేదని తెలుస్తోంది. సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే ఫస్ట్ షో నుంచి పబ్లిక్ సినిమా వైపు అడుగులు వేసే అవకాశాలు ఉన్నాయి. గత వారం ప్రేక్షకులు సినిమాను చూసేందుకు థియేటర్‌కి వెళ్దామంటే మంచి సినిమాలు లేకుండా పోయాయి. ఉన్న సినిమాల్లో ఏ ఒక్కటి కనీసం బాగుంది అనిపించుకోలేదు. దాంతో గత వారం బాక్సాఫీస్ వద్ద సందడి వాతావరణం లేదు. కనీసం ఈ వారంలో అయినా థియేటర్ల వద్ద సందడి ఉంటుందని అనుకుంటే అది కూడా కనిపించడం లేదు. సుహాస్ సినిమాతో పాటు ఆర్కే నాయుడు చిత్రం '100' విడుదలైంది. చక్రవాకం సీరియల్‌తో మంచి గుర్తింపు దక్కించుకున్న ఆర్ కే నాయుడు విభిన్నమైన కాన్సెప్ట్‌తో 100 సినిమాను చేశాడు. ఆ సినిమాకు సైతం పెద్దగా బజ్ క్రియేట్ కాలేదు. ఇప్పటి వరకు సినిమా కు మినిమం ఓపెనింగ్స్ నమోదు కాలేదు.




# పాత్ర కోసం ప్రభాస్ లుక్

పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతుంది. దేశవ్యాప్తంగా ఫ్యాన్ బేస్ కలిగిన ఈ రెబల్ స్టార్ సినిమా ఎంపికలో హై లెవెల్ ను చూపిస్తూనే.. ప్రతిసారి కొత్తగా ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. బాహుబలి తర్వాత ప్రభాస్ ఫేమ్ మరో లెవెల్‌కి వెళ్లినా.. సినిమాల రిజల్ట్, లుక్స్ విషయంలో మాత్రం కొంత విమర్శలు ఎదురయ్యాయి. కానీ ఇప్పుడు అతడి



తాజా లుక్ చూసిన అభిమానులు "ఇదే మన ప్రభాస్" అంటూ సంబరపడిపోతున్నారు. వరుసగా సాహో, రాధే శ్యామ్, ఆదిపురుష్ చిత్రాల్లో ప్రభాస్ లుక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియాలో "ప్రభాస్ మొహంలో ఓల్డ్ ఛామ్ కనిపించట్లేదు", "వెయిట్ మించినట్టుంది" అంటూ ట్రోల్స్ కూడా చోటుచేసుకున్నాయి. ఈ లోపు సలార్ సినిమాలో మాత్రం కాస్త మెరుగైన రెస్పాన్స్ వచ్చి ఊపిరి పీల్చుకునేలా చేసింది. అయినా పర్ఫెక్ట్ స్టైల్, చక్కని హెయిర్‌కట్, క్లీన్ షేవ్ లాంటి లుక్స్ చూసే భాగ్యం దక్కలేదు. అయితే తాజాగా బాహుబలి రీయూనియన్ సందర్భంగా కనిపించిన ప్రభాస్ లుక్ మాత్రం ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది. షేవ్ చేసిన గడ్డం, స్టైలిష్ హెయిర్‌తో కనిపించిన ప్రభాస్.. "మన మిర్చి డేస్ ప్రభాస్" అంటూ కామెంట్లు తెచ్చుకున్నాడు. ఇక ట్రెండింగ్‌లో ఉన్న ఈ లుక్ ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. చాలా మంది ఫ్యాన్స్‌కు ఇది ఓ సర్‌ప్రైజ్‌లా మారింది. ఈ లుక్ ప్రస్తుత ఫౌజీ సినిమాలో ప్రభాస్ చేస్తున్న పాత్ర కోసమేనన్న టాక్ వినిపిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన లుక్‌కి తగినట్లుగానే ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ మార్చుకున్నట్టు తెలుస్తోంది. హను తన సినిమాల్లో హీరోలను చాలా స్టైలిష్‌గా, అందంగా చూపించే విషయంలో స్పెషలిస్టే. ఆయన గత సినిమాల్లోనూ అదే కనిపించింది. ఇక రాజాసాబ్ షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. ఒక పాట, కొన్ని సీన్లు మినహాయిస్తే షూటింగ్ పూర్తి చేసినట్టు సమాచారం. ఆ తర్వాత వంగా దర్శకత్వంలో రూపొందే స్పిరిట్ కోసం గడ్డం లుక్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. అయితే ఫౌజీ లుక్‌లో కనిపించిన ప్రభాస్‌ని చూసి "ఈ లుక్‌ను కంటిన్యూ చేయాలి" అనే డిమాండ్ ఫ్యాన్స్ నుంచి వస్తోంది. మొత్తానికి ప్రభాస్ లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్.. "ఇంతకంటే బెటర్ లుక్ మేమేమీ కోరం" అంటూ కామెంట్లు పెడుతున్నారు. గత ట్రోల్స్‌కి పూర్తిగా బదులిచ్చేలా ప్రభాస్ లుక్ మారిందన్న ఫీల్‌తో అభిమానులు ఆనందంగా ఉన్నారు.

# పెళ్లి చేసుకోవాలని లేదు



పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ క్రేజ్ రోజు రోజుకీ పెరిగిపోతుంది. దేశవ్యాప్తంగా ఫ్యాన్ బేస్ కలిగిన ఈ రెబల్ స్టార్ సినిమా ఎంపికలో హై లెవెల్‌ను చూపిస్తూనే.. ప్రతిసారి కొత్తగా ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. బాహుబలి తర్వాత ప్రభాస్ ఫేమ్ మరో లెవెల్‌కి వెళ్లినా.. సినిమాల రిజల్ట్, లుక్స్ విషయంలో మాత్రం కొంత విమర్శలు ఎదురయ్యాయి. కానీ ఇప్పుడు అతడి తాజా లుక్ చూసిన అభిమానులు "ఇదే మన ప్రభాస్" అంటూ సంబరపడిపోతున్నారు. వరుసగా సాహో, రాధే శ్యామ్, ఆదిపురుష్ చిత్రాల్లో ప్రభాస్ లుక్స్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. సోషల్ మీడియాలో "ప్రభాస్ మొహంలో ఓల్డ్ ఛామ్ కనిపించట్లేదు", "వెయిట్ మించినట్టుంది" అంటూ ట్రోల్స్ కూడా చోటు చేసుకున్నాయి. ఈ లోపు సలార్ సినిమాలో మాత్రం కాస్త మెరుగైన రెస్పాన్స్ వచ్చి ఊపిరి పీల్చుకునేలా చేసింది. అయినా పర్ఫెక్ట్ స్టైల్, చక్కని హెయిర్‌కట్, క్లీన్ షేవ్ లాంటి లుక్స్ చూసే భాగ్యం దక్కలేదు. అయితే తాజాగా బాహుబలి రీయూనియన్ సందర్భంగా కనిపించిన ప్రభాస్ లుక్ మాత్రం ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది. షేవ్ చేసిన గడ్డం, స్టైలిష్ హెయిర్‌తో కనిపించిన ప్రభాస్.. " మన మిర్చి డేస్ ప్రభాస్" అంటూ కామెంట్లు తెచ్చుకున్నాడు. ఇక ట్రెండింగ్‌లో ఉన్న ఈ లుక్ ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. చాలా మంది ఫ్యాన్స్‌కు ఇది ఓ సర్‌ప్రైజ్‌లా మారింది. ఈ లుక్ ప్రస్తుత ఫౌజీ సినిమాలో ప్రభాస్ చేస్తున్న పాత్ర కోసమేనన్న టాక్ వినిపిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన లుక్‌కి తగినట్లుగానే ప్రభాస్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ మార్చుకున్నట్టు తెలుస్తోంది. హను తన సినిమాల్లో హీరోలను చాలా స్టైలిష్‌గా, అందంగా చూపించే విషయంలో స్పెషలిస్టే. ఆయన గత సినిమాల్లోనూ అదే కనిపించింది. ఇక రాజాసాబ్ షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది. ఒక పాట, కొన్ని సీన్లు మినహాయిస్తే షూటింగ్ పూర్తి చేసినట్టు సమాచారం. ఆ తర్వాత వంగా దర్శకత్వంలో రూపొందే స్పిరిట్ కోసం గడ్డం లుక్ ప్లాన్ చేస్తున్నారని సమాచారం. అయితే ఫౌజీ లుక్‌లో కనిపించిన ప్రభాస్‌ని చూసి "ఈ లుక్‌ను కంటిన్యూ చేయాలి" అనే డిమాండ్ ఫ్యాన్స్ నుంచి వస్తోంది. మొత్తానికి ప్రభాస్ లేటెస్ట్ లుక్ చూసిన ఫ్యాన్స్.. "ఇంతకంటే బెటర్ లుక్ మేమేమీ కోరం" అంటూ కామెంట్లు పెడుతున్నారు. గత ట్రోల్స్‌కి పూర్తిగా బదులిచ్చేలా ప్రభాస్ లుక్ మారిందన్న ఫీల్‌తో అభిమానులు ఆనందంగా ఉన్నారు.

# టాలీవుడ్ పాత తరం హీరోయిన్ల రెమ్యూనరేషన్లు

**టాలీవుడ్ పాత తరం హీరోయిన్ల రెమ్యూనరేషన్లు, అంటే, అప్పటి హీరోయిన్ల రెమ్యూనరేషన్లు ఇప్పటి జనరేషన్‌తో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. ఆ రోజుల్లో, హీరోల కంటే హీరోయిన్లకు తక్కువ రెమ్యూనరేషన్ ఇచ్చేవారు. అయితే, కొంతమంది హీరోయిన్లు తమ నటన, పాపులారిటీతో ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకునేవారు. ఇప్పటితో పోల్చితే అప్పటి తరం హీరోయిన్లు తెలుగు సినిమా పరిశ్రమలో గణనీయమైన ప్రభావం చూపారు. హీరోయిన్‌గా కొన్ని సంవత్సరాల పాటు చిత్ర పరిశ్రమను ఏలిన తారలున్నారు. వారి రెమ్యూనరేషన్ సినిమా బడ్జెట్, నటనా ప్రాముఖ్యత, మార్కెట్ డిమాండ్ ఆ కాలం ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండేది.**



**సావిత్రి (1950లు-1970లు):** సావిత్రి తెలుగు సినిమా రంగంలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరు. "మాయాబజార్" (1957), "మిస్సమ్మ" (1955) వంటి చిత్రాలతో ఆమె స్టార్ స్టేటస్ సంపాదించారు. ఆమె ఒక్కో సినిమాకు సుమారు ?10,000 నుండి ?50,000 వరకు (ఆ కాలం ధరల ప్రకారం) రెమ్యూనరేషన్ తీసుకునే వారు. ఆ కాలంలో ఆ రెమ్యునరేషన్ ఎక్కువని చెప్పొచ్చు. ఎందుకంటే ఆ రోజుల్లో సినిమా బడ్జెట్‌లు సాధారణంగా కొన్ని లక్షల్లో ఉండేవి.



**కృష్ణవేణి (1930లు-1950లు):** అప్పటి తరం హీరోయిన్లలో కృష్ణవేణి తెలుగు సినిమా నటీమణులలో ఒకరు. ఆమె సినిమాలు ఎక్కువగా సామాజిక, పౌరాణిక చిత్రాలు. ఆ కాలంలో నటీమణుల రెమ్యూనరేషన్ చాలా తక్కువగా, సినిమాకు1,000 నుండి 5,000 వరకు ఉండేది. కృష్ణవేణి వంటి నటీమణులు తమ కళాత్మక నైపుణ్యం కోసం ఎక్కువగా చూసేవారు ఆర్థిక లాభం కోసం కాదు.

**జమున (1950లు-1970లు):** జమున తన వైవిధ్యమైన పాత్రలతో ప్రసిద్ధి చెందారు. ఆమె ఒక్కో సినిమాకు 15,000 నుండి 40,000 వరకు సంపాదించేదని అంచనా. ఆమె "గుండమ్మ కథ" (1962) వంటి చిత్రాలతో స్టార్‌డమ్ సంపాదించారు, ఇది ఆమె రెమ్యూనరేషన్‌ను పెంచింది.

**భానుమతి (1940లు-1970లు):** బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన భానుమతి నటి, గాయని, దర్శకురాలు, నిర్మాతగా పనిచేశారు. ఆమె నిర్మాణ సంస్థ "భారతి పిక్చర్స్" కూడా నడిపారు. ఆమె రెమ్యూనరేషన్ సినిమాకు 20,000 నుండి 60,000 వరకు ఉండేదని అంచనా, ముఖ్యంగా ఆమె తన సొంత చిత్రాలలో నటించినప్పుడు లాభాల్లో వాటా కూడా పొందేది.

**విజయశాంతి రెమ్యూనరేషన్...** విజయశాంతి, తెలుగు సినిమా పరిశ్రమలో 1980,90లలో అత్యంత ప్రజాదరణ పొందిన నటీమణులలో ఒకరు. ముఖ్యంగా "కర్తవ్యం" (1990), "ఒసేయ్ రాములమ్మ" (1997) వంటి చిత్రాలతో "లేడీ సూపర్‌స్టార్"గా గుర్తింపు పొందారు. ఆమె రెమ్యూనరేషన్ ఆమె స్టార్‌డమ్, సినిమా బడ్జెట్, ఆ కాలం ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండేది. ఆమె కెరీర్ శిఖరంలో ఉన్నప్పుడు 1980ల చివరి నుండి 1990ల మధ్యకాలం ఒక్కో సినిమాకు సుమారు 1,00,000 నుండి 5,00,000 వరకు సంపాదించి ఉండవచ్చని అంచనా.

సుహాసిని (1980లు-1990లు): సుహాసిని, తన సహజమైన నటనతో ప్రసిద్ధి చెందిన నటి, "స్వాతి" (1984) వంటి చిత్రాలలో నటించారు. 1980లలో సినిమా బడ్జెట్‌లు పెరిగాయి. ఆమె వంటి ప్రముఖ నటీమణులు ఒక్కో సినిమాకు 50,000 నుండి 2,00,000 వరకు సంపాదించి ఉండవచ్చు. ఆమె బహుముఖ నటనా నైపుణ్యం, దక్షిణ భారత సినిమా పరిశ్రమలో ఆమె ఆదరణ ఆమె రెమ్యూనరేషన్‌ను ప్రభావితం చేసి ఉండవచ్చు.



**జయప్రద (1970లు-1990లు):** జయప్రద తెలుగు, హిందీ సినిమాలలో విజయవంతమైన నటి. "సీత కొక్కాడు" (1976) వంటి చిత్రాలతో ఆమె స్టార్‌డమ్ సంపాదించారు. 1980లలో ఆమె ఒక్కో సినిమాకు 1,00,000 నుండి 5,00,000 వరకు సంపాదించి ఉండవచ్చు, ముఖ్యంగా హిందీ సినిమాలలో ఆమె పనిచేసినప్పుడు, ఎందుకంటే బాలీవుడ్‌లో బడ్జెట్‌లు సాధారణంగా ఎక్కువగా ఉండేవి.



జయసుధ (1970లు-1990లు): జయసుధ "జ్యోతి" (1976) వంటి చిత్రాలతో గుర్తింపు పొందారు. ఆమె రెమ్యూనరేషన్ సుమారు 50,000 నుండి 2,00,000 వరకు ఉండేదని అంచనా, ఆమె కెరీర్ శిఖరంలో ఉన్న ప్పుడు ఆమె డిమాండ్‌ను బట్టి ఆమె రెమ్యూనరేషన్ తీసుకునేది.

శ్రీదేవి (1970లు-1990లు): శ్రీదేవి దక్షిణ భారత సినిమా నుండి బాలీవుడ్‌కు వెళ్లి జాతీయ స్థాయిలో స్టార్‌డమ్ సంపాదించారు. "పదహారేళ్ల వయసు" (1978) వంటి తెలుగు చిత్రాలలో ఆమె నటన ప్రసిద్ధి చేసింది. 1980, 90లలో, ఆమె ఒక్కో సినిమాకు 2,00,000 నుండి 10,00,000 వరకు సంపాదించి ఉండవచ్చు, ముఖ్యంగా హిందీ చిత్రాలలో.

**జానకి (1940లు-1960లు):** ఎస్. జానకి గాయనిగా ఎక్కువగా ప్రసిద్ధి చెందినప్పటికీ, కొన్ని చిత్రాలలో నటించారు. ఆమె నటనా రెమ్యూనరేషన్ సుమారు ?5,000 నుండి ?20,000 వరకు ఉండేదని అంచనా, ఎందుకంటే ఆమె ప్రధానంగా గాయనిగా గుర్తింపు పొందారు.

**శారద (1960లు-1980లు):** శారద తన సహజమైన నట



నతో "శాంతి నిలయం" (1969) వంటి చిత్రాలలో ప్రసిద్ధి చెందారు. ఆమె రెమ్యూనరేషన్ సినిమాకు 20,000 నుండి 1,00,000 వరకు ఉండేదని అంచనా, ఆమె కెరీర్ శిఖరంలో ఉన్నప్పుడు.

**ముచ్చర్ల అరుణ (1970లు-1980లు):** అరుణ తెలుగు సినిమాలలో సహాయక పాత్రలు, కొన్ని ప్రధాన పాత్రలలో నటించారు. ఆమె రెమ్యూనరేషన్ సుమారు ?10,000 నుండి ?50,000 వరకు ఉండేదని అంచనా, ఎందుకంటే ఆమె ప్రధాన స్టార్‌డమ్ కంటే సహాయక నటిగా ఎక్కువగా పనిచేశారు.

ఈ అంచనాలు సినిమా బడ్జెట్‌లు, నటీమణుల ప్రజాదరణ, ఆ కాలం ఆర్థిక పరిస్థితులపై ఆధారపడినవి. 1950లలో 1,000 ఒక పెద్ద మొత్తం అయితే, 1980,90ల నాటికి బడ్జెట్‌లు, రెమ్యూనరేషన్‌లు భారీగా పెరిగాయి.

పాత తరం తెలుగు సినిమా హీరోయిన్ల రెమ్యూనరేషన్‌కు సంబంధించి ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టం, ఎందుకంటే ఆ కాలంలో రెమ్యూనరేషన్ వివరాలు సాధారణంగా బహిరంగంగా చర్చకు వచ్చేవి కావు. డాక్యుమెంటేషన్ కూడా పరిమితంగా ఉండేది. అయితే, సావిత్రి, కృష్ణవేణి, జమున, భానుమతి, విజయశాంతి, సుహాసిని, జయప్రద, జయసుధ, శ్రీదేవి, జానకి, శారద, అరుణ వంటి నటీమణులు తమ సమయంలో తెలుగు సినిమా పరిశ్రమలో గణనీయమైన ప్రభావం చూపారు. వారి రెమ్యూనరేషన్ సినిమా బడ్జెట్, నటనా ప్రాముఖ్యత, మార్కెట్ డిమాండ్ ఆ కాలం ఆర్థిక పరిస్థితులపై ఆధారపడి ఉండేది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**